RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 సంచిక : 312 | శనివారం 14 - 06 - 2025 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ | అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు : 08 | వెల : 2 రూ/-

## జూలై నాటికి సర్పంచ్ ఎన్నికలు !




స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు

రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధం అవుతోంది

లోకల్ బాడీ ఎన్నికలపై తాజాగా మంత్రి సీతక్క ఆసక్తికర వ్యాఖ్యలు

సర్పంచ్ ఎన్నికలను జూలైలో నిర్వహించబోతున్నామ, ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ త్వరలోనే విడుదల కానుంది

కొత్త, పాత నేతలు అనే భేదాభిప్రాయాలు లేకుండా అందరూ సమిష్టిగా పని చేయాలని పార్టీ శ్రేణులకు మంత్రి సీతక్క సూచన

# కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ నోటీసులు

- ఈ నెల 16న విచారణకు రావాలి
- ఫార్ములా ఈ రేసు కేసులో ఈ నెల 16న విచారణకు రావాలని నోటీసులు
- రెండోసారి కేటీఆర్‌ను ఏసీబీ విచారించనుంది
- మరోవైపు ఈడీ సైతం ఈ వ్యవహారంలో దర్యాప్తు చేస్తోంది



మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ అధికారులు నోటీసులు జారీ చేశారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఫార్ములా ఈ- కేసులో 16న ఉదయం 10 గంటలకు విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఫార్ములా ఈ కేసులో రెండోసారి కేటీఆర్‌ను విచారించనుంది ఏసీబీ.ఫార్ములా ఈ- కేసులో గత నెల 28న విచారణకు హాజరు కావాలని మే 26న కేటీఆర్‌కు ఏసీబీ అధికారులు నోటీసులు - మిగతా 2 లో

## కేటీఆర్‌కు నోటీసులు, అందాల పోటీలపై స్పందించిన హరీశ్ రావు




ఇది పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు చర్యేనని తీవ్ర ఆరోపణ

ద్రర్యాప్తు సంస్థలను సీఎం రేవంత్ రెడ్డి దుర్వినియోగం చేస్తున్నారని వ్యాఖ్య

ఫార్ములా-ఈ తో రాష్ట్ర ప్రతిష్ఠ పెరిగిందని వెల్లడి

కాంగ్రెస్ అందాల పోటీలతో పరువు తీసిందని వ్యాఖ్య

ఫార్ములా-ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఏసీబీ మరోసారి నోటీసులు జారీ చేయడంపై ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. ఇది పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు చర్యేనని ఆయన - మిగతా 2 లో

# ఎయిర్ ఇండియా ఫ్లైట్ బ్లాక్ బాక్స్ లభ్యం

- ప్రమాద కారణాలు తెలిసే అవకాశం!
- అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనలో బ్లాక్ బాక్స్ లభ్యం
- బ్లాక్ బాక్స్ విశ్లేషణ ప్రారంభించిన విమాన ప్రమాద దర్యాప్తు బృందం
- ప్రమాదం జరిగిన 27 గంటల తరువాత ఓ భవనం పైకప్పు పై బ్లాక్ బాక్స్ గుర్తింపు




గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో కుప్పకూలిన ఎయిర్ ఇండియా విమానానికి సంబంధించిన అత్యంత కీలకమైన బ్లాక్ బాక్స్ లభ్యం అయ్యింది. ప్రమాదం జరిగిన 27 గంటల తరువాత ఈ బ్లాక్ బాక్స్‌ను ఓ భవనం పైకప్పు పై గుర్తించినట్లు ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) తెలిపింది. విమాన ప్రమాద ఘటనపై ముమ్మర దర్యాప్తు జరుగుతోందని పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన 40 మంది, సిబ్బంది పౌరవిమానయాన శాఖ బృందాలతో కలిసి పనిచేస్తున్నట్లు ఏఏఐబీ వెల్లడించింది.అహ్మదాబాద్ విమాన ప్రమాదానికి సంబంధించిన దర్యాప్తులో ఈ బ్లాక్ బాక్స్ అత్యంత కీలకం. అందుకే ఇది దొరికిన వెంటనే విమాన ప్రమాద దర్యాప్తు బృందం ఈ బ్లాక్ బాక్స్ విశ్లేషణను ప్రారంభించింది.గురువారం - మిగతా 2 లో

## పఠాన్‌కోట్‌లో వాయుసేన హెలికాప్టర్ అత్యవసర ల్యాండింగ్

ఎమర్జెన్సీగా ల్యాండ్ అయిన వాయుసేన అపాచీ హెలికాప్టర్

సాంకేతిక సమస్య తలెత్తడంతోనే ల్యాండింగ్

హాలెడ్ గ్రామంలోని ఖాళీ ప్రదేశంలో సురక్షితంగా దించిన పైలట్లు




# విమాన ప్రమాదంలో మృతుల గుర్తింపు కోసం డీఎన్ఏ టెస్ట్

- 72 గంటల తర్వాతే బంధువులకు అప్పగింత
- మృతదేహాలను గుర్తించడం కోసం బాధిత కుటుంబీకుల నుంచి డీఎన్ఏ నమూనాలు సేకరణ
- అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రి వద్ద మృతుల బంధువులు
- డీఎన్ఏ టెస్ట్ తర్వాతే తెలుస్తుందని ఆసుపత్రి వర్గాలు వెల్లడి
- ప్రస్తుతం 215 మంది బాధిత కుటుంబాలు తమను సంప్రదించారు



అహ్మదాబాద్‌లో విమానం కూలిన దుర్ఘటనలో మృతుల గుర్తింపు కోసం డీఎన్ఏ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇందు కోసం సివిల్ ఆసుపత్రిలో మృతుల కుటుంబీకుల నుంచి రక్త నమూనాలను సేకరిస్తున్నామని అహ్మదాబాద్ ఆరోగ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి ధనుంజయ్ ద్వివేది వెల్లడించారు. డీఎన్ఏ ప్రక్రియ పూర్తిచేసిన మృతదేహాలను బంధువులకు అప్పగిస్తున్నామని తెలిపారు.

**ఇప్పటి వరకు గుర్తించింది ఆరుగురినే!**

ఇప్పటివరకూ ఆరుగురి మృతదేహాల ముఖాలను గుర్తించి, వారి కుటుంబాలకు అప్పగించినట్లు పోలీసులు పేర్కొన్నారు. ప్రస్తుతం 215 మంది బాధిత కుటుంబాలు తమను సంప్రదించారని, వారి నుంచి డీఎన్ఏ నమూనాలు సేకరిస్తున్నట్లు చిరాగ్ పోలీసు అధికారి గోసాయి వివరించారు. డీఎన్ఏ ప్రక్రియ పూర్తిచేసేందుకు దాదాపు 72 గంటల సమయం పడుతుందని ఆయన స్పష్టం చేశారు. మృతదేహాలను గుర్తించాక, శవపరీక్షలు నిర్వహించిన తర్వాత - మిగతా 2 లో

# తప్పుడు ప్రచారం మానాలి

- 'తల్లికి వందనంలో రూ. 13 వేలు ఇచ్చి, రూ. 2 వేలు నా ఖాతాలో పడ్డాయన్న వైసీపీ నేతలకు తీవ్ర పరిణామాలు తప్పవు'
- నా ఖాతాలో పడినట్లు రుజువు చేయాలి, లేకుంటే క్షమాపణ చెప్పి ప్రకటన ఉపసంహరించుకోవాలి
- అసత్య ఆరోపణలని గతంలో మాదిరి భరించేది లేదు
- నిరాధార ఆరోపణలు చేసేవారు మూల్యం చెల్లించుకోక తప్పదు
- ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్




'తల్లికి వందనంలో రూ. 13 వేలు ఇచ్చి రూ. 2 వేలు నా ఖాతాలో పడ్డాయన్న వైసీపీ నేతలకు తీవ్ర పరిణామాలు తప్పవు' అని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్. 'వైసీపీ ప్రచారం చేస్తున్నట్టుగా రూ. 2 వేలు నా ఖాతాలో పడినట్లు రుజువు చేయాలి, లేకుంటే క్షమాపణ చెప్పి ప్రకటన ఉపసంహరించుకోవాలి. అలా చేయకుంటే వారిపై చట్ట ప్రకారం ముందుకెళ్తా. అసత్య ఆరోపణలని గతంలో మాదిరి భరించేది లేదు. నిరాధార ఆరోపణలు చేసేవారు మూల్యం చెల్లించుకోక తప్పదు'. అని లోకేష్ వైసీపీ దుష్ప్రచార మూకల్ని హెచ్చరించారు.అటు, ఉపాధ్యాయుల బదిలీలు సోమవారం కల్లా పూర్తి చేస్తామని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. 'అందరి ఆమోదంతో అద్భుతమైన సంస్కరణలు తీసుకువచ్చాం. 'ఆంధ్రా మోడల్ ఎడ్యుకేషన్' దేశంలో అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలువుతాం. ప్రజలందరూ పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని - మిగతా 2 లో

# అన్నదాత సుఖీభవ డేట్ ఫిక్స్

- రైతుల అకౌంట్లలో రూ.7000 వేయడానికి డేట్ ఫిక్స్
- అన్నదాత సుఖీభవ పథకం అమలుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన
- కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ 20వ విడతకు సంబంధించిన నిధులను ఈనెల 20న విడుదల చేసేందుకు సిద్ధం
- అదే రోజున ఏపీ ప్రభుత్వం తొలి విడత అన్నదాత సుఖీభవ నిధులను (రూ.5వేలు) రైతుల ఖాతాల్లో జమ చేయనుంది




ఏపీలో కూటమి ప్రభుత్వం కొలువుతీరి ఏడాది పూర్తయింది.ఈ సమయంలో ఎన్నికల హామీల అమలుపైన వరుసగా నిర్ణయాలు తీసుకుంటుంది. తల్లికి వందనం పథకంను ప్రభుత్వం అమలు చేసింది అందుకు సంబంధించిన నిధుల విడుదలకు ఉత్తర్వులు జారీ చేసింది. ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్ రైతులు ఎదురు చూస్తున్న అన్నదాత సుఖీభవ పథకంపై స్పష్టం వచ్చింది.అన్నదాత సుఖీభవ పథకం అమలుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. ఈనెల 20వ తేదీనుంచి అన్నదాత సుఖీభవ పథకం అమలు చేయడం జరుగుతుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - మిగతా 2 లో

## కుమారుడి అడ్మిషన్ కోసం పటాన్‌చెరు వెళ్లిన పవన్ కల్యాణ్?



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పటాన్‌చెరు పర్యటన

ఇక్రిశాట్‌లోని ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ హైదరాబాద్ సందర్శన

కుమారుడి అడ్మిషన్ కోసమే వెళ్లినట్లు వార్తలు

పాఠశాల సౌకర్యాలు, వివరాలపై ఆరా తీసిన పవన్

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ శుక్రవారం సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో పర్యటించారు. ఇక్కడ ఉన్న ప్రఖ్యాత ఇక్రిశాట్ క్యాంపస్‌లోని ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ హైదరాబాద్ (ఐఎస్‌హెచ్)ను ఆయన సందర్శించడం చర్చనీయాంశంగా మారింది. తన కుమారుడు మార్క్ శంకర్ అడ్మిషన్ నిమిత్తమే పవన్ కల్యాణ్ ఈ - మిగతా 2 లో

## మొదటిపేజీ తరువాయి

## పఠాన్‌కోట్‌లో వాయుసేన హెలికాప్టర్ అత్యవసర ల్యాండింగ్




భారత వాయుసేనకు చెందిన అత్యాధునిక అపాచీ అటాక్ హెలికాప్టర్ పంజాబ్‌లో అత్యవసరంగా ల్యాండ్ అయింది. పఠాన్‌కోట్ సమీపంలోని ఒక గ్రామంలో శుక్రవారం ఈ ఘటన చోటుచేసుకుంది. సాంకేతిక సమస్య తలెత్తినట్లు ప్రాథమికంగా తెలియడంతో, పైలట్లు ముందుజాగ్రత్త చర్యగా హెలికాప్టర్‌ను సురక్షితంగా కిందకు దించారు.పఠాన్‌కోట్ వైమానిక స్థావరం నుంచి గాల్లోకి ఎగిరిన కొద్దిసేపటికే హెలికాప్టర్‌లో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో పైలట్లు అప్రమత్తమై, నంగాల్‌పుర్ పరిధిలోని హాలెడ్ గ్రామంలో ఉన్న ఒక ఖాళీ ప్రదేశంలో హెలికాప్టర్‌ను అత్యవసరంగా ల్యాండ్ చేశారు. ఈ ఘటన కారణంగా ఎలాంటి ప్రాణ నష్టం లేదా ఆస్తి నష్టం కానీ వాటిల్లలేదని, అంతా సురక్షితంగా ఉందని అధికారులు స్పష్టం చేశారు.సమాచారం అందుకున్న వాయుసేన అధికారులు, సాంకేతిక నిపుణుల బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నాయి. హెలికాప్టర్ ఎందుకు అత్యవసరంగా ల్యాండ్ చేయాల్సి వచ్చిందనే దానిపై భారత వాయుసేన ఇంకా అధికారికంగా ఎలాంటి ప్రకటన విడుదల చేయలేదు.భారత వాయుసేనకు చెందిన హెలికాప్టర్లు అత్యవసరంగా ల్యాండ్ అవడం ఇదే మొదటిసారి కాదు. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో గుజరాత్‌లోని జామ్‌నగర్ సమీపంలోని చెంగా గ్రామంలో వాతావరణం అనుకూలించకపోవడంతో వాయుసేనకు చెందిన ఒక హెలికాప్టర్‌ను ఇలాగే అత్యవసరంగా దించాల్సి వచ్చింది.అంతకుముందు, గత ఏడాది ఏప్రిల్‌లో లఢఖ్‌లో జరుగుతున్న సైనిక శిక్షణ విన్యాసాల సమయంలో ఇదే రకమైన అపాచీ హెలికాప్టర్ ఒకటి దెబ్బతినడంతో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. అలాగే, 2024 మే నెలలో మధ్యప్రదేశ్‌లోని భింద్ జిల్లాలో ఒక వాయుసేన హెలికాప్టర్ సాంకేతిక సమస్య కారణంగా పొలాల్లో దిగింది.

## అన్నదాత సుఖీభవ డేట్ ఫిక్స్




రూ.15,000 నేరుగా నగదు మద్దతుగా అందించడానికి అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయనుంది. ఈ మొత్తాన్ని మూడు విడతల్లో జమ చేయనుంది.కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ 20వ విడతకు సంబధించిన నిధులను ఈనెల 20న విడుదల చేసేందుకు సిద్ధమైంది. అదే రోజున ఏపీ ప్రభుత్వం తొలి విడత అన్నదాత సుఖీభవ నిధులను (రూ.5వేలు) రైతుల ఖాతాల్లో జమ చేయనుంది. దీంతో మొత్తం రూ.7వేలు రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి.

## కేటీఆర్‌కు నోటీసులు, అందాల పోటీలపై స్పందించిన హరీశ్ రావు



ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారని, కేటీఆర్‌కు ఇచ్చిన తాజా నోటీసులే ఇందుకు నిదర్శనమని శుక్రవారం సామాజిక మాధ్యమం వేదికగా హరీశ్ రావు విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీల అమలు గురించి కేటీఆర్ నిరంతరం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారని, ఆయన నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసేందుకే రేవంత్ రెడ్డి ఈ నోటీసులు పంపించారని హరీశ్ రావు ఆరోపించారు."రేవంత్ రెడ్డి ప్రభుత్వం 18 నెలల పాలనలో డైవర్షన్ పాలిటిక్స్‌ను అమలు చేస్తూ బీఆర్ఎస్‌ను బద్నాం చేసేందుకు ప్రయత్నిస్తోంది. ఎన్ని ప్రయత్నాలు చేసినా రేవంత్ రాజకీయ అరాచకత్వం గెలిచే ప్రసక్తే లేదు. రేవంత్ రెడ్డి డ్రామా, డైవర్షన్ రాజకీయాలు ఇప్పటికే రాష్ట్ర ప్రజలకు అర్థమయ్యాయి" అని తన పోస్టులో పేర్కొన్నారు.ఫార్ములా-ఈ రేసింగ్‌తో తెలంగాణ ప్రతిష్ఠ పెరిగిందని, పెట్టుబడులు కూడా వచ్చాయని హరీశ్ రావు గుర్తుచేశారు. ఇది రేవంత్ రెడ్డి ఓర్వలేకపోతున్నారని ఆయన విమర్శించారు. "2000లో చంద్రబాబు ఫార్ములా వన్ కోసం కృషిచేసి నిర్వహించలేకపోయాడు. అలాంటిది కేటీఆర్ కృషి చేసి ఫార్ములా వన్ వంటి ప్రతిష్ఠాత్మక రేస్‌ను భారతదేశానికి, అందులోనూ హైదరాబాద్‌కి తీసుకొచ్చారు. ఎలక్ట్రిక్ వాహనాల మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా తెలంగాణను మార్చేందుకు ఫార్ములా ఈ రేస్‌ను హైదరాబాద్‌లో నిర్వహించి పెట్టుబడులను ఆకర్షించారు. అమర్ రాజా వంటి కంపెనీలు పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చాయి" అని హరీశ్ రావు వివరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అందాల పోటీలు నిర్వహించి రాష్ట్ర పరువును, దేశ పరువును మంటగలిపిందని హరీశ్ రావు విమర్శించారు. "అందాల పోటీతో లాభం లేదు కానీ రాష్ట్ర పరువు మాత్రం తీశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపినందుకు, రేవంత్ రెడ్డిని విమర్శిస్తున్నందుకు కేటీఆర్‌కి ఏసీబీ నోటీసులు ఇచ్చారని స్పష్టమవుతున్నది. రేవంత్ రెడ్డీ.. నువ్వు ఎన్ని రకాలుగా వేధించినా నీ వైఫల్యాలను ఎండగట్టడం మాత్రం బీఆర్ఎస్ పార్టీ ఆపదు" అని హెచ్చరించారు.

## కుమారుడి అడ్మిషన్ కోసం పటాన్‌చెరు వెళ్లిన పవన్ కల్యాణ్?

పాఠశాలకు వెళ్లినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది.కాగా, పాఠశాలలో అడ్మిషన్‌కు సంబంధించిన వివరాలను పవన్ అడిగి తెలుసుకున్నారని, అక్కడి సౌకర్యాలను కూడా పరిశీలించారని సమాచారం.ఇటీవల పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ సింగపూర్‌లోని పాఠశాలలో అగ్నిప్రమాదం బారినపడిన విషయం తెలిసిందే. ఈ సంఘటన నేపథ్యంలోనే, కుమారుడి చదువుల కోసం హైదరాబాద్‌లోని ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే పటాన్‌చెరులోని ఐఎస్‌హెచ్‌ను ఆయన సందర్శించి ఉంటారని భావిస్తున్నారు.

# కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ నోటీసులు

మొదటిపేజీ తరువాయి

జారీ చేశారు. అయితే, నెలాఖరులో అమెరికా, యూకే పర్యటన షెడ్యూల్ ఇప్పటికే ఖరారైనందున తిరిగి వచ్చిన తరువాత హాజరవుతానని, చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా విచారణకు సహకరిస్తానని కేటీఆర్ తెలిపారు. ఈ కేసులో గతంలోనే కేటీఆర్ సహా అప్పటి మున్సిపల్ శాఖ కార్యదర్శి అర్వింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డిలను ఏసీబీ విచారించింది. మరోవైపు ఈడీ సైతం ఈ వ్యవహారంలో దర్యాప్తు చేస్తోంది.సీఎం రేవంత్?కు కేటీఆర్ సవాల్ : ఏసీబీ నోటీసులపై కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఫార్ములా ఈ కేసులో ఈనెల16న ఏసీబీ విచారణకు సహకరిస్తానని, బాధ్యత గల పౌరుడిగా విచారణకు హాజరవుతానని తెలిపారు. పాలన చేతకాక ప్రజల దృష్టి మళ్లించే యత్నమని విమర్శించారు. ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్‌రెడ్డిను కూడా ఏసీబీ విచారిస్తోందని గుర్తు చేశారు. ఇద్దరం ఏసీబీ విచారణ ఎదుర్కొంటున్నామని, లై డిటెక్టర్ పరీక్షలకు తాను సిద్ధమని, మీరు సిద్ధమా? అని సవాల్ విసిరారు.జనవరిలో కేటీఆర్?ను విచారించిన ఏసీబీ : కారు రేసింగ్ కేసులో జనవరి 9న మాజీ మంత్రి కేటీఆర్ స్టేట్‌మెంట్‌ను ఏసీబీ అధికారులు రికార్డు చేశారు. కేటీఆర్ ఇచ్చిన సమాచారం, ఇతరుల విచారణలో వెలుగు చూసిన అంశాలను క్రోడీకరించి తుది దశ దర్యాప్తు చేపట్టారు. అందులో భాగంగానే కేటీఆర్?ను రెండో సారి విచేరించేందుకు నోటీసులు జారీ చేశారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఫార్ములా ఈ కార్ రేసు వ్యవహారంలో 55 కోట్ల రూపాయలు దుర్వినియోగం జరిగినట్లు ఏసీబీ కేసు నమోదు చేసింది. ఈ ఏసీబీ కేసులో ముగ్గురు పేర్లను ఎఫ్ఐఆర్?లో చేర్చింది. ఏ1గా మాజీమంత్రి కేటీఆర్, ఏ2గా సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ మాజీ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిలపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి ఏసీబీ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.ఈ ఏడాది జనవరి 8న సీనియర్ ఐఏఎస్ అర్వింద్ కుమార్, జనవరి 9 మాజీమంత్రి కేటీఆర్, జనవరి 10న హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి, జనవరి 18న గ్రీన్‌కో ఏస్ నెక్స్ట్‌జెన్ ఎండీ చలమలశెట్టి అనిల్‌కుమార్?లను ఏసీబీ అధికారులు విచారణ చేశారు. ఫార్ములా ఈ ఆపరేషన్స్ సంస్థ ప్రతినిధులను, సీఈవోను జూమ్ మీటింగ్ ద్వారా వర్చువల్‌గా అధికారులు విచారణ చేసి సమాచారాన్ని సేకరించారు.ఫైనల్ చర్యలు చేపట్టే దిశగా : రెండోసారి విచారణలో కేటీఆర్?ను ప్రశ్నించే అంశాలపై ఏసీబీ విస్తృత స్థాయి కసరత్తు చేస్తోంది. ఇప్పటి వరకు జరిగిన విచారణలో వెల్లడైన అంశాలు, వివిధ సంస్థలు, అధికారులు చెప్పిన అంశాలను



క్రోడీకరించిన కొత్త ప్రశ్నలు రూపొందిస్తున్నారు. ఈ విచారణలో కేటీఆర్ చెప్పే అంశాలు, సమాధానాల ఆధారంగా మొత్తం కేసును ఓ కొలిక్కి తెచ్చేందుకు ఏసీబీ ప్రయత్నిస్తోంది. అందుకు అనుగుణంగానే ఫార్ములా ఈ కార్ రేసు ప్రతిపాదనలు, లండన్ కంపెనీతో సంప్రదింపులు, ఒప్పందాలు, చెల్లింపులకు సంబంధించిన పూర్తి పత్రాలను ఏసీబీ సేకరించింది.గతంలోనే ఈ కేసులో ఫిర్యాదుదారుడైన ఎంఏయూడీ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిశోర్, నిందితుడైన స్పెషల్ చీఫ్ సెక్రటరీ అర్వింద్‌కుమార్ ఇచ్చిన స్టేట్‌మెంట్స్ ఆధారంగా ఏసీబీ అధికారులు కేటీఆర్‌ను ప్రశ్నించారు. తర్వాత కేటీఆర్ చెప్పిన సమాధానాలపై కొందరిని క్రాస్ వెరిఫికేషన్ కూడా చేశారు. అసలు ఫార్ములా-ఈ కార్? రేసు నిర్వహణకు ఎవరు ప్రతిపాదనలు తీసుకువచ్చారు? కారు రేసింగ్ వల్ల ప్రయోజనం ఏంటి? అనే కోణంలో కేటీఆర్ నుంచి గతంలో వివరాలు సేకరించారు. అయితే ఆయన చెప్పిన కొన్ని అంశాలను మిగిలిన వారు తోసిపిచ్చినట్లు సమాచారం. వాటిపైనే ఇప్పుడు ఏసీబీ తుది విచారణ చేపట్టింది. కేసులో విభిన్న కోణాలు, ప్రశ్నలు అన్నింటికీ లాజికల్ కంక్ల్యూజన్ తీసుకొచ్చి ఫైనల్ చర్యలు చేపట్టే దిశగా ఏసీబీ విచారణ సాగుతోంది.

# విమాన ప్రమాదంలో మృతుల గుర్తింపు కోసం డీఎన్ఏ టెస్ట్



మొదటిపేజీ తరువాయి

కుటుంబాలకు అప్పగిస్తామని ఆయన చెప్పారు. ఇందుకోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. గురువారం అహ్మదాబాద్ సమీపంలోని వైద్య కళాశాల వద్ద విమానం కుప్పకూలిన వెంటనే భారీ పేలుడు సంభవించింది. పేలుడు ధాటికి విమానంలోని ప్రయాణికుల మృతదేహాలు చెల్లాచెదురుగా పడిపోయాయి. విమానంలోని ప్రయాణికులతో పాటు, ఆసుపత్రిలోని ట్రైనీ వైద్యులు, వారి కుటుంబ సభ్యులు సహా ఇతరులు మరణించారు. ఇంకా చాలా మంది గాయపడ్డారు. ఈ నేపథ్యంలో మృతదేహాలను గుర్తించడం కోసం బాధిత కుటుంబీకుల నుంచి డీఎన్ఏ నమూనాలు సేకరిస్తున్నారు.

**ఒక్కొక్కరిది ఒక్కో దీనగాథ**

రషీద్ పటేల్ తన మేనల్లుడు కోసం వెతుకుతున్నారు. ఇందుకోసం అతని సోదరి రక్త నమూనాలు ఇచ్చింది. రక్త నివేదిక వచ్చిన తరువాత మృతుడి మృతదేహం ఇస్తామని వైద్యులు తెలిపారు. భరూచ్ ప్రాంతానికి చెందిన ఆ యువకుడి వయస్సు కేవలం 25 ఏళ్లు. పై చదువుల కోసం అతను లండన్ వెళ్తూ, తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడని రషీద్ పటేల్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పాయెల్ బెన్ నిన్న మధ్యాహ్నం నుంచి తన తల్లి సరళాబెన్, మేనకోడలి కోసం వెతుకుతున్నారు. విమానం కూలిన సమయంలో ఆమె వంట చేస్తూ ఉన్నారు. ఈ సమయంలోనే ఈ విషాధకర ఘటన గురించి పాయెల్‌కు తెలిసింది.ప్రకాశ్ భాయ్ తన అల్లుడి కోసం ఆసుపత్రి వద్ద వేచి ఉన్నారు. నిన్న మధ్యాహ్నం ప్రకాశ్ తన అల్లుడిని విమానాశ్రయంలో దింపి, తరువాత ఇంటికి చేరుకున్నాడు. ఇంటికి రాగానే విమానం కూలిపోయిందనే వార్త వచ్చింది. ఇప్పుడు ఆయన సివిల్ ఆసుపత్రిలో మృతుడి రక్త నమూనాలు ఇచ్చారు. తన అల్లుడు 10 ఏళ్లుగా లండన్‌లో నివసిస్తున్నాడని, నిన్న ఇండియా నుంచి మళ్లీ లండన్ వెళ్తుండగా ఈ ఘోర ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడని ప్రకాశ్ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.నాగ్‌పుర్‌కు చెందిన మనీశ్ కామ్‌దార్ తన కుమార్తె, మనవడు, కుమార్తె అత్తగారి కోసం ఆసుపత్రి వద్ద నిరీక్షిస్తున్నారు. ఆయన ఇమ్మిగ్రేషన్ అధికారులపై అవినీతి ఆరోపణలు చేశారు. నా మనవడు రుద్ర నాగ్‌పుర్‌లో జన్మించాడు. కానీ పాస్‌పోర్ట్‌లో అతను బ్రిటీష్ పౌరుడిగా నమోదు అయి ఉంది. దీనిని ఆసరాగా తీసుకుని ఇమ్మిగ్రేషన్ అధికారులు మా నుంచి 1000 పౌండ్లు లంచం తీసుకున్నారు. ఆ తరువాత వారిని విడిచిపెట్టారు. అయితే ఇమ్మిగ్రేషన్ అధికారులు చట్టబద్ధంగా వ్యవహరించి, రుద్రను ఆపి ఉంటే, నా మనవడు ఇప్పుడు బతికి ఉండేవాడు అని మనీశ్ కామ్‌దార్ ఆవేదన వ్యక్తం చేశారు.ఎయిర్ ఇండియా కూలిపోయిన ప్రదేశంలో ఒక కుటుంబం టీ షాపు నడుపుతోంది. ప్రమాద సమయంలో 15 ఏళ్ల బాలుడు ఆకాశ్ అక్కడే ఉన్నాడు. దీనితో అతను మంటల్లో చిక్కుకుని మరణించాడు. అతనిని కాపాడడానికి వెళ్లిన తల్లి కూడా మంటల్లో చిక్కుకుంది. ప్రస్తుతం ఆమె ఐసీయూలో చికిత్స పొందుతోంది.ఈ విధంగా ఎవరిని కదిలించినా, వారి నుంచి ఓ కన్నీటి కథ బయటపడుతోంది. అక్కడ వాతావరణం చాలా భయంకరంగా, విషాధకరంగా ఉంది.

# ఎయిర్ ఇండియా ఫ్లైట్ బ్లాక్ బాక్సు లభ్యం

మొదటిపేజీ తరువాయి

గుజరాత్‌లోని అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయిన కొద్ది సేపటికే ఓ మెడికల్ కాలేజ్ హాస్టల్‌పై కుప్పకూలిపోయింది. దీనితో విమానంలోని ప్రయాణికుల్లో ఒకరు తప్ప అందరూ మరణించారు. మరోవైపు మెడికల్ కాలేజ్?కు చెందిన కొందరు వైద్య విద్యార్థులు సహా ఇతరులు ప్రాణాలు కోల్పోయారు. అయితే ఈ ప్రమాదానికి గల కారణాలు ఇప్పటి వరకు తెలియరాలేదు. విమానంలో ఉండే బ్లాక్ బాక్స్‌లోని సమాచారాన్ని విశ్లేషిస్తేనే, ఈ ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలను తెలుసుకునేందుకు వీలుంటుంది.

బ్లాక్ బాక్స్ అంటే ఏమిటి?

ప్రతి కమర్షియల్ విమానంలో 2 బాక్స్‌లు ఉంటాయి. అందులో ఒకటి విమానం డేటాను రికార్డ్ చేస్తుంది. మరొకటి కాక్‌పిట్ వాయిస్‌ను రికార్డ్? చేస్తుంది. విమానాలకు ఏదైనా ప్రమాదం లేదా ముప్పు వాటిల్లినప్పుడు, అత్యవసర పరిస్థితిని తెలియజేస్తూ సహాయం కోసం 'మేడే మేడే' అంటూ సమీపంలోని ఏటీసీకి పైలట్ సందేశాన్ని పంపుతారు. ఈ సందేశంతోపాటు పైలట్ - కోపైలట్‌ల మాటలన్నీ డిజిటల్ ఫ్లైట్ డేటా రికార్డర్ (డీఎఫ్‌డీఆర్)లో రికార్డ్ అవుతాయి. ఈ డీఎఫ్‌డీఆర్‌నే సింపుల్?గా బ్లాక్‌బాక్స్ అని వ్యవహరిస్తారు.

మేడే కాల్ వచ్చాక ఏటీసీ ఏం చేస్తుంది?

అత్యవసరంగా విమాన ఇంజిన్ పనిచేయనప్పుడు, విమానం మంటల్లో చిక్కుకున్న సమయంలో, గాలిలో ఏదైనా పక్షిలాంటిది ఢీకొన్న సమయంలో, హైజాక్ సమయంలో కూడా మేడే కాల్‌ను పైలట్లు




ఏటీసీకి పంపుతారు. మేడే మెసేజ్ అందిన వెంటనే ఏటీసీ స్పందిస్తుంది. విమానానికి ఏదో అత్యవసర పరిస్థితి వచ్చిందని అర్థం చేసుకొని ఎయిర్ పోర్టు రన్ వేను క్లియర్ చేస్తుంది. సమీపంలోని అంబులెన్స్ సర్వీసులు, అగ్నిమాపక దళాలను అప్రమత్తం చేస్తుంది.

# జూలై నాటికి సర్పంచ్ ఎన్నికలు !



మొదటిపేజీ తరువాయి

స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధం అవుతోంది. ఈ క్రమంలోనే లోకల్ బాడీ ఎన్నికలపై తాజాగా మంత్రి సీతక్క ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సర్పంచ్ ఎన్నికలను జూలైలో నిర్వహించబోతున్నామని, ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ త్వరలోనే విడుదల కానుందని చెప్పారు. ఈ ఎన్నికల్లో అన్ని జీపీలను కాంగ్రెస్ కైవసం చేసుకోవాలని, అందుకోసం పార్టీలో కొత్త, పాత నేతలు అనే భేదాభిప్రాయాలు లేకుండా అందరూ సమిష్టిగా పని చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు.ఎన్నికల నిర్వహణ విషయాన్ని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తనతో భేటీ అయిన ఆయా జిల్లాల నేతలకు హింట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. జూలైలో ఎన్నికలు నిర్వహించబోతున్నట్లు అందుకు సిద్ధంగా ఉండాలని సూచించినట్లు ప్రచారం జరుగుతోంది. అందుకు అనుగుణంగా గత వారం నుంచి రాష్ట్ర మంత్రులు సైతం స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయంపై ఫోకస్ పెట్టారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు తాము పాల్గొంటున్న సమావేశాల్లో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల అంశాన్ని పదే పదే ప్రస్తావిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించినట్లుగానే లోకల్ బాడీ ఎన్నికల్లోనూ గెలిపించాలని ప్రజలను కోరుతున్నారు. మంత్రుల నోట ఎన్నికల అంశం ప్రస్తావన పెరుగుతుండటంతో ఏ క్షణంలోనేనా నోటిఫికేషన్ రాబోతున్నదనే చర్చ రాష్ట్ర రాజకీయ వర్గాల్లో జోరుగా వినిపిస్తోంది. ఎన్నికల నిర్వహణ విషయంలో ప్రభుత్వ కసరత్తు సైతం స్పీడప్ చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు అధికారులకు ఇప్పటికే ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. రాష్ట్ర ఎన్నికల సంఘం సైతం కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తోంది. పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల జాబితా, సిబ్బంది కొరత లేకుండా చూసేలా చర్యలు తీసుకుంటోంది.

## తప్పుడు ప్రచారం మానాలి లేదంటే

మొదటిపేజీ తరువాయి

విజ్ఞప్తి. తల్లికి వందనం అర్హులు ఎంత మంది ఉంటే అంత మందికీ లబ్ధి చేకూర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. గత ప్రభుత్వం 42 లక్షల మందికి మాత్రమే అమ్మ ఒడి ఇచ్చింది. కూటమి ప్రభుత్వం 67.27 లక్షల మంది విద్యార్థులకు పథకాన్ని వర్తింప చేస్తున్నాం. అర్హులు ఇంకా ఉన్నా ఇస్తాం'. అని లోకేష్ తెలిపారు.గత ప్రభుత్వం కంటే రూ.3,405 కోట్లు అదనంగా తల్లికి వందనం నిధులు ఖర్చుచేస్తున్నామని చెప్పిన లోకేష్.. 'ఇప్పటి వరకూ 18.55 లక్షల మంది లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ అయ్యాయి. 9,600 పాఠశాలల్లో ఒక తరగతికి ఒక ఉపాధ్యాయుడు విధానం పెంచాం. గత ప్రభుత్వంలో కేవలం 1,200 పాఠశాలల్లో మాత్రమే ఈ విధానం అమలై%శీ%ది. సాంకేతిక సమస్యలతో నిధులు జమ




కాకపోతే వాట్సాప్ కంప్లెయింట్ ద్వారా దానిని పరిష్కరిస్తాం. 2 శాతం మంది తల్లుల అకౌంట్స్ ఇనాక్టివ్‌లో ఉన్నాయి. వారిని మెసేజ్ ద్వారా అప్రమత్తం చేశాం. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర ద్వారా పిల్లలకు స్కూల్ కిట్ అందచేత చేపట్టాం'. అని లోకేష్ వెల్లడించారు. ప్రభుత్వ విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం సన్నబియ్యంతో పెడుతున్నామని లోకేష్ ఈ సందర్భంగా తెలియచేశారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
శనివారం 14 - 06 - 2025

# జడ్జిగా ఎంపికైన మానసకు అభినందనల వెల్లువ

-కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మంథేన వెంకటేష్




**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి జూన్ 13:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామానికి చెందిన బత్తుల మానస జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికై గ్రామానికి,జిల్లాకు గర్వకారణంగా నిలిచారు.ఇటీవల నిర్వహించిన సివిల్ జడ్జి రాత పరీక్షలో 13వ ర్యాంకు సాధించి ఈ ప్రతిష్ఠాత్మక పదవికి ఎంపికయ్యారు.ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మంథేన వెంకటేష్ ఆమెను ఘనంగా సన్మానించారు. మానస తన అన్న కుమార్తె అని తెలియజేస్తూ ఆమె కృషి, పట్టుదల ప్రతి యువతికి ఆదర్శమని అభిప్రాయపడ్డారు.మానసకు అనేకమంది ప్రజా ప్రతినిధులు,నాయకులు, గ్రామస్తుల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

# ఎఫ్ డీ సీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డిని కలిసిన బిఆర్ఎస్ నాయకులు



**తెలంగాణ సేన :** గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఎఫ్ డి సి మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి ని శుక్రవారం హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసిన సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల బిఆర్ఎస్ నాయకులు ఈ సందర్భంగా తాజా మాజీ ఎంపీపీ పాండుగౌడ్, తాజా మాజీ వైస్ ఎంపీపీ మంద బాల రెడ్డి,సీనియర్ నాయకుడు బబ్బూరి రాందాస్ గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరి ప్రియతమ నాయకుడు ప్రజా నాయకులు ఎఫ్ డీ సీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి జన్మదినం సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని అన్నారు. వారితోపాటు యువ నాయకుడు పాములపర్తి కరుణాకర్ రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రేపు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో గిరి ప్రదక్షణ



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ జూన్ 13 :** స్వర్ణ గిరి దివ్య క్షేత్రంలో జూన్ 15 న ,ఆదివారం రోజున గిరి ప్రదక్షణ లో ,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని దేవాలయ పరిపాలన యంత్రాంగం ఒక ప్రకటనలో తెలిపారు. యాదాద్రి తిరుమల స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి జన్మ నక్షత్రం శ్రావణ నక్షత్రం పురస్కరించుకొని, ఆది వారం రోజున ఉదయం 6:10 నిమిషాలకు గిరి ప్రదక్షణ కార్యక్రమం భక్త జనం అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు. భక్తులు వేకువజామున స్వర్ణగిరి దివ్య క్షేత్రం కు గిరి ప్రదక్షణ లో పాల్గొనాలి అనుకునే వారు హిందూ సాంప్రదాయ దుస్తులలో స్వామి వారి పాదాల వద్దకు రాగలరు సూచించారు.

# మాన ప్రమాదంలో మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలి

బిజెపి కంటెస్టెంట్ కార్పొరేటర్ మేకల కీర్తి హర్ష కిరణ్



**సికింద్రాబాద్, తెలంగాణ సేన న్యూస్:** గుజరాత్ రాష్ట్రంలోని అహ్మద్ బాద్ లో జరిగిన విమాన ప్రమాదంలో మరణించిన వారికి ఆత్మ శాంతించాలని ప్రగాఢ సంతాప తెలియజేస్తూ వారి కుటుంబాలకు సానుభూతిని తెలియజేస్తున్నామని బిజెపి కంటెస్టెంట్ కార్పొరేటర్ మేకల కీర్తి హర్ష కిరణ్ అన్నారు. మరణించిన వారి పేరు మీద సికింద్రాబాద్ నియోజకవర్గంలోని మధుర నగర్ కాలనీలో చెట్లు నాటడం జరిగిందని వారి ఆత్మలకు శాంతి కలగాలని ఆ భగవంతుని వేడుకున్నమని మేకల కీర్తి హర్ష కిరణ్ అన్నారు. ఈ సంఘటన ప్రపంచంలో అందరికి దిగ్భ్రాంతిని కలిగించిందని అన్నారు. మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ సికింద్రాబాద్ నియోజకవర్గంలో అన్ని ప్రాంతాల్లో చెట్లు నాటుతామని మేకల కీర్తి హర్ష కిరణ్ అన్నారు. ఈ సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, సీనియర్ నాయకులు మాజీ డివిజన్ అధ్యక్షులు హనుమంతు ముదిరాజ్, సత్యనారాయణ, ఓములు, బిక్షపతి, వెంకటేష్ యాదవ్, నాగరాజు,నాగరాణి, యాదమ్మ, సౌజన్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు..

# సమస్యల పరిష్కారం దిశగా రైతులకు అవగాహన

భూ భారతి చట్టంతో త్వరితగతిన రైతుల ఇబ్బందులు తొలగి పోనున్నాయి

పెంచి కల్ పహాడ్ గ్రామంలో రైతులతో ముఖా ముఖి లో

కలెక్టర్ హనుమంతరావు



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,జూన్ 13 :** భూ భారతి చట్టంతో రైతుల సమస్యలు త్వరితగతిన పరిష్కరమవు తాయని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హనుమంతరావు అభిప్రాయం వ్యక్తం చేశారు. శుక్రవారం మండలం లోని పెంచికల్ పహాడ్ గ్రామంలో భూ భారతి రెవిన్యూ సదస్సు లో పాల్గొని భూభారతి రెవెన్యూ సదస్సు సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. రెవిన్యూ సదస్సు లో రైతుల తో ముఖాముఖిగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ..ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి నిర్వహిస్తున్న నూతన భూభారతి రెవెన్యూ చట్టం 2025, రెవెన్యూ గ్రామసభల పై రైతులు ప్రత్యేకంగా అవగాహన పెంచుకొని వారి సమస్యలను పరిష్కరించుకునేందుకు ఈ సదస్సులను పక్కాగా వినియోగించుకోవాలన్నారు, అధికారులు పహానీ లతో రెవెన్యూ సదస్సులకు హాజరయ్యి సమస్యలు పరిష్కార దిశగా రైతులకు అవగాహన పరచడం జరుగుతుందన్నారు. అందుకనుగుణంగా దరఖాస్తులను పూర్తి చేసేందుకు హెల్ప్ డెస్క్ ద్వారా సహకరిస్తున్నామని అనంతరం దరఖాస్తులను స్వీకరిస్తున్నామని రైతులకు తెలియజేశారు.భూ భారతి చట్టంలో రైతుల భూముల సమస్యలు తప్పనిసరిగా పరిష్కారం అవుతాయని రైతులకు తెలియజేశారు. దరఖాస్తు చేయడం కోసం వచ్చే వారికి హెల్ప్ డెస్క్ లు పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని రైతులకు తెలియజేశారు. రైతుల సమస్యలను పరిష్కరించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమం లో రెవిన్యూ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

# ప్రయాణికుడి పాస్‌పోర్టు గల్లతు తిరిగి దొరకాలని ఆశతో ఎదురు చూపు

**తెలంగాణ సేన న్యూస్ / సనత్ నగర్ డివిజన్ (ఎస్,ఆర్ నగర్ ) :** నేను నా పాస్‌పోర్ట్ ని కోల్పోయాను. ఇది 2025, జూన్ 1న బంజరా హిల్స్ రోడ్డు నంబర్ 13 నుండి బంజరా హిల్స్ రోడ్డు నంబర్ 3 కీ తరలిస్తున్నప్పుడు కోల్పోయాను. నా పాస్‌పోర్టును ఎవరైనా కనుగొంటే దయచేసి నా పాస్‌పోర్ట్ తిరిగి ఇవ్వగలరని మనవి చేయుచున్నాను .పాస్‌పోర్ట్ నెంబర్ -5139128.
Name - అంగడి వాషిమ్ అక్రమ్ కాంటాక్ట్ నెంబర్ : 9666986668




# భూ సమస్యల కేసులను పరిశీలించి సత్వర న్యాయం

ఎస్సీ, ఎస్టీ ల పెండింగ్ కేసులను పరిష్కరించాలి

దాడులు చేసే కేసులు నమోదు చేయాలి

ప్రతి మూడు నెలలకోసారి డి ఎం సి, ప్రతినెల సివిల్ రైట్స్ దినోత్సవం తప్పక జరగాలి

అట్రాసిటీస్ , ల్యాండ్ సమస్యల పై పోలీస్,సంబంధిత శాఖలతో సమీక్షించిన కమిషన్

పలు కేసులలో పోలీసుల నిర్లక్ష్యం పై విస్మయం వ్యక్తం చేశారు

రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కీ వెంకటయ్య






**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ ,జూన్ 13 :** ఎస్సీ ఎస్టీ ల భూ సమస్యలకు సంబంధించిన కేసులను పరిశీలించి ,సత్వర న్యాయం చేయాలని , రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పోలీస్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ లో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ భూ సమస్యలపై ఏర్పాటు చేసిన సమావేశంలో, కమిషన్ సభ్యులతో పాటు చైర్మన్ పాల్గొని అట్రాసిటీ, ల్యాండ్ సమస్యల పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ కేసుల పై నిర్లక్ష్యం చేస్తే కమిషన్ చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. ప్రతి మూడు నెలలకు ఒక సారి డిఎంసి, ప్రతి నెల సివిల్ రైట్స్ డే నిర్వహించి చట్టాలపై, ప్రభుత్వ సంక్షేమ పథకాల పై ప్రజలకు అవగాహన కల్పించాలని అందుకు గాను ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని అట్రాసిటీ కేసుల నష్ట పరిహారం చెల్లించుటకు సిద్ధంగా ఉందని, ప్రభుత్వం దృష్టి కి తీసుకెళ్లి నిధుల మంజూరుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిదంగా పోలీస్ డివిజన్ల పరిధిలో 2022- 2025 వరకు ఇప్పడి వరకు 571 కేసులు నమోదు కాగా 135 పరిశీలన (ఇన్వెస్టిగేషన్) దశలో ఉన్నాయని, అలాగే 15 చార్జిషీట్ కేసులు ఉన్నాయని పరిష్కార కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని, మిగిలిన వివిధ అంశాలకు సంబందిచిన కేసులు పరిష్కారం చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు అట్రాసిటీ కేసులలో 210 కేసులకు గాను ఇప్పటివరకు రెండు కోట్ల 47 లక్షలకు వరకు నష్టపరిహారం అందించడం జరిగిందని మిగిలిన 343 కేసులకు నష్ట పరిహార అందించడం జరుగుతుందని అన్నారు. ఎస్సీ ఎస్టీల భూ సమస్యలకు సంబందించిన కేసులను పరిశీలించి సత్వర న్యాయం చేయాలని సూచించారు. ఎస్సీ ఎస్టీ ల పై దాడులను అరికట్టాడం లో పూర్తిగా సహకరించాలని, క్రైమ్ రేట్ తగ్గేలా , పేదలకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని లేని యెడల కమిషన్ చర్యలకు సిఫారసు చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ కుల సంఘాలు , సభ్యులు పలు సమస్యలపై కమిషన్ కి వివరించారు.

సమీక్ష సమావేశంలో జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ సభ్యులు బత్తుల రాం ప్రసాద్ , ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య దృష్టికి తెస్తూ నగరంలోని హబీబ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎఫ్ఐఆర్ నెంబర్ 351/2023 ఫిర్యాదు దారుడు కె నర్సింగ్ రాజ్ ఇంటిపై నిందితులు దాడి చేయడంతో కుటుంబంలోని మహిళలతో అందరికీ తీవ్ర గాయాలు కావడంతో స్థానిక ఉస్మానియా ఆసుపత్రి చికిత్స పొందిన కేసులో నిందితుడిగా ఒక కానిస్టేబుల్ కూడా ఉండటంతో పోలీసులు ఉద్దేశపూర్వకంగా వివిధ ఐపిసి సెక్షన్ ల తో పాటు కింద ఎస్సీ ఎస్టీ అత్యాచార చట్టంలోని 3(1) ఆర్ఎస్ ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసిన విచారణ సందర్భంగా కులం పేరు తో దూషించ లేదంటూ ఉన్న ఎస్సీ ఎస్టీ చట్టాన్ని కూడా కుట్రపూరితంగా తొలగించి ఐపిసి సెక్షన్ల కింద చార్జ్ షీట్ వేసినట్లు తెలిపారు. వాస్తవానికి ఐ పి సి సెక్షన్ లోని నేరాలు స్పష్టంగా ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక సవరణ చట్టంలోని షెడ్యూల్డ్ నేరాల కింద ఉన్న సెక్షన్ ల ను 3(2) ( వి ఏ) నమోదు చేయకుండా చివరకు ఉన్న సెక్షన్ ను తొలగించి బాధితులకు తీవ్ర అన్యాయం చేశారని, దీంట్లో పోలీస్ అధికారుల ఉద్దేశ పూర్వకంగా నిర్లక్ష్యం ఉన్నందున కమిషన్ చైర్మన్ సంబంధిత విచారణ అధికారిపై సెక్షన్ 4 కింద ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసేందుకు ఆదేశాలు ఇచ్చి ఆ బాధిత కుటుంబానికి న్యాయం చేయగలరని కోరడం జరిగింది. దీనితో పాటు ఎఫ్ ఐ ఆర్ నెంబర్ 188/2025 కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని సుందర్ నగర్ లో నిరుపేద మాదిగ సామాజిక వర్గానికి చెందిన కుటుంబం పై ల్యాండ్ గ్రబెర్స్ 40/50 మంది మూకుమ్మడి ఆ ఇంటిపై దౌర్జన్యం చేస్తూ తీవ్రంగా దాడి చేసిన కేసులో పూర్తి వీడియో ఆధారాలున్న నిందితులను అరెస్ట్ చేయకుండా హైకోర్టు స్టే ఇచ్చిందంటూ కేవలం పది మందిని మాత్రమే నిందితులుగా చూపెట్టి మిగతా వారిని తప్పించే ప్రయత్నం చేస్తున్నారు అని కోర్టు బెయిల్ ద్వారా వచ్చిన నిందితులు ఆ ఇంటి చుట్టూ తిరుగు కుంటూ ఆ కుటుంబానికి భయభ్రాంతులకు గురి చేస్తున్నారు అని దయచేసి మిగతా వారికి కూడా గుర్తించి వెంటనే అరెస్ట్ చేసి ఆ కుటుంబానికి రక్షణ కల్పించాలని కోరడం జరిగింది. చివరగా బోర బండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎఫ్ఐఆర్ నెంబర్ 229/2023 ఎస్సీ ఎస్టీ ఫోక్సో కేసు కింద కేసు నమోదు చేయటం కోర్టులో సమర్పించిన నేటికీ ఆ బాధ్యత కుటుంబానికి ఎలాంటి ఉపసమనం పునరావాసం కల్పించకుండా పోలీసులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని చైర్మన్ దృష్టికి తేవడంతో వెంటనే స్పందిస్తూ బత్తుల రాంప్రసాద్ కమిషన్ దృష్టికి తెచ్చిన ఈ మూడు కేసులలో వెంటనే చర్యలు తీసుకొని నాకు కూడా ఆ రిపోర్ట్ సమర్పించాలని ఆదేశించారు ఆదేశించారు. ఎస్సి, ఎస్టీలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు నేరుగా అందేందుకు వివిధ సంఘాలు ప్రత్యేక కృషి చేయాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ముకుంద రెడ్డి, డిసిపి శ్వేత, కమిషన్ సభ్యులు జిల్లా శంకర్, కురసం జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు బి రాంప్రసాద్, బి. ఎల్లేష్, డి సుదర్శన్ బాబు, ఇటిక గోపి, బి వెంకటేశ్వర్ రావు, ఎన్జీవో పులి కల్పన,, సోషల్ వెల్ఫేర్ ఉప సంచారకులు యూ. ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆర్డిఓ లు సాయిరామ్, రామకృష్ణ, అన్ని డివిజన్ ల అదనపు పోలీస్ కమిషనర్ లు, తహసీల్దార్ లు వివిధ శాఖల జిల్లా సంక్షేమ అధికారులు ఆర్. కోటజీ, డాక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు నేస్తం ఆధునిక సాగు విధానాల పై సూచనలు

జూన్ 16 న వ్యవసాయ విశ్వవిద్యాలయంలో రైతు నేస్తం కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేయాలి

సీఎం రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖి

ప్రసారాన్ని అన్ని రైతు నేస్తం కేంద్రాల్లో ప్రత్యక్ష ప్రసారం

ప్రతి కేంద్రంలో కనీసం 250 మంది రైతులు హాజరయ్యేలా

కార్యక్రమం పండగ వాతావరణం లా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ లతో టెలి కాన్ఫరెన్స్ లో

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు

**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూన్ 13 :** రైతు నేస్తం కార్యక్రమం ద్వారా ఆధునిక సాగు విధానాల గురించి రైతులకు తరచూ సూచనలు ఇస్తారని , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు వెల్లడించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ల తో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. జూన్ 16న సోమవారం వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జరుపతలపెట్టిన రైతు నేస్తం కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సందర్భంగా మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులతో ముఖా ముఖి మాట్లాడతారని, ఆ ప్రసారాన్ని అన్ని రైతు నేస్తం కేంద్రాల లో ప్రత్యక్ష ప్రసారం చేస్తారని కలెక్టర్ లకు వివరించారు. వ్యవసాయ ఇతర ప్రతినిధులను ఆహ్వానించి, ప్రతి రైతు నేస్తం కేంద్ర లో కనీసం 250 మంది రైతులు హాజరయ్యేలా చూసి, కార్యక్రమాన్ని సమునత్తంగా నిర్వహించాలని కలెక్టర్ లకు సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులు వ్యవసాయ నిపుణులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 500 కేంద్రాల లో అందుబాటులో ఉన్న వీడియో కాన్ఫరెన్స్ సదుపాయాన్ని విస్తరించి, ఈ నెల 16 నుండి అదనంగా మరో 1000 కేంద్రాల్లో అందుబాటులోకి తీసుక వస్తున్నట్లు తెలిపారు. ఈ సదుపాయం ద్వారా నిపుణులు ఏ పంటలు వేసుకోవాలి, ఆధునిక సాగు విధానాల గురించి రైతులకు తరచూ సూచనలు ఇస్తారని సీఎస్ చెప్పారు. వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు



మాట్లాడుతూ ఈ కార్యక్రమం కోసం ప్రతి రైతు నేస్తం కేంద్రంలో సంబంధిత క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారితో పాటు మండల స్థాయి అధికారిని నియమించాలని కలెక్టర్ లకు కోరారు. కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని ఆయన సూచించారు. టెలీకాన్ఫరెన్స్ లో కలెక్టర్ హనుమంత రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# చిన్నారులకు పౌష్టిక ఆహారం ఎగ్ బిర్యానీ అందించిన మంత్రి సీతక్క..



**కొత్తగూడ తెలంగాణ సేన :** మండలంలోని వేలుబెల్లి అంగన్వాడి సెంటర్లో మంత్రి సీతక్క పర్యటించారు చిన్నారులకు పలక బలపం పట్టి సామూహిక అక్షరాభ్యాసం చేశారు. చిన్నారులకు పౌష్టిక ఆహారం ఎగ్ బిర్యానీ అందించారు. నేటి బాలలే రేపటి పౌరులుగా ... మన భారతదేశంలో ఈ చిన్నారులే ఒక కలెక్టర్ గా లాయర్ గా డాక్టర్లుగా ప్రజా ప్రతినిధులుగా భారత సైనికులుగా టీచర్స్ గా.. క్రీడాకారులుగా.. కళాకారులుగా వివిధ రంగాల్లో రాణిస్తారు కాబట్టి అన్ని రంగాల్లో రాణించాలంటే ముందుగా క్రమశిక్షణ అవసరం కాబట్టి చిన్నారులకు క్రమశిక్షణలో భాగంగా సమ సమయం ను పాటించాలి అందుకు ఇప్పటినుండే బడి గంటను ప్రారంభించిన సీతక్క.. సరదాగా వారితో గడిపారు.


# తహసిల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు న్యాయం చేయండి

సామజిక కార్యకర్త సిలివెరీ శ్రీకాంత్..



**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి జూన్ 13:** విణవంక తాసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన రజిత ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి వినతి పత్రం అందజేశారు. వినవంక తాహసిల్దార్ గా వచ్చిన రజిత ని, తన కార్యాలయంలో సామాజిక కార్యకర్త సిరివెరి శ్రీకాంత్ , ఇల్లంతకుంట దేవస్థానం ఆలయ ధర్మకర్త జనోతుల మధుకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చింతల హరీష్ రెడ్డి, మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందించారు. వినతి పత్రంలో ఉన్న ముఖ్య అంశం వారు మాట్లాడుతూ.. వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామంలో భూభారతి కార్యక్రమం లో వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని వీణవంక తహసిల్దార్ ను కోరారు.తహసిల్దార్ కార్యాలయానికి న్యాయం కోసం వచ్చే ప్రజలు,,వారి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ప్రజలకు మంచి చేసే ప్రతి పనికి మేము అండగా ఉంటామని వారు వినతి పత్రం లో పేర్కొన్నారు.

# కరీంనగర్-తిరుపతి ట్రైన్ కు కృషి చేసిన మంత్రి పొన్నంకు ధన్యవాదాలు..ప్రణవ్.


Eight Special Trains between Tirupati and Karimnagar



**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి జూన్ 13 :** ఇక్కడి ప్రాంత ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సుదూర ప్రాంతాలకు వెళ్ళే క్రమంలో ప్రజల సౌకర్యార్థం కరీంనగర్ నుండి తిరుపతికి వెళ్ళే ట్రైన్ సదుపాయాన్ని వారానికి రెండు సార్లు నడిపేలా అనేక మార్లు కేంద్రానికి విజ్ఞాపన చేసి,కృషి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు,కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవి,స్థానిక ఎంపీ బండి సంజయ్ కు హుజురాబాద్ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపుతూ ఒక ప్రకటన విడుదల చేశారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్..గతంలో ఎంపీగా ఉన్న సమయంలో పొన్నం జమ్మికుంట రైల్వే స్టేషన్ అభివృద్ధికి కృషి చేశారని,కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు జమ్మికుంట రైల్వే స్టేషన్ ను మోడల్ రైల్వే స్టేషన్ గా మార్చి ఆధునీకరణ చేశారని అన్నారు.ప్రస్తుతం ఎంపీగా ఉన్న బండి సంజయ్ రైల్వే స్టేషన్ ల అభివృద్ధికి తగిన నిధులు తీసుకురావాలని మరిన్ని ట్రైన్ సర్వీసులు జమ్మికుంట లో ఆగేలా చూడాలని,అలాగే నిత్యం ట్రాఫిక్ తో ఇబ్బంది పడుతున్న ఉప్పల్ రైల్వే ఓవర్ బ్రిడ్జి నీ త్వరగా పూర్తిచేయాలని డిమాండ్ చేశారు.

# గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇళ్లు

ఇండ్ల నిర్మాణ కోసం భూమి పూజ చేసిన మంత్రి సీతక్క..




**కొత్తగూడ తెలంగాణ సేన.** :మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ & గంగారం ఉమ్మడి మండలాల ఇందిరమ్మ ఇళ్ళు లబ్ధిదారులకు ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల రూపాయల గల మంజూరు పత్రాలు ఎంపీడీవో కార్యాలయం రైతు వేదికలో అందజేశారు. ఇందిరమ్మ లబ్ధిదారుల నూతన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కోసం మండలంలోని గోవిందపురంలో భూమి పూజ చేసిన మంత్రి సీతక్క..అర్హులైన వారందరికీ మొదటి విడత నియోజకవర్గానికి 3500 ఐటీడీఏ నుండి 1500 మొత్తం ఐదు వేల ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ కాగా ... రెవెన్యూ..శాఖ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఏజెన్సీ ప్రాంతం వెనుకబడిన ప్రాంతంగా గుర్తించి మరో అదనంగా ఒక వెయ్యి అదనపు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినందుకు వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. కొత్తగూడ & గంగారం ఉమ్మడి మండలాల లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి & షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి సీతక్క. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ సింగ్, అడిషనల్ కలెక్టర్. ఆర్డీవో, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కొత్త జాతిని జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా కనుగొంది

## దీనికి డెక్కన్ గ్రాసైల్ స్కింక్ రియోపా డెక్కనెన్సిస్ అని పేరు పెట్టారు.




**తెలంగాణ సేన న్యూస్ హైదరాబాద్** అత్తాపూర్ : భారతదేశంలోని తూర్పు కనుమల నుండి కొత్త జాతి స్కింక్‌ను కనుగొన్నట్లు జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (%గా×%) గర్వంగా ప్రకటించింది. రియోపా డెక్కనెన్సిస్ లేదా డెక్కన్ గ్రాసైల్ స్కింక్ అని పిలువబడే ఈ అద్భుతమైన అన్వేషణను అంతర్జాతీయ పీర్-రివ్యూడ్ జర్నల్ జూటాక్సా యొక్క తాజా సంచికలో అధికారికంగా వివరించారు. శేషాచలం బయోస్పియర్ రిజర్వ్ (ఆంధ్రప్రదేశ్) మరియు అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ (తెలంగాణ) లలో నిర్వహించిన విస్తృతమైన క్షేత్ర సర్వేలు మరియు పరమాణు పరిశోధనల ఫలితంగా ఈ ఆవిష్కరణ జరిగింది. దాని సన్నని శరీరం, సెమీ-పారదర్శక కనురెప్పలు మరియు విభిన్న రేఖాంశ డోర్సల్ చారలతో వర్గీకరించబడిన ఈ కొత్త జాతి ప్రస్తుతం ఈ రెండు ప్రాంతాల నుండి మాత్రమే తెలుసుకోబడింది, ఇది తూర్పు కనుమల యొక్క గొప్ప కానీ తక్కువగా అన్వేషించబడిన హెర్పెటోఫానల్ వైవిధ్యాన్ని నొక్కి చెబుతుంది. ఈ పరిశోధనకు హైదరాబాద్‌లోని ఫ్రెష్‌వాటర్ బయాలజీ రీజినల్ సెంటర్ ఆఫ్ ది జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాబీ కోల్

# బీర్ల కృషి తో నెరవేరుతున్న పేద ప్రజల సొంతింటి కల

## నియోజకవర్గానికి 4 వేల ఇండ్లు మంజూరు

## ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం ఏ ఎజాస్



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్, జూన్ 13:** పేద ప్రజల సొంత ఇంటి కల నెరవేర నుందని అందుకు కృషి చేసిన ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు అంటూ, ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎంఏ జాబ్స్ తెలిపారు. నియోజకవర్గానికి నాలుగు వేల ఇళ్ళను మంజూరు చేపించడం జరిగిందన్నారు. సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల కు కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం ఆలేరు పట్టణంలో ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోయడం జరిగింది అని , పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎజాస్ ఆధ్వర్యంలో 1 వ వార్డులోని వల్లాల సమ్మక్క, బొడ్డు స్వప్న ఇళ్లకు ముగ్గు పోయడం జరిగింది అన్నారు. కార్యక్రమంలో ఒకటవ వార్డు మాజీ కౌన్సిలర్ చింతల ఫణి సునీత శ్రీనివాస్ రెడ్డి, వార్డ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ద్వారపు శంకర్ , సాగర్ రెడ్డి , తాడెం యాదగిరి, ఎండి బాబా, రసూల్ బాద్రుద్దీన్ ,శీలం నాగేష్ ,పుల్లూరు రవి, జూకంటి సంపత్, వార్డ్ యూత్ అధ్యక్షులు దొనకొండ శివ సాయి , గొర్ల తరుణ్ నీలం మధు ,వల్లాల శ్రీకాంత్, తుమ్మ వంశీ, బొడ్డు తరుణ్, డి ఈ మున్సిపల్ కమిషనర్ వార్డ్ అధికారులు తదితరులు పాల్గొనడం జరిగింది

# ఫకీర్ కొండల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రోటరీ క్లబ్






**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,జూన్ 13:** రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ మాజీ అధ్యక్షులు ఫకీరు కొండల్ రెడ్డి కి క్లబ్ సభ్యులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా సేవ కార్యక్రమాలను ఎదుగుదల పై ఎండి అనీఫ్ మెమన్ అధ్యక్షులు, డా. సుమంత్ రెడ్డి కార్యదర్శి, డా. ఎంపల్ల బుచ్చిరెడ్డి, గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి మాజి అధ్యక్షులు, కరిపే నర్సింగ్ రావు అధ్యక్షులు, రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి మరియు కోశాధికారి గుమ్మల మల్లేశం, క్లబ్ డైరెక్టర్స్ డా. ఎడ్ల అనిల్ కుమార్ రెడ్డి, బద్ధం శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొన్నారు.

# మడికి బాబ్జికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు



**తెలంగాణసేన:** జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న, దళిత ఐక్య సమాఖ్య లీడర్, పిఠాపురం మండలం, జగపతి రాజపురం గ్రామ 10 వ వార్డు మెంబర్, మడికి బాబ్జి కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్లు, ఆనందంగా జీవించాలని, జీవితంలో ఉన్నత స్థాయిలో ఉండాలని, కోరుకుంటూ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# వర్షాకాలంలో బొప్పాయి పండ్లను తప్పనిసరిగా తినాల్సిందే.. ఎందుకో తెలుసా..?



బొప్పాయి పండ్లు మనకు దాదాపుగా ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. కానీ బొప్పాయి పండ్లను మనం వర్షాకాలంలో ఎక్కువగా తినాల్సి ఉంటుంది. బొప్పాయి పండ్లను తినడం వల్ల అనేక పోషకాలు లభిస్తాయి. వర్షాకాలంలో ఈ పండ్లను తినాలా, వద్దా అని చాలా మంది సందేహిస్తుంటారు. కానీ ఈ పండ్లను ఈ సీజన్‌లోనే కచ్చితంగా తినాలని వైద్యులు సూచిస్తున్నారు. బొప్పాయి పండ్లలో అనేక ఎంజైమ్‌లు ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. బొప్పాయి పండ్లలో పపైన్, కైమో పపైన్ అనే ఎంజైమ్‌లు ఉంటాయి. ఇవి జీర్ణ రసాలు ఉత్పత్తి అయ్యేలా చేస్తాయి. మనం తిన్న ఆహారంలో ఉండే ప్రోటీన్లు, కొవ్వులను జీర్ణం చేయడంలో ఇవి సహాయం చేస్తాయి. వర్షాకాలంలో మన జీర్ణ వ్యవస్థ పనితీరు మందగిస్తుంది. కానీ బొప్పాయి పండ్లను తింటే జీర్ణ వ్యవస్థను యాక్టివ్‌గా ఉండేలా చేయవచ్చు. దీంతో ఆహారం సులభంగా జీర్ణం అవడమే కాదు, గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం, మలబద్దకం వంటి సమస్యలు తగ్గుతాయి.

ఇన్ఫెక్షన్లకు చెక్..

వర్షాకాలంలో ఫుడ్ పాయిజనింగ్ జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. కానీ బొప్పాయి పండును తింటే ఫుడ్ పాయిజనింగ్‌ను నివారిస్తుంది. ఇందుకు కారణం అయ్యే బ్యాక్టీరియా, ఇతర క్రిములను నాశనం చేసే గుణాలు బొప్పాయి పండ్లలో ఉంటాయి. ఈ పండ్లను తింటే విరేచనాలు తగ్గుతాయి. పొట్టలో ఉండే నులి పురుగులు సైతం నశిస్తాయి. మలబద్దకం ఉన్నవారు బొప్పాయి పండ్లను తింటుంటే ఫలితం ఉంటుంది. విరేచనం సాఫీగా అవుతుంది. పేగుల్లో ఉండే మలం పూర్తిగా బయటకు వస్తుంది. బొప్పాయి పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. విటమిన్ ఎ, విటమిన్ ఇ, ఫ్లేవనాయిడ్స్ తదితర యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఈ పండులో అధికంగా ఉంటాయి. ఇవి వర్షాకాలంలో సహజంగానే మనకు వచ్చే ఇన్ఫెక్షన్లను తగ్గించడంలో సహాయం చేస్తాయి. ఈ సీజన్‌లో వచ్చే ఫ్లూ, దగ్గు, జలుబు వంటి ఇన్‌ఫెక్షన్లను తగ్గేలా చేస్తాయి. ఈ పండులోని విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు రోగ నిరోధక శక్తిని పెంచి వ్యాధులను తగ్గేలా చేస్తాయి. కనుక ఈ సీజన్‌లో బొప్పాయి పండ్లను విడిచిపెట్టకుండా తినాలని వైద్యులు సూచిస్తున్నారు.

నొప్పులు, వాపులకు..

బొప్పాయి పండ్లను తినడం వల్ల శరీరంలోని వాపులు, నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ పండ్లలో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. ఆర్థరైటిస్ నొప్పులు ఉన్నవారికి బొప్పాయి పండ్లు ఎంతగానో మేలు చేస్తాయి. బొప్పాయి పండ్లలో ఉండే విటమిన్లు ఎ, సి, ఇ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయం చేస్తాయి. వర్షాకాలం కారణంగా గాలిలో తేమ అధికంగా ఉంటుంది. దీంతో చర్మం డల్‌గా మారుతుంది. కొందరికి దురదలు వచ్చే అవకాశాలు ఉంటాయి. అలాంటి వారు బొప్పాయి పండ్లను తింటుండాలి. లేదా వీటిని గుజ్జుగా చేసి ఫేస్ ప్యాక్‌లా కూడా ఉపయోగించవచ్చు. బొప్పాయి పండు ఫేస్ ప్యాక్‌ను వాడితే ముఖం కాంతివంతంగా మారి మెరుస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. మొటిమలు, మచ్చలు సైతం పోతాయి.

బరువు తగ్గేందుకు..

వర్షాకాలంలో తలెత్తే విరేచనాల సమస్య వంటి వాటి కారణంగా కొందరికి శరీరంలో ద్రవాలు త్వరగా బయటకు పోతాయి. అలాంటి వారు బొప్పాయి పండ్లను తింటుంటే ఫలితం ఉంటుంది. ఈ పండ్లలో ఉండే ఎంజైమ్‌లు జీవక్రియలను సరిగ్గా నిర్వహించడంలో సహాయం చేస్తాయి. దీంతో క్యాలరీలు సులభంగా ఖర్చవుతాయి. బరువు తగ్గుతారు. బరువు తగ్గాలనే డైట్‌లో ఉన్నవారు బొప్పాయి పండ్లను రోజూ తింటుంటే ఫలితం ఉంటుంది. ఈ పండ్లలో ఉండే విటమిన్ ఎ కంటి చూపును మెరుగు పరుస్తుంది. కళ్లను రక్షిస్తుంది. వయస్సు మీద పడడం వల్ల వచ్చే శుక్లాల సమస్య రాకుండా చూస్తుంది. బొప్పాయి పండ్ల గ్లైసీమిక్ ఇండెక్స్ (జీఐ) విలువ చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల షుగర్ ఉన్నవారు ఈ పండ్లను తిన్నా షుగర్ లెవల్స్ పెరగవు. పైగా ఈ పండ్లలో ఉండే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు షుగర్‌ను తగ్గించేందుకు సహాయం చేస్తాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారు ఈ పండ్లను తింటే ఎంతో మేలు జరుగుతుంది. ఇలా బొప్పాయి పండ్లను వర్షాకాలంలో ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు.

# ఎస్ ఎస్ సి ఉత్తీర్ణులైన ప్రతి విద్యార్థి ఇంటికి వెళ్లి అడ్మిషన్ లు

## సకల సౌకర్యాలు బోధన తీరు తల్లిదండ్రులకు ప్రేరణ

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో విద్యార్థుల సంఖ్య ను పెంచాలి

## పేదరికం పోయి ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు విద్య దోహదపడాలి

## ప్రభుత్వ జూనియర్ కళాశాలల అడ్మిషన్ ల పై సమీక్ష సమావేశం లో

## రెవెన్యూ ఆదనపు కలెక్టర్ వీరారెడ్డి



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూన్ 13.:** ఇటీవల పదవ తరగతి ఉత్తీర్ణులైన ప్రతి విద్యార్థి ఇంటికి వెళ్లి ,అడ్మిషన్ లు స్వీకరించాలి అని, రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రమణి ఆధ్వర్యంలో ,జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ, ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల సంఖ్య మెరుగుపరిచేందుకు, ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. బీద కుటుంబం విద్యార్థులకు చదువుతో నే పేదరికం పోయి, ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు విద్య దోహదపడాలి అన్నారు. కళాశాలల వారిగా ఇచ్చిన అడ్మిషన్ల టార్గెట్ ను, ఎన్ని దరఖాస్తులు వచ్చాయని సమీక్షించారు. మంచిగా అర్థం అయ్యేవిధంగా బోధన అందించి, ప్రభుత్వ కళాశాలలకు ప్రత్యేకమైన గుర్తింపు తీసుకురావాలి అన్నారు. విద్యార్థులు జీవితంలో ఉన్నతమైన స్థానంలో ఉండే విధంగా పేద విద్యార్థులకు లెక్చరర్ మంచి గా చదువు చెప్పి వెలుగులు కురిపిస్తే విద్యార్థులకు అంతకు మించినది మహాభాగ్యం ఇంకొకటి ఉండదన్నారు . అధ్యాపకులు విద్యార్థులకు మంచి చదువు అందిస్తే ఉన్నత స్థాయికి వెళ్లడం ద్వారా పేదరికం తొలగి పోతుందన్నారు. విద్యార్థులకు స్లిప్ టెస్ట్ లు పెట్టి అందులో వెనుకబడిన వారిని కేటగిరి వైజ్ గా తీసుకొని ,వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రతి ఒక్క విద్యార్థి ఉత్తీర్ణత సాధించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు మంచి విద్యను అందించి వారి జీవితానికి అండగా నిలిచి సమాజంలో ఒక మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. సమీక్ష సమావేశంలో ఆర్డీవో కృష్ణారెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రమణి, జిల్లాలోని వివిధ ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్ లు పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన చట్టాల పై అవగాహన

## పల్లె పట్టణాలలో విస్తృతంగా కార్యక్రమాలు

## పిల్లలను పనిలో పెట్టుకుంటే రెండు సంవత్సరాలు జైలు రూ 50 వేల జరిమానా

## బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ర్యాలీ కి జండా ఊపి, గోడ పత్రికలను కరపత్రాలు ఆవిష్కరణ

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు




**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూన్ 13.** : బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన చట్టాల పై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని, అదనపు కలెక్టర్ భాస్కరరావు ఆదేశించారు. శుక్రవారం పట్టణ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో, మహిళా శిశు ,దివ్యాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ర్యాలీ కి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం గోడ పత్రులను, కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లడుతూ బాల కార్మిక చట్టాల గురుంచి కర్మగారాలలో ,పరిశ్రమలు, హోటళ్లలో , కిరాణ షాపులు.ఇటుక బట్టీలు. కోళ్ల ఫారాల లో 18 సంవత్సరాల లోపు బాలలను పనులలో పెట్టు కుంటే యాజ మనులపై కేసులు నమోదు చేయనున్నట్లు హెచ్చరించారు. ఒక వేళ పిల్లలను పనిలో పెట్టు కున్నట్లయితే

**2 సంవత్సరాల జైలు శిక్ష,**

రూ .50 వేల జరిమాన విధించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పల్లె పట్టణాలలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనా చట్టాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి అన్నారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారి , నరసింహరావు ర్యాలీలో పాల్గొని షాపు యజమానులు బాల కార్మికులను పనిలో పెట్టు కోకూడదని కరపత్రాలను పంపిణీ చేశారు .కార్యక్రమం లో డి ఆర్ డి ఓ నాగిరెడ్డి, డి ఐ ఈ ఓ రమణీ , జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పాపిరెడ్డి , సిడీపిఓ శైలజ, ఏ ఎల్ వో మోయిజుద్దీన్ , జిల్లా బాలల పరిరక్షణ విభాగం ,సఖీ విభాగం డి ఎల్ ఎస్ ఏ సిబ్బంధి ,జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంధి , స్కోప్ ఎన్జిఓ , అంగన్వాడీ టీచర్లు ,విద్యాశాఖ సిబ్బంధి , విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు నిలువ నీడ




## అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు

## పేదలు ఆర్థికంగా బలోపేత మైనప్పుడే కుటుంబాలు బాగుపడతాయి

## ఇండ్లు లేని పేద వర్గాలకు మంజూరు పత్రాలు ఇవ్వడం పండగ లా

## బీబీనగర్ లో మంజూరి పత్రాల పంపిణీ కార్యక్రమం

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూన్ 13.** : నిరుపేదలకు నిలువ నీడ కల్పించాలని గొప్ప ఉద్దేశంతో, ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశపెట్టిందని ,ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వెల్లడించారు. శుక్రవారం భువనగిరి నియోజకవర్గం బీబీనగర్ మండల కేంద్రంలో కలెక్టర్ హనుమంతరావు తో కలిసి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పత్రాలను అందజేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా అర్హులైన లబ్ధిదారుల అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. పేదల సొంత ఇంటి కలను ప్రభుత్వం దశలవారీగా నెర వేరుస్తుందని, ప్రతి లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరవుతాయన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు ఇవ్వడం ఒక పండుగ వాతావరణం గా ఉందన్నారు. నిరుపేద కుటుంబాలు ఆర్థికంగా బలోపేత మైనప్పుడే కుటుంబా లు బాగుంటాయని అన్నారు.రేకులు, పైకప్పులు లేని నిరుపేదలకు ప్రభుత్వం అండగా ఉంటూ, బేస్మెంట్ కట్టుకున్న వారికి లక్ష రూపాయలు, లెంటల్ లెవెల్ వరకు నిర్మించుకున్న వారికి మరో లక్ష రూపాయలు బ్యాంకు ఖాతాల లో జమ చేయడం జరుగుతుందని వివరించారు. ఈ విధంగా మొత్తంగా ప్రతి ఇంటికి ఐదు లక్షలు అందజేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం లబ్ధిదారులకు ఇల్లు కట్టు కునేందుకు ఇసుక, ఎలాంటి కొరత లేకుండా ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ పడుతుందన్నారు. ప్రతి పేద ప్రజలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం అనేక సంక్షేమ పథకాలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా అర్హులైన ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. నిలువ నీడను కల్పించాలని గొప్ప ఉద్దేశంతో ప్రభుత్వం గొప్ప పథకం ప్రవేశపెట్టిందన్నారు. దశలవారీగా లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరవుతాయన్నారు. ఇండ్లు కట్టుకునే ప్రతి పేద వారు తొందరగా బేస్మెంట్ పూర్తి చేసుకుని ప్రభుత్వం అందిస్తున్న, రూ. 5 లక్షల సహాయం పొందాలన్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, మండల స్పెషల్ అధికారి సుభాషిని, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసిన తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ గద్దర్ వెన్నెల

## మధ్య భారత దేశంలో ఆపరేషన్ కగారును ఎత్తివేసి,మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్



**తెలంగాణసేన** : 17 న వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో జరిగే హైదరాబాద్, ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద మహాధర్నాను విజయివంతం చేయాలని ప్రజలకు పిలుపు. జవహర్ నగర్,తెలంగాణ సేన న్యూస్:జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధి బాలాజీ నగర్ లో క్రాంతి కళాబృందం వెంకటాచారి ఆధ్వర్యంలో 'ఆదివాసుల హనాన్ని ఆపాలి-శాంతి చర్చలు జరపాలని'డిమాండ్ చేస్తూ అఖిలపక్షం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యథితులుగా గద్దర్ వెన్నెల పాల్గొని ప్రసంగించారు.దండకరణ్యంలో ఖనిజ సంపదలు ఇనుము, మాంగనీస్, రాగి, కోబాట్, నికెల్, సీసం, జింక్, టైటానియం, జిర్కోనియం, భారీ టైట్ మైకా,గాలియం అంటిమోని, బొగ్గు, సున్నపురాయి, ఇనుము, రాగి,క్రొమైట్ మరియు బాస్కెట్ వంటి ఖనిజాలు లాంటి సహజ వనరులు అతి ముఖ్యమైనవి ఉన్నాయన్నారు. ఇలాంటి ఖనిజ వనరులు భారతదేశ ప్రజల అవసరాలు,అభివృద్ధికి దోహద పడుతాయని గుర్తుచేశారు.ఈ ఖనిజ సంపదను బిజెపి నరేంద్ర మోడీ కొంతమంది అంబానీ ఆదానీ లాంటి బడా కోటీశ్వరులకు విలువైన ఖనిజ సంపదలను కట్టబెట్టే కుట్రలో భాగామే అన్నారు.అడవి నుండి ఆదివాసులను వెళ్ళగొటెందుకు పాలు తాగే పసిపాప మొదలుకొని ముసలివారిని ఆపరేషన్ కగార్ పేరుతో అత్యాచారాలు హత్యలు గురిచేస్తున్నారని అన్నారు.హిట్లర్, ముస్సోలిన్ నే తలదన్నేలా నరేంద్రమోడీ బీజేపీ రాజకీయాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఆదివాసులకు అండగా పోరాడుతున్న మావోయిస్టులను పట్టుకొని చిత్రహింసలు పెట్టి,బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో చంపడాన్ని తీవ్రంగా ఖండించారు.మావోయిస్టు రాజకీయాలతో సంబంధం లేకపోయినా అటు ఆదివాసులు,ఇటు మావోయిస్టులు ఈ దేశ పౌరులేనని గ్రహించాలని సూచించారు.శాంతియుత రాజకీయ పరిష్కారానికి అనేకమంది బుద్ధి జీవులు,రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు చేస్తున్న ఆపరేషన్ కగర్ ను ఎత్తివేసి,మానవ హనన నివారణకు శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు.న్యాయమైన ప్రజాస్వామికమైన డిమాండ్ ను నరేంద్ర మోడీ అమిత్ షా ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలని కోరారు. చట్టబద్ధ ప్రజాస్వామ్య రాజ్యాంగ పరిరక్షణకు పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమ నిర్మాణానికి పూనుకోవాల్సిన అవసరం ఉందని అఖిలపక్షం స్పష్టం చేసింది.ఈ కార్యక్రమంలో గద్దర్ వెన్నెలతో పాటు గద్దర్ అభిమాన సంఘం సి. ఎల్ యదగిరి,మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శంకర్ గౌడ్,కాంగ్రెస్ ప్రెసిడెంట్ మల్లెపూల శ్రీకాంత్ యాదవ్,సి.పి.ఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్,సి.పి.ఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అనురాధ,పి.డి.ఎం చంద్రమౌళి,ఇప్టూ జాతీయ కన్వీనర్ షేక్ షావలి,సి.పి.ఎం నాగేష్, తెలంగాణ జర్నలిస్ట్ ఫ్రంట్ మోహన్ బైరాగి,కవి,రచయిత ఎస్.కే మీరా,సి.పి.ఐ దర్శనం యాదగిరి,ఇఫ్టూ శివ బాబు,పి.ఓ.డబ్ల్యు (విముక్తి) పెర్క సునీత తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.ఈపై కార్యక్రమంలో వెంకట చారి కళాబృందం మల్లంపల్లి రాజు,గోరటి నాగరాజు,డప్పు ప్రకాష్, అనూష కళాకారులు మరియు సామాజిక కార్యకర్త తెలంగాణ ఉద్యమకారిని పోత సునీత పాడిన ఉద్యమ పాటలు ఎంతగానో ఆకట్టుకు నాయి.సమావేశానికి ముందు అంబేద్కర్ విగ్రహానికి గద్దర్ వెన్నెలచేత పూలమాలలు వేయించి, రాజ్యాంగ పరిరక్షణకు నినదించారు.అనంతరం గ్యార యాకన్న స్వయంగా రచించి,పాడిన అన్నలంటే? భయమెందుకురో?అనే ఆడియో ప్లేయర్ ను ఆవిష్కరించారు.

# రాత్రి పూట భోజనం అనంతరం 10 నిమిషాల పాటు వాకింగ్ చేస్తే.. ఇన్ని లాభాలు ఉన్నాయా..?

ప్రస్తుతం నడుస్తున్నది ఉరుకుల పరుగుల బిజీ యుగం కావడంతో అందరూ ఏ పని చేసినా చాలా వేగంగా జరగాలని కోరుకుంటున్నారు. కానీ ఆహారం, ఆరోగ్యం, వ్యాయామం వంటి విషయాల్లో మాత్రం నెమ్మదిగానే ఉంటున్నారు. ముఖ్యంగా రాత్రి పూట భోజనాన్ని చాలా ఆలస్యంగా తింటున్నారు. ఇది అనేక అనారోగ్య సమస్యలకు కారణం అవుతోంది. ఇక తిన్న వెంటనే నిద్రిస్తున్నారు. ఇది తీవ్రమైన వ్యాధులను కలగజేస్తోంది. అయితే రాత్రి పూట భోజనం చేసిన తరువాత కనీసం 10 నిమిషాల పాటు అయినా తేలికపాటి వాకింగ్ చేయాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. రాత్రి డిన్నర్ అనంతరం ఇలా వాకింగ్ చేయడం వల్ల ఎన్నో లాభాలు కలుగుతాయని వారు అంటున్నారు.

**డయాబెటిస్ అదుపులో..**


రాత్రి పూట భోజనం అనంతరం వాకింగ్ చేయడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. డయాబెటిస్ ఉన్నవారు ఇలా రాత్రి పూట భోజనం అనంతరం వాకింగ్ చేస్తే ఎంతో ఫలితం ఉంటుంది. డయాబెటిస్ ను అదుపులో ఉంచుకోవచ్చుని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో తేలింది. రాత్రి పూట భోజనం చేసిన తరువాత కనీసం 2 నుంచి 5 నిమిషాలు వాకింగ్ చేయాలని, వీలుంటే 10 నుంచి 15 నిమిషాల వరకు వాకింగ్ చేస్తే ఇంకా మంచిదని వారు చెబుతున్నారు. దీని వల్ల మరుసటి రోజు ఉదయం ఫాస్టింగ్ బ్లడ్ షుగర్ లెవల్స్ గణనీయంగా తగ్గుతాయని వారు తెలియజేస్తున్నారు. కాబట్టి డయాబెటిస్ ఉన్నవారు అది అదుపులో ఉండేందుకు, లేని వారు అది రాకుండా ఉండేందుకు రాత్రి డిన్నర్ అనంతరం వాకింగ్ చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.

**జీర్ణ సమస్యలకు..**

రాత్రిపూట భోజనం చేశాక తేలికపాటి వాకింగ్ చేయడం వల్ల జీర్ణ క్రియ మెరుగు పడుతుంది. అజీర్తి ఉన్నవారు రోజూ ఇలా చేస్తే ఎంతగానో ఫలితం ఉంటుంది. ఆహారం సులభంగా జీర్ణమవడమే కాదు, గ్యాస్ మొత్తం పోతుంది. కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది. మలబద్దకం, గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు.

**బరువు తగ్గేందుకు..**

అధిక బరువు తగ్గాలని చూస్తున్నవారు రాత్రి భోజనం చేశాక



వాకింగ్ చేస్తే ఎంతో మంచి ఫలితం ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దీని వల్ల మెటబాలిజం పెరుగుతుంది. క్యాలరీలు ఖర్చవుతాయి. రాత్రి మనం నిద్రపోయినా కూడా శరీరం క్యాలరీలను ఖర్చు చేస్తూనే ఉంటుంది. దీంతో కొవ్వు కరిగి బరువు తగ్గుతారు. బరువు నియంత్రణలో ఉంటుంది., మైండ్ రిలాక్స్ అవుతుంది. మనస్సు ప్రశాంతంగా మారుతుంది. డిప్రెషన్ నుంచి బయట పడవచ్చు. నిద్ర చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి తగ్గుతుంది. ఇలా రాత్రి పూట వాకింగ్ వల్ల అనేక లాభాలు పొందవచ్చు.

# కక్ష రాజకీయాలపైనా కమిషన్!




'సాగునీరు, తాగునీరు అందించే ప్రాజెక్టులు ఆధునిక దేవాలయాలు' అన్నారు మన ప్రథమ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ. ఆయన అంతేవాసులమని చెప్పుకొనే రాష్ట్ర కాంగ్రెస్ నేతల్లో మాత్రం ఆ స్పృహ అడుగంటింది. ప్రస్తుతం రాష్ట్రంలో చక్రం తిప్పుతున్నవారు మరీ దారుణం. తాము ఏ ప్రాజెక్టు కట్టారో, కనీసం కట్టాలనుకుంటున్నారో కూడా వారు చెప్పలేరు. కానీ, ప్రపంచ మన్ననలందుకున్న కాళేశ్వరంపై మాత్రం కక్ష కట్టారు. తెలంగాణ జలభాండాన్ని ధ్వంసం చేస్తున్నారు. ఆ ప్రాజెక్టు కోసం తపస్సు చేసిన అపర భగీరథునిపై అభాండాలు వేయడానికి ఉరుకులాడుతున్నారు. ఆ మేరునగ ధీరుని మీద బురద జల్లడానికి ఎగిరెగిరి ఎల్లెంకల పడుతున్నారు. కాళేశ్వర రూపశిల్పి కీర్తిభానుడి ధగధగలను అరచేతితో అడ్డుకోవాలని ఆరాటపడుతున్నారు. ఎనభై వేల కోట్ల ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి అంటూ అవాకులూ చవాకులూ పేలినవారు ఇప్పుడు నిగ్గుతేలిన నిజాలపై కమిషన్లు వేస్తూ సాధింపులకు పాల్పడుతున్నారు. వేధింపులకు బరితెగిస్తున్నారు. ఔను నిజమే. కమిషన్ వేయాల్సిందే. వేస్తే గీస్తే బనకచర్ల మీద వేయాలి. తెలంగాణ నీటిని ఎక్కడెక్కడికో ఎగరేసుకుపోవాలనే చంద్రబాబు కుట్రలపై వేయాలి. ఆ బాబు తాబేదారుగా తలలూపుతున్న వారి గుట్టురట్టు చేయాలి. గోదారి గంగను ఓట్ల సేద్యానికి పారించాలనుకుంటున్న ప్రధాని నరేంద్ర మోదీ ఎత్తుగడల రంగుతేల్చాలి. సీఎం రేవంత్ రెడ్డి వంటివారు తెలంగాణను మరోసారి జలదోపిడీకి బలిచేసేందుకు ఆడుతున్న నాటకాలను కడిగిపారేయాలంటే ఓ కమిషన్ వేయాల్సిందే. కంట్లో నలుసు పడిందని కనుగుడ్డు పెరికివేస్తామా? ముల్లు దిగిందని కాలునే నరికివేస్తామా? పిల్లర్ కుంగిందని కాళేశ్వరాన్ని పడావుపెట్టి నీటి భరోసాను నీరుగారుస్తున్న నీతిమాలినతనంపై కమిషన్ వేయాలి. కేవలం కేసీఆర్‌పై ప్రతీకారంతో రగిలిపోతూ రాష్ట్ర ప్రయోజనాలకే ముప్పు తెస్తున్న రాజకీయ దిగజారుడుపై కమిషన్ వేయాలి. ప్రభుత్వాలు మారినప్పుడల్లా ప్రాజెక్టులు మారవు. వేల కోట్లు పెట్టి ప్రాజెక్టులు కట్టింది రాజకీయ వికృత క్రీడలో వాటిని పావులుగా వాడుకోవడానికి కాదు. ఈ విజ్ఞత కొరవడటంపై కమిషన్ వేయాలి. కాంగ్రెస్‌లో మహామహులు అంతరించి కమిషన్ 'కన్నప్పలు' మాత్రమే మిగిలారు. రాష్ట్ర మంత్రులే దీనిపై గొంతు విప్పుతున్నారు. ఈ కమీషన్ల రాజ్యంపై ఓ కమిషన్ తప్పకుండా వేయాల్సిందే. గల్లీ నుంచి ఢిల్లీ దాకా చేతులు మారుతున్న సూట్‌కేసుల కమీషన్ కక్కుర్తిని బట్టబయలు చేయాలి. కేసీఆర్ కట్టిన మహా జలనిధికి ఓ చిన్న చిల్లు పడింది. ఆ చిల్లును చిటుక్కున మూసేసి ప్రజలకు నీళ్లు అందిస్తే సరిపోతుంది. కానీ, అలా చేస్తే కేసీఆర్ ప్రాజెక్టు సరైనదే అని ఒప్పుకొన్నట్టవుతుంది. అందుకే ప్రాజెక్టుపై బురద జల్లాలి. దాన్ని ఓ మిషన్‌లా చేపట్టి, నిలబెట్టి, రాష్ట్రానికి అఖండ జలకళను సంతరించిన భగీరథంపై బట్టకాల్చి మీదేయాలి. ఇదీ యావ. ఇందుకు వారు ఎంచుకున్న మార్గం విచారణ కమిషన్. మంచిదే. నిజం వందోసారి చెప్పినా నిజమే. బంగారం మసిగుడ్డలో కట్టినా బంగారమే. రంగు మారదు. హంగు మారదు. ఏ కమిషన్ గీటురాయి మీద గీసి చూసుకున్నా నిగ్గు తేలుతుంది. మరి కాంగ్రెస్ ప్రాజెక్టుల మాటేమిటి? తెలంగాణకు పైసా పనికిరాని, ఏ మాత్రం ప్రయోజనకరంగా ఉండని ఎస్సారెస్పీ వంటి నిరర్థక ప్రాజెక్టులు కట్టిన నిర్వాకం సంగతేమిటి? శ్రీశైలం ఎడమగట్టున నిర్మించిన సపోర్టు డ్యాం ఉపయోగంలోకి రాకుండానే కూలిపోవడంతో వందకోట్లు కృష్ణార్పణం కావడంపై కమిషన్ వేయాలి. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో శవాలతో సహా చిక్కుకుపోయిన భారీ యంత్రాలను బయటపడేసేందుకు కమిషన్లు వేద్దామా? కమిషన్ల మీద కమిషన్లు వేసి కూపీలు లాగుదామా? పొరుగు నీటి దోపిడీకి సంచులు మోసిన 'జీ హుజూర్-జోహుకుం' తందానాల నిగ్గు తేలుద్దామా?

## ఎరుపు, తెలుపు.. రెండింటిలో ఏ రంగు ఉల్లిపాయలను తింటే మంచిది..?



ఉల్లిపాయలు లేకుండా అసలు ఎవరూ వంట చేయరు. వీటిని రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటారు. రోజూ చేసే కూరల్లో ఉల్లిపాయలు కచ్చితంగా ఉండాల్సిందే. కొందరు ఉల్లిపాయలను రోజూ పచ్చిగానే తింటుంటారు. మజ్జిగతో రైతా వంటివి చేస్తే పచ్చి ఉల్లిపాయలను కట్ చేసి వేస్తారు. ఇంకా అనేక విధాలుగా ఉల్లిపాయలను ఉపయోగిస్తారు. అయితే మనకు మార్కెట్‌లో రెండు రకాల ఉల్లిపాయలు లభిస్తాయన్న సంగతి తెలిసిందే. ఒకటి ఎర్ర ఉల్లిపాయలు కాగా రెండు తెల్ల ఉల్లిపాయలు. చాలా మంది రెండు రకాల ఉల్లిపాయలను వాడుతుంటారు. అయితే ఆరోగ్యం విషయానికి వస్తే ఏవి ఎక్కువ పోషకాలను కలిగి ఉంటాయి..? వేటిని వాడితే మనకు మిక్కిలి ప్రయోజనం కలుగుతుంది..? అని చాలా మందికి సందేహాలు ఉంటాయి. దీనికి పోషకాహార నిపుణులు ఏమని సమాధానాలు చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం

**ఎర్ర ఉల్లిపాయలు..**

ఎర్ర ఉల్లిపాయల్లో ఆంథో సయనిన్స్ అధికంగా ఉంటాయి. వీటి వల్లే ఉల్లిపాయలకు ఎరుపు రంగు వస్తుంది. ఆంథోసయనిన్స్ యాంటీ ఆక్సిడెంట్ల జాబితాకు చెందుతాయి. ఇవి బ్లూబెర్రీలు, బ్లాక్ బెర్రీలు, ఎరుపు రంగు క్యాబేజీ, ఎరుపు రంగులో ఉండే ఇతర కూరగాయలు, పండ్లలోనూ ఉంటాయి. ఆంథో సయనిన్స్ గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. గుండెను రక్షిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్ బారి నుంచి రక్షిస్తాయి. కణాలు దెబ్బ తినకుండా చూస్తాయి. దీంతో క్యాన్సర్, గుండె పోటు రాకుండా చూసుకోవచ్చు. ఎరుపు రంగు ఉల్లిపాయలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల గుండెకు ఎక్కువగా మేలు జరుగుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.


**తెల్ల ఉల్లిపాయలు..**

తెలుపు రంగు ఉల్లిపాయల్లో క్వర్సెటిన్ అనే యాంటీ ఆక్సిడెంట్ ఉంటుంది. ఇది యాంటీ ఇన్‌ఫ్లామేటరీ, యాంటీ వైరల్ గుణాలను కలిగి ఉంటుంది. తెల్ల రంగు ఉల్లిపాయలను తినడం వల్ల ఆర్థరైటిస్ నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. కీళ్ల నొప్పులు, వాపులు తగ్గుతాయి. దగ్గు, జలుబు వంటి శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. శరీరం ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. అయితే ఈ రెండు ఉల్లిపాయలు వేటికవే ప్రత్యేకమైనవి. నిర్దిష్టంగా ఒకే రకానికి చెందిన ఉల్లిపాయలను తినాలని చెప్పలేమని పోషకాహార నిపుణులు అంటున్నారు. ఆరోగ్య ప్రయోజనాలను పొందాలంటే రెండు రకాల ఉల్లిపాయలను తినాల్సిందేనని వారు అంటున్నారు. అందుబాటులో ఉన్న రకాన్ని బట్టి తినవచ్చని వారు సూచిస్తున్నారు.

**వేటిని తినాలి..?**

ఉల్లిపాయలను పచ్చిగా తింటే అనేక పోషకాలను పొందవచ్చు. వీటిల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్, గుండె జబ్బులు రాకుండా చూస్తాయి. శరీరంలోని వాపులు, నొప్పులను తగ్గిస్తాయి. ఉల్లిపాయల్లో ఉండే సల్ఫర్ సమ్మేళనాలు కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి ఏ రకం ఉల్లిపాయలు అయినా సరే ఎంతో మేలు చేస్తాయి. వీటిని రోజూ పచ్చిగా తింటుంటే షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. అనేక రకాల బి విటమిన్లు కూడా ఉల్లిపాయల్లో ఉంటాయి. కనుక ఎరుపు లేదా తెలుపు ఎవరికి ఇష్టం వచ్చిన రంగులో ఉన్న ఉల్లిపాయలను అయినా సరే తినవచ్చు. రెండింటి వల్ల కూడా ఆరోగ్య ప్రయోజనాలే కలుగుతాయి.

## కాఫీలు, టీలు అతిగా తాగుతున్నారా?.. ఈ సమస్యలు తప్పవు!



వర్షాకాలం వచ్చేస్తున్నది. చల్లగా చిరుజల్లులు పడుతూ ఉంటే.. వేడివేడిగా కాఫీనో, చాయో తాగాలని మనసు ఉవ్విళ్లూరుతుంటుంది. అప్పటికే ఉదయం సాయంత్రం కాఫీ/టీ తాగే అలవాటు ఎలాగూ ఉంటుంది. ఈ క్రమంలో రోజుకు ఐదారు సార్లయినా ఉష్ణోదకం.. ఉదరంలోకి చేరిపోతుంది. అయితే, ఇలా అతిగా కాఫీలు, టీలు తాగడం ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. తగిన మోతాదులో తీసుకుంటే.. కాఫీలు, టీలతో శరీరానికి మేలే జరుగుతుంది. కానీ, మోతాదు మించితే మాత్రం.. ఆరోగ్యానికి చేటు తెస్తుంది. రోజుకు రెండుసార్లకు మించి తాగితే.. మధుమేహంతోపాటు ఊబకాయం బారినపడే ప్రమాదం కూడా ఉన్నది. టీ, కాఫీల్లో ఉండే సుక్రోజ్.. కాలేయం, కండరాలు, చిన్నపేగులపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఇప్పటికే పలు పరిశోధనలు తేల్చాయి కూడా. ఇక రోజుకు ఐదారు కప్పులు లాగిస్తే.. ఆరోగ్యానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందట. కడుపు ఉబ్బరం, గ్యాస్ ట్రబుల్, నిద్ర సమస్యలు, ఆహారం జీర్ణం కాకపోవడం లాంటి సమస్యలూ తలెత్తుతాయట. శరీరానికి అధిక క్యాలరీలు అంది, శరీరంలో కొలెస్ట్రాల్ పేరుకుపోతుంది. ఫలితంగా బరువు పెరిగే అవకాశం కూడా ఉన్నది. అంతేకాకుండా.. రోజువారీగా శరీరంలోకి వెళ్లే కెఫిన్ స్థాయిలు 300 ఎంపీ మించి ఉండకూడదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. భోజన సమయంలో టీ, కాఫీలు తీసుకోవడం కూడా ఆరోగ్యానికి మంచిది కాదట. తిన్న తర్వాత టీ, కాఫీ తాగితే.. ఆహారం త్వరగా అరుగుతుందని, శరీరంలో పేరుకున్న నూనె కరిగిపోతుందని చాలామంది భావిస్తారు. కానీ, అది అపోహ మాత్రమేనని నిపుణులు చెబుతున్నారు. ఇక పరగడుపున టీ, కాఫీలు తాగడం కూడా మంచి అలవాటు కాదు. అల్పాహారం చేసిన తర్వాతే తాగాలని సలహా ఇస్తున్నారు.

# జగమెరిగిన జల విజయం



'మా తండ్రి మరణిస్తే అంత్యక్రియలు నిర్వహించిన తర్వాత స్నానం చేయడానికి చూస్తే నీళ్లు లేవు. విద్యుత్తు కోత వల్ల మోటార్ పనిచేయడం లేదు. తండ్రి అంత్యక్రియల తర్వాత స్నానం చేయలేని దానికన్నా మించిన దురదృష్టం ఉంటుందా?' ఈ మాటలు వింటే పాపం దురదృష్ట వంతుడని జాలి కలుగుతుంది. ఇలాంటి పరిస్థితి అనుభవించిందెవరో అనామకుడు, సామాన్యుడు కాదు. స్వయంగా ఇప్పటి మన ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి. ఇది ఎవరో పరిఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ పల్లెల పరిస్థితి ఇది. గ్రామంలో తమకున్న పలుకుబడితో విద్యుత్తు అధికారులపై ఒత్తిడి తెచ్చి ఎలాగోలా స్నానం చేశానని ఉమ్మడి రాష్ట్రంలో నిండు సభలో టీడీపీ శాసనసభ్యునిగా స్వయంగా రేవంత్‌రెడ్డి చెప్పిన మాట ఇది. పాడి పంటల మాట అటుంచి తండ్రి అంత్యక్రియల తర్వాత స్నానం చేయడానికి కూడా నీళ్లు లేని దశ నుంచి దేశంలోనే అత్యధికంగా వరిళ పండించి రికార్డు సృష్టించిన స్థితికి తెలంగాణ ఊరకనే చేరుకోలేదు. 2014లో తెలంగాణ వచ్చినప్పుడు పరిస్థితి ఎలా ఉండేది. రైతుల ఆత్మహత్యలు, కరువు, విద్యుత్తు సంక్షోభం. పదేండ్లలో తెలంగాణ రూపు రేఖలు ఊరకనే మారిపోలేదు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అధికారంలో కూర్చున్న కాంగ్రెస్‌కు తెలంగాణలో బీడు భూములు కనిపించలేదు. కనీసం మంచినీళ్లు ఇవ్వాలనే జాలి కలుగలేదు. నల్లగొండ జిల్లాలో జిల్లా ఎస్పీ, కలెక్టర్ 1993-94 ప్రాంతంలో హైదరాబాద్‌కు కారు పంపి మరీ రోజూ మంచినీళ్లు తెప్పించుకునేవారు. నల్లగొండ నీళ్లు తాగితే ఫ్లోరోసిస్ బారిన పడతామనే భయంతో. ఆ మధ్య ఒక మహిళ 'పెండ్లయినా పిల్లలను కనేవాళ్లం కాదు, పిల్లలు పుడితే ఫ్లోరోసిస్ బారిన పడతారనే భయం వల్ల' అని టీవీలో చెప్తుంటే విన్నవాళ్లకు ఒళ్లు జలదరించింది. సమస్య ఎంత తీవ్రంగా ఉండేదో అర్థమైంది. అలాంటి గ్రామాలకు తెలంగాణ ఏర్పడిన తర్వాత సురక్షితమైన మంచి నీళ్లు ఊరకనే రాలేదు. జిల్లాకు చెందిన కాంగ్రెస్ బడా నాయకులు రూ.వేల కోట్ల కాంట్రాక్టులు పొందడంలో విజయం సాధించారు కానీ, ప్రజలకు సురక్షితమైన మంచినీళ్లు ఇవ్వలేక పోయారు. కాంగ్రెస్ చేయలేని పనిని కేసీఆర్ పదేండ్ల పాలన చేసి చూపించింది. గెలుపు కూటములకు కులం, మతం వంటి అనేక అంశాలు పనిచేస్తాయి. కళకళలాడుతున్న చెరువులు, ప్రాజెక్టులు, కోట్ల రూపాయలు పలుకుతున్న తెలంగాణ భూములు, మూడు లక్షలు దాటిన తలసరి ఆదాయం తెలంగాణ ఏర్పడిన తర్వాత జరిగిన అభివృద్ధికి సాక్ష్యంగా నిలిచాయి. ఓటుకు నోటు కేసులో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుపడి జైలుపాలైన తర్వాత రేవంత్ రెడ్డి కక్షగట్టి కమిషన్ వేయడం మినహా తెలంగాణకు మేలు చేయాలని కాదు. కాళేశ్వరంపై తొలుత కమిషన్ వేస్తే- కమిషన్ ఏ ఉద్దేశంతో, ఎందుకు వేశారో తెలుసు కాబట్టి విచారణ జరపకముందే కమిషన్ మీడియా సమావేశంలో తన అభిప్రాయాన్ని ప్రకటించి నవ్వులపాలైంది. ఈ కమిషన్ ముందే ఒక నిర్ణయానికి వచ్చిందని, తమకు ఈ కమిషన్‌పై నమ్మకం లేదని బీఆర్ఎస్ నాయకత్వం ప్రకటించింది. చివరికి కోర్టు సైతం ఈ అభిప్రాయాన్ని అంగీకరించడంతో ప్రభుత్వం పరువూ పోయింది. ఉద్దేశం తెలిసింది. దానితో తిరిగి రిటైర్డ్ జడ్జి జస్టిస్ పినాకి చంద్రఘోష్ నేతృత్వంలో కమిషన్ వేశారు. సమాచార హక్కు చట్టం దుర్వినియోగంపై ఒక కేసు సుప్రీంకోర్టు వరకు వెళ్లింది. మంచి ఉద్దేశంతో పాలనలో పారదర్శకత కోసం సమాచార హక్కు చట్టం తీసుకువచ్చారు. కానీ, ఈ చట్టం పుణ్యమాని అధికారులు పనులు చేసేందుకే భయపడుతున్నారు. పనిచేస్తేనే కదా? సమాచారం ఇవ్వాలి, పనే చేయకపోతే సమాచారం ఇవ్వాల్సిన అవసరమే ఉండదు కదా అని అధికారులు భావించడాన్ని గమనించినట్టు సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ప్రాజెక్టులు కడితేనే కదా? విచారణలు. కాంగ్రెస్ తరహాలో అసలు ప్రాజెక్టులు కట్టకపోతే ఏ విచారణ ఉండదు. గోదావరి జిల్లాల్లో సర్ ఆర్థర్ కాటన్ విగ్రహాలు అనేక గ్రామాల్లో కనిపిస్తాయి. గోదావరి పుష్కరాల్లో చాలామంది ఆయనకు పిండ ప్రదానం కూడా చేస్తారు. విదేశీయుడు, క్రైస్తవుడు అయినా కాటన్‌కు బ్రాహ్మణులు సైతం ఇప్పటికీ అర్ఘ్య ప్రదానం చేస్తారు. గోదావరిపై ధవళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి గోదావరి జిల్లాలను సస్యశామలం చేశారని కాటన్‌ను ఇప్పటికీ గౌరవిస్తారు. రెండు వందల ఏండ్ల కిందట కాటన్ చేసిన మంచిని ఇప్పటికీ జ్ఞాపకం చేసుకుంటారు. అయితే ధవళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై ఆర్థర్ కాటన్ సైతం అవినీతి ఆరోపణలు ఎదుర్కోక తప్పలేదు. నిబంధనలకు విరుద్ధంగా ఎక్కువ ఖర్చుచేశారని, అవకతవకలు జరిగాయని 1857లో బ్రిటిష్ పార్లమెంట్‌లో ధవళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అక్రమాలపై విచారణ జరిగింది.

రెండు వందల ఏండ్ల తర్వాత కూడా ప్రజలు కాటన్‌ను దేవుడిలా కొలుస్తున్నారు. కానీ, ఎవరు ఆరోపణలు చేశారు? ఏం ఆరోపణలు, ఎవరు విచారించారు? విచారణలో ఏం తేల్చారనేది ఎవరూ గుర్తుపెట్టుకోరు, పట్టించుకోరు. ఇప్పుడు రేవంత్ సర్కార్ సైతం తెలంగాణకు ఏమీ చేయలేక విచారణ కమిషన్‌ల పేరుతో అవినీతి బురద అంటించాలని ప్రయత్నిస్తున్నది. తప్పులు వెతకాలనేది ఒక లక్ష్యంగా పెట్టుకుంటే ఇందిరమ్మ ఇండ్లు కాదు కదా? కనీసం మరుగుదొడ్డి (మరుగు దొడ్లు కాదు. మరుగు దొడ్డి మాత్రమే) కూడా నిర్మించలేరు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలి 8 మంది మరణిస్తే కనీసం శవాలను కూడా బయటకు తీయలేని దుస్థితి కాంగ్రెస్ ప్రభుత్వానిది. టన్నెల్ నుంచి శవాలను తీసే సామర్థ్యం లేని ప్రభుత్వం కాళేశ్వరం లాంటి బాహుబలి ప్రాజెక్టును నిర్మిస్తుందా? నాలుగు దశాబ్దాల పాటు జర్నలిస్ట్‌గా చాలామంది నాయకులను దగ్గరినుంచి చూసే అవకాశం లభించింది. తెలంగాణలోని ప్రతి పల్లె గురించి అవగాహన ఉన్న ఏకైక నాయకుడు కేసీఆర్. వారిలో ఇతరులకు నచ్చని గుణాలుండవచ్చు కానీ, తెలంగాణ గురించి అవగాహనలో మరే నాయకుడు దరిదాపుల్లోకి రారు. స్వయంగా చూసి చెప్తున్న మాట. కేసీఆర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల గురించి అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

దానికన్నా ముందే తన ఛాంబర్‌లో కొద్దిమంది జర్నలిస్ట్‌లకు మొత్తం తెలంగాణ స్వరూపాన్ని స్క్రీన్‌పై చూపించి వివరించారు. శ్రీనివాస్ రెడ్డి, దేవులపల్లి అమర్‌తో పాటు ఆ రోజు నేనూ ఉన్నాను. గంధమల్ల ప్రాజెక్టు గురించి కేసీఆర్ చెప్తుంటే అమర్ ఏదో డౌట్ అడిగారు. తుర్కపల్లితో పాటు చుట్టుపక్కల ఏయే గ్రామాలకు ఈ ప్రాజెక్టు ద్వారా సాగునీరు లభిస్తుందో కేసీఆర్ గ్రామాల పేర్లతో చెప్తుంటే ఆశ్చర్యం వేసింది. ఆ గ్రామాల పేర్లు నేను చిన్నప్పుడు విన్నవి. తుర్కపల్లి నేను పుట్టిన ఊరు. పుట్టిన తర్వాత హైదరాబాద్‌కు రావడం వల్ల గ్రామం గురించి తెలియదు కానీ, మా నాన్న నోటి నుంచి ఆ గ్రామాల పేర్లు ఎన్నోసార్లు విన్నాను. అది మా ఊరు అని చెప్పాలనిపించినా, ఊరు గురించి ఏమైనా అడిగితే తెలియదంటే బాగోదని మౌనంగా ఉన్నాను. మరోసారి తెలంగాణ వచ్చిన కొత్తలో నిజామాబాద్‌లో ఒక ప్రాజెక్టు ప్రారంభోత్సవం తర్వాత కేసీఆర్‌తో పాటు హెలికాప్టర్‌లో వస్తుంటే ఒక చోట పచ్చని పొలాలు కనిపించాయి. 'ఇది ఏ ఊరు సార్ పచ్చగా ఉంది. హైదరాబాద్ నుంచి నల్లగొండ వరకు వంద కిలో మీటర్ల వరకు భూములు పడావుపడి ఉంటాయి' అని అడిగితే పచ్చగా ఉన్న ఆ గ్రామాల పేర్లు అప్పటికప్పుడు హెలికాప్టర్‌లోనే చెప్పారు. తెలంగాణ అణువణువు గురించి ఇంతగా అవగాహన ఉన్న మరో నాయకుడు తెలంగాణలో కనిపించరు. గ్రామ రాజకీయాలు మొదలుకొని శాసనసభ్యులు, మంత్రి, పార్లమెంట్ సభ్యులు, కేంద్రమంత్రిగా చేసిన అనుభవం ఉన్నా తెలంగాణ ఏర్పడిన తర్వాత కేసీఆర్ వెంటనే పదవి చేపట్టలేదు. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో అన్ని శాఖల అధికారులతో రోజుల తరబడి సమావేశమై ఒక విద్యార్థిగా వారి వారి శాఖల గురించి అడిగి తెలుసుకున్నారు. నేను సీఎంను అధికారులతో శిక్షణ తీసుకోవడం ఏమిటనే అహానికి పోలేదు.

అదే రేవంత్ విషయానికి వస్తే మంత్రిగా పనిచేసిన అనుభవం లేదు. వ్యవస్థ ఎలా పనిచేస్తుందో తెలుసుకొనే ఆసక్తి లేదు. రియల్ ఎస్టేట్ గురించి నాకు చెప్తారా? నేను రియల్ ఎస్టేట్ నుంచి వచ్చినవాడిని అని సీఎం పదవి చేపట్టిన కొత్తలో రేవంత్‌రెడ్డి చెప్పిన మాట. మిగిలిన విషయాలెలా ఉన్నా తనకు అనుభవం ఉన్న రియల్ ఎస్టేట్ రంగాన్నైనా బాగు చేశాడా? అంటే అదీ లేదు. రియల్ ఎస్టేట్ రంగాన్ని నిండా ముంచేశారు. తమిళనాడులో పార్టీల మధ్య రాజకీయాలు తీవ్రంగా ఉంటాయి. జయలలిత చీరను నిండు సభలో లాగారు. వయో వృద్ధుడు అని కూడా చూడకుండా కరుణానిధిని అర్ధరాత్రి అరెస్టు చేశారు. ప్రతీకార రాజకీయాలకు తమిళనాడు పెట్టింది పేరు. అయితే, రాష్ట్ర ప్రయోజనాల విషయానికి వస్తే అన్ని పార్టీలు ఏకమవుతాయి. తెలంగాణకు అదేం దురదృష్టమో రాష్ట్రానికి మేలు చేసే విషయంలో కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీలు చేతులు కలపడం లేదు. కానీ, రాజకీయ కక్ష సాధింపుల కోసం కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ చేతులు కలిపి పనిచేస్తున్నాయి. 'కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం కూలిపోయింది' అని ఎన్నికల ముందు ప్రచారం చేసిన కాంగ్రెస్ ప్రాజెక్టు మొత్తం కూలిపోతే బాగుండు అని కోరుకుంటుంది. కానీ, తెలంగాణకు మేలుచేసే ప్రాజెక్ట్‌కు మరమ్మతులు చేద్దామనే సోయి లేదు. విచారణ పేరుతో బురద జల్లాలనేది కాంగ్రెస్ ఎత్తుగడ. కానీ, పదేండ్ల కిందట తెలంగాణ ఎలా ఉండేది? తెలంగాణ ఏర్పడిన తర్వాత ఇరిగేషన్ రంగంలో ఏం అభివృద్ధి జరిగిందని ప్రజల్లో చర్చ జరిగేందుకు ఈ విచారణ-నోటీసులు ఉపయోగ పడుతున్నాయి. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులను విచారణ పేరుతో వేధించవచ్చని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తుందేమో కానీ కరువు కాటకాలతో విలవిలలాడిన తెలంగాణ సస్యశామలంగా ఎలా మారిందనే చర్చ జరగడానికి ఈ విచారణ దోహదం చేస్తున్నది.జగమెరిగిన జల విజయం 'మా తండ్రి మరణిస్తే అంత్యక్రియలు నిర్వహించిన తర్వాత స్నానం చేయడానికి చూస్తే నీళ్లు లేవు. విద్యుత్తు కోత వల్ల మోటార్ పనిచేయడం లేదు. తండ్రి అంత్యక్రియల తర్వాత స్నానం చేయలేని దానికన్నా మించిన దురదృష్టం ఉంటుందా?' ఈ మాటలు వింటే పాపం దురదృష్ట వంతుడని జాలి కలుగుతుంది.

# ఏదీ.. రాజీవ్ యువ వికాసం?




'ఇగురం గల్ల పనోడు పందిరేస్తే కుక్క తోక తగిలి కూలిపోయిందట..' రేవంత్ సర్కార్ పని గూడ అచ్చం గట్లనే ఉన్నది. 'మంచి తరుణం మించిన దొరకదు. ఇదే మహదవకాశం. దరఖాస్తు చేసుకోండి. డబ్బులు తీసుకోండి' అన్నట్టుగా బాకాలూది మరీ ప్రచారంచేసిన 'రాజీవ్ యువ వికాసం' పథకం కాంగ్రెస్ ఇచ్చిన అన్ని హామీల వలె విజయవంతంగా చెత్త బుట్టలోకి చేరిపోయింది. యువ వికాసందరఖాస్తులను హోల్డ్‌లో పెట్టాలని రేవంత్ సర్కార్ కలెక్టర్లకు మౌఖిక ఆదేశాలు జారీ చేయడమే అందుకు తాజా ఉదాహరణ. పాడి పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్ల పెంపకం యూనిట్లను పొందినవారు వాటిని తిరిగి అమ్ముకునే అవకాశం ఉన్నదని, అసలు సిసలైన లబ్ధిదారులను ఎంపిక చేయడానికి ఈ యూనిట్లపై పునరాలోచన చేయాలని ప్రభుత్వం సూచించింది. రాజీవ్ యువ వికాసం అమలుపై మళ్లీ విధివిధానాలను రూపొందిస్తామని, అప్పటివరకు ఎవరికీ ఎలాంటి యూనిట్లు కేటాయించవద్దని పేర్కొన్నది. అంటే 'మేం పథకాన్ని అమలు చేయడానికి సిద్ధంగానే ఉన్నాం కానీ, తెలంగాణ ప్రజలే దొంగలు' అన్నట్టుంది ఈ పార్టీ వైఖరి. కానీ, వాస్తవానికి అసలు విషయం ఏమంటే రేవంత్ వచ్చాక ప్రభుత్వ ఖజానా ఖాళీ అయింది. ఆదాయం పడిపోయింది. పథకం అమలుకు పైసల్లేవు. కనీసం దాన్ని ప్రారంభించే పరిస్థితి కూడా లేదు. అందుకే రేవంత్ సర్కార్ తెలంగాణ ప్రజలను.. కాదు కాదు, యువతను దొంగల కింద లెక్కగట్టింది. సాధారణంగా ఏ పథకం రూపొందించినా.. ఎవరికి లబ్ధి చేకూర్చడం కోసం ఆ పథకాన్ని ప్రారంభిస్తున్నారు? అనర్హులు పథకాన్ని దుర్వినియోగం చేయకుండా ఎలాంటి నిబంధనలు పెట్టాలి? పథక అమలుకు నిధుల సమీకరణ ఎట్లా?.. ఇవన్నీ ఆలోచించుకున్న తర్వాతనే పథకాన్ని ప్రకటిస్తారు. కానీ, రేవంత్ సర్కార్ మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నది. సోనియా గాంధీ కుటుంబానికి తాను వీర విధేయుడినని ప్రకటించుకునేందుకు 'రాజీవ్ యువ వికాసం' పేరుతో ముందుగా అట్టహాసంగా ఆ పథకాన్ని ప్రకటించేశారు. రూ.50,000, రూ.1,00,000, రూ.3,00,000, రూ.4,00,000.. ఇలా 4 స్లాబ్‌లు పెట్టి ఎంత మంది దరఖాస్తు పెట్టుకుంటే అంతమందికి పథక ఫలాలు అందుతాయని మం త్రులు గొప్పగా చెప్పారు. తెలంగాణ అవతరణ దినోత్సవం జూన్ 2 నుంచే లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తామని సర్కార్ గప్పాలు కొట్టింది. తీరా అమలుకు వచ్చేసరికి, అర్జీదారులు పెట్టుకున్న దరఖాస్తులను చూసే రేవంత్ సర్కారు బెంబేలెత్తిపోయింది. 16.23 లక్షల మంది యువత ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడంతో రాష్ట్ర ప్రభుత్వం ఉక్కిరిబిక్కిరైంది. మొదట రూ.50 వేల లోపు యూనిట్ల వాళ్లకే చెక్కులు అందజేస్తామని ఓ మంత్రి ప్రకటించారు. ఆ ప్రకటనపై విమర్శలు వెల్లువెత్తడంతో లేదు, లేదు.. జూన్ 2న పథకాన్ని ప్రారంభించి అక్టోబర్ కల్లా విడుతల వారీగా చెక్కులిస్తామని మరో మంత్రి ఆయన ప్రకటనను కప్పిపుచ్చారు. గత జూన్ 2 నాటికి చెక్కులు అందించాల్సిన లబ్ధిదారుల జాబితా కూడా సిద్ధమైంది. ఎల్లుండి పథకం ప్రారంభం అనగా.. ఎమ్మెల్యేల సిఫారసులతో అనర్హులు కూడా లబ్ధిదారుల జా బితాలో చేరినట్టు ప్రభుత్వానికి తెలిసిందట. దీంతో వెనక్కి తగ్గింది. 'ఈ పథకం అమలు విధానంపై పునరాలోచన చేస్తాం' అని రాష్ట్ర క్యాబినెట్ తెలంగాణ యువతపై ఓ పిడుగును పడేసింది. తమ పార్టీ ఎమ్మెల్యేలు అవినీతికి పాల్పడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం చెప్పకనే చెప్పింది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలను రెచ్చగొట్టి ధర్నాలు చేయించిన కాంగ్రెస్, తాను అధికారంలోకి వచ్చి 18 నెలలైనా ఒక్క నోటిఫికేషన్ కూడా విడుదల చేయలేదు. కాంగ్రెస్ చేస్తున్న మోసపూరిత ప్రకటనలను ప్రజలు, నిరుద్యోగులు గమనిస్తూనే ఉన్నారు. ఎంతో ఆర్భాటంతో ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ఊసే లేదు. ఉద్యోగాల కల్పన అటుంచితే కనీసం స్వయం ఉపాధికి కార్పొరేషన్ రుణాలు తీసుకుందామన్నా యువతను మోసగాళ్లుగా చిత్రించి కాంగ్రెస్ ఆ పథకాన్ని కూడా ఆపేయడం ఆక్షేపణీయం. ఎంతో తెలివితో ఆలోచించే తెలంగాణ యువత ఇప్పటికైనా కాంగ్రెస్ కపట నాటకాలను గుర్తించాలి. 'ఒడ్డెక్కే దాన్క ఓడ మల్లన్న ఒడ్డు దాటినాక బోడ మల్లన్న' అనే రీతిలో వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పార్టీకి సరైన సమయంలో, సరైన రీతిలో బుద్ధి చెప్పాలి.

# అంటుకట్టు సాంకేతికతతో.. కూరగాయల అధిక దిగుబడి

హైదరాబాద్: అంటుకట్టు సాంకేతికతతో కూరగాయల అధిక దిగుబడి సాధించవచ్చని ఇక్రిశాట్ శాస్త్రవేత్తల అధ్యయనంలో తేలింది. (%ఎవస్త్రమ్ఖుఎశ్రీవ స్త్రత్ఖుట్అఅస్త్ర ˉవఎష్ట్రఅశీశ్రీశీస్త్రం%) అధిక దిగుబడినిచ్చే వంగడాన్ని సహజమైన వెంటిలేటెడ్ పాలీహౌస్ (ఎన్‌వీపీహెచ్) సాగుతో అంటుకట్టడం వల్ల ఉత్పాదకత పెరుగడంతోపాటు ఆదాయాన్ని పెంచుకోవచ్చని నిరూపితమైంది. ఫ్రాంటియర్స్ ఇన్ అగ్రోనమీలో ఈ పరిశోధన కథనాన్ని ప్రచురించారు. పాలీహౌస్ వాతావరణ పరిస్థితులలో పెరిగిన అంటుకట్టిన టమోటా మొక్కలపై (సోలనమ్ టోర్వమ్ రూట్‌స్టాక్‌పై సియోన్) దృష్టి సారించారు. బహిరంగ క్షేత్రాల్లో అంటుకట్టని మొక్కలతో వాటిని పోల్చారు. దీంతో ఎన్‌వీపీహెచ్ పద్ధతితో అంటుకట్టిన టమోటాలు 63.8 శాతం ఎక్కువ దిగుబడి వచ్చింది. అలాగే 3 నుంచి 5 వరకు అదనపు పంటలు ఇచ్చింది. కాగా, వంకాయ, మిరపకాయ, దోసకాయ, పుచ్చకాయలు వంటి ఇతర కూరగాయలు, పండ్ల మొక్కలపై కూడా ఈ సాంకేతికతతో ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు పరిశోధనలు చేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యాలతో కలిసి రైతులకు శిక్షణ ఇస్తున్నారు. అధిక దిగుబడులతో రైతుల జీవితాలు మారడంతోపాటు పోషకాహారం, జీవనోపాధి, ఆహార స్థిరత్వాన్ని మెరుగుపరుస్తుందని ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు ఆశిస్తున్నారు.. ఈ విధానం ద్వారా దిగుబడితోపాటు లాభాలను పెంచడమే కాకుండా, వ్యవస్థ స్థితిస్థాపకతకు ఉపయోగపడుతుందని తమ పరిశోధనలో తేలిందని చెప్పారు. వాతావరణ వైవిధ్యాన్ని ఎదుర్కొంటున్న ప్రాంతాలలోనూ కూరగాయల పెంపకంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి అంటుకట్టు పద్ధతి ఎలా సహాయపడుతుందో తమ అధ్యయనం స్పష్టం చేసిందని ఇక్రిశాట్ రెసిలెంట్ ఫార్మ్ అండ్ ఫుడ్ సిస్టమ్స్, తాత్కాలిక డైరెక్టర్ డాక్టర్ రమేష్ సింగ్ తెలిపారు. ప్రారంభంలో టమోటాలపై దృష్టి సారించినప్పటికీ, అభివృద్ధి చేసిన అంటుకట్టు పద్ధతిని వంకాయ, మిరప, దోసకాయ, పొట్లకాయ, పుచ్చకాయలతో సహా విస్తృత శ్రేణి కూరగాయల పంటలకు అన్వయించవచ్చని ఈ వినూత్న పరిశోధనకు కారణమైన ఇక్రిశాట్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రోహన్ ఖోపడే వివరించారు. మరోవైపు విభిన్న వ్యవసాయ



వ్యవస్థలలో ఉత్పాదకతను పెంచే సామర్థ్యాన్ని ఈ సాంకేతికత అన్వయిస్తుందని ఇక్రిశాట్ వ్యవసాయ రంగంలో ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ గజనన్ సావర్గాంకర్ తెలిపారు. ప్రభుత్వ సహకారంతో చేపట్టిన ఈ ప్రాజెక్ట్ రైతులకు గణనీయమైన ప్రయోజనాలు అందించిందని, కూరగాయల ఉత్పాదకత 30 శాతం నుంచి 150 శాతం వరకు పెరిగిందని వివరించారు

# నిర్జలీకరణ సమస్యతో ఇబ్బంది పడుతున్నారా..
# వెంటనే ఈ అలవాట్లకు గుడ్ బై చెప్పండి..







చాలా సార్లు మనం తినే ఆహారం పట్ల శ్రద్ధ చూపము. దీనివల్ల శరీరం నిర్జలీకరణ సమస్య బారిన పడుతుంది. ఈ సమయంలో తలతిరుగడం, బలహీనత వంటి సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. ఇది ఎక్కువగా శరీరంలో నీటి కొరత ఏర్పడినప్పుడు జరుగుతుంది. కనుక శరీరంలో నిర్జలీకరణ సమస్య రాకుండా ఉండటానికి పొరపాటున కూడా కొన్ని రకాల ఆహార పదార్థాలను తినొద్దు. ఎందకంటే కొన్నిరకాల ఆహార పదార్థాలను ఎందుకు తినొద్దో తెలుసుకుందాం. వేసవి కాలంలో మాత్రమే కాదు ఒకొక్కసారి వివిధ కారణాల వలన శరీరంలో నీటి లోపం ఏర్పడడం సర్వసాధారణం. వేసవిలో చెమట ద్వారా శరీరం నుంచి నీరు బయటకు విసర్జింపబడుతుందని సీనియర్ వైద్యుడు డాక్టర్ కమల్‌జిత్ సింగ్ కైంత్ అన్నారు. శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడానికి తగినంత నీరు అవసరం. అయితే శరీరంలో నీటి కొరత ఏర్పడినప్పుడు నిర్జలీకరణ ప్రమాదం పెరుగుతుంది. అయితే శరీరంలో నీటి లోపం కలిగించే కొన్ని ఆహార పదార్థాలు ఉన్నాయని మీకు తెలుసా? వీటిని వేసవి కాలంలో మాత్రమే కాదు.. ఏ కాలంలోనైనా సరే ఈ ఆహార పదార్థాలను అధిక మొత్తంలో తిన్నా.. తాగినా అనేక ఇబ్బందులను ఎదుర్కొనాల్సి ఉంటుంది. వేసవి కాలంలో మాత్రమే కాదు ఒకొక్కసారి వివిధ కారణాల వలన శరీరంలో నీటి లోపం ఏర్పడడం సర్వసాధారణం. వేసవిలో చెమట ద్వారా శరీరం నుంచి నీరు బయటకు విసర్జింపబడుతుందని సీనియర్ వైద్యుడు డాక్టర్ కమల్‌జిత్ సింగ్ కైంత్ అన్నారు. శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడానికి తగినంత నీరు అవసరం. అయితే శరీరంలో నీటి కొరత ఏర్పడినప్పుడు నిర్జలీకరణ ప్రమాదం పెరుగుతుంది. అయితే శరీరంలో నీటి లోపం కలిగించే కొన్ని ఆహార పదార్థాలు ఉన్నాయని మీకు తెలుసా? వీటిని వేసవి కాలంలో మాత్రమే కాదు.. ఏ కాలంలోనైనా సరే ఈ ఆహార పదార్థాలను అధిక మొత్తంలో తిన్నా.. తాగినా అనేక ఇబ్బందులను ఎదుర్కొనాల్సి ఉంటుంది.

వేసవిలో కారంగా ఉండే ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి. ఎందుకంటే వాటిలో అదనపు నూనె ఉండటం వల్ల పదే పదే దాహం వేస్తుంది . కాప్సైసిన్ కూడా కారంలో ఉండే పదార్థాలలో ఉంటుంది. ఇది ఆరోగ్యానికి హానికరం. ఇది మీకు డీహైడ్రేషన్‌కు కారణమవుతుంది. వేసవిలో కారంగా ఉండే ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి. ఎందుకంటే వాటిలో అదనపు నూనె ఉండటం వల్ల పదే పదే దాహం వేస్తుంది . కాప్సైసిన్ కూడా కారంలో ఉండే పదార్థాలలో ఉంటుంది. ఇది ఆరోగ్యానికి హానికరం. ఇది మీకు డీహైడ్రేషన్‌కు కారణమవుతుంది.

వాస్తవానికి డ్రై ఫ్రూట్స్ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరం. అయినప్పటికీ వేసవిలో లేదా ఇతర సమయాల్లో కూడా అధిక మొత్తంలో తీసుకోవద్దు. ఎందుకంటే వీటి స్వభావంచాలా వేడిగా ఉంటుంది, దీని కారణంగా శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది . శరీరంలో నీటి కొరత ఏర్పడుతుంది. వాస్తవానికి డ్రై ఫ్రూట్స్ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరం. అయినప్పటికీ వేసవిలో లేదా ఇతర సమయాల్లో కూడా అధిక మొత్తంలో తీసుకోవద్దు. ఎందుకంటే వీటి స్వభావంచాలా వేడిగా ఉంటుంది, దీని కారణంగా శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది . శరీరంలో నీటి కొరత ఏర్పడుతుంది.

చాలా మంది కాఫీని ఇష్టపడతారు ఎందుకంటే ఇది అలసట ,బద్ధకాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. తక్షణ శక్తిని ఇస్తుంది. అయితే ఈ కాఫీని ఎక్కువగా తాగడం వలన శరీరంలో నిర్జలీకరణం ఏర్పడుతుంది. శరీర ఉష్ణోగ్రత కూడా పెరుగుతుంది. అజీర్ణ సమస్యకు కూడా కారణమవుతుంది. చాలా మంది కాఫీని ఇష్టపడతారు ఎందుకంటే ఇది అలసట ,బద్ధకాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. తక్షణ శక్తిని ఇస్తుంది. అయితే ఈ కాఫీని ఎక్కువగా తాగడం వలన శరీరంలో నిర్జలీకరణం ఏర్పడుతుంది. శరీర ఉష్ణోగ్రత కూడా పెరుగుతుంది. అజీర్ణ సమస్యకు కూడా కారణమవుతుంది.

కొంత మంది దాహార్తిని తీర్చుకునేందుకు వేసవి కాలంలో అధిక మొత్తంలో శీతల పానీయాలు తీసుకుంటారు ఎందుకంటే ఈ శీతల పానీయాలు శరీరాన్ని చల్లబరుస్తాయి. అయితే వాటిలో చాలా చక్కెర ఉంటుంది. అందువలన ఈ శీతల పానీయాలను ఎంత తాగినా దాహం కలుగుతూనే ఉంటుంది. అంతేకాదు వీటిని తాగడం వలన శరీరంలో నీటి కొరత ఏర్పడుతుంది. కొంత మంది దాహార్తిని తీర్చుకునేందుకు వేసవి కాలంలో అధిక మొత్తంలో శీతల పానీయాలు తీసుకుంటారు ఎందుకంటే ఈ శీతల పానీయాలు శరీరాన్ని చల్లబరుస్తాయి. అయితే వాటిలో చాలా చక్కెర ఉంటుంది. అందువలన ఈ శీతల పానీయాలను ఎంత తాగినా దాహం కలుగుతూనే ఉంటుంది. అంతేకాదు వీటిని తాగడం వలన శరీరంలో నీటి కొరత ఏర్పడుతుంది.

బర్గర్లు, సమోసాలు , ఫ్రెంచ్ ఫ్రైస్ వంటి వేయించిన ఆహారాలు వేసవిలో తినకూడదు. ఎందుకంటే ఇవి నూనె అధికంగా ఉండే ఆహారాలు. అంతేకాదు వీటిల్లో అధిక ఉప్పు కంటెంట్ కలిగి ఉంటుంది. దీని కారణంగా బర్గర్లు, సమోసాలు , ఫ్రెంచ్ ఫ్రైస్ వంటి ఆహార పదార్దాలను తినడం వలన నిర్జలీకరణ సమస్యను పెంచుతాయి. బర్గర్లు, సమోసాలు , ఫ్రెంచ్ ఫ్రైస్ వంటి వేయించిన ఆహారాలు వేసవిలో తినకూడదు. ఎందుకంటే ఇవి నూనె అధికంగా ఉండే ఆహారాలు. అంతేకాదు వీటిల్లో అధిక ఉప్పు కంటెంట్ కలిగి ఉంటుంది. దీని కారణంగా బర్గర్లు, సమోసాలు , ఫ్రెంచ్ ఫ్రైస్ వంటి ఆహార పదార్దాలను తినడం వలన నిర్జలీకరణ సమస్యను పెంచుతాయి.

## ఈ తప్పులు చేస్తున్నారా..? అయితే, మీ ఎముకలు గుల్లయినట్లే.. ఇక మున్ముందు కష్టమే..

ఎముకలను జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం.. ఎముకలు బలహీనంగా ఉన్నప్పుడు, అనేక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. చిన్న చిన్న అలవాట్లు మీ ఎముకలను బలహీనంగా మారుస్తాయి.. దీంతోపాటు పలు సమస్యలు కూడా వస్తాయి.. అటువంటి పరిస్థితిలో, ఎముకలు బలహీనంగా మారితే ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయి..? మీ ఎముకలను ఎలా బలంగా ఉంచుకోవాలి..? అనే విషయాలను తెలుసుకోండి.. ఎముకలు మన శరీరానికి ముఖ్యమైన ఆధారము.. దృఢంగా ఉండే ఎముకలు శరీరానికి నిర్మాణం, మద్దతు, చలనశీలతను అందిస్తాయి.. శరీరంలోని ఇతర అవయవాలను రక్షిస్తాయి.. అందుకే మన ఆరోగ్యానికి నిజమైన ఆధారం మన ఎముకలే. బలమైన ఎముకలు మనల్ని ఎక్కువ కాలం చురుగ్గా ఆరోగ్యంగా ఉంచుతాయి.. కానీ నేటి బిజీ జీవితం, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, తప్పుడు అలవాట్ల కారణంగా, ఎముకలు మరింత బలహీనంగా మారుతున్నాయి. అది పెరిగే వరకు మనం సమస్యను విస్మరిస్తాము. అటువంటి పరిస్థితిలో, ఎముక బలహీనతను గుర్తించడం %-% తప్పులను నివారించడం చాలా ముఖ్యం.. ఎముకలు బలహీనపడటానికి గల కారణాలు ఏమిటి..? దాని లక్షణాలు ఏమిటి..? నిపుణులు ఏం చెబుతున్నారు.. ఈ వివరాలను తెలుసుకుందాం. ఎముకలు బలహీనపడటానికి అనేక కారణాలు ఉండవచ్చంటున్నారు ఆరోగ్య నిపుణులు..

### ఎముకలు బలహీనంగా మారడానికి కారణాలేమిటి?

సర్వోదయ ఆసుపత్రిలోని ఆర్థోపెడిక్ విభాగానికి చెందిన డాక్టర్ ఆంచల్ ఉప్పల్ మాట్లాడుతూ.. చాలా మందికి ఆరోగ్యం.. ఇతర అంశాల గురించి తెలుసు.. కానీ ఎముకల గురించి అంతగా పట్టించుకోరు.. చిన్న చిన్న తప్పుల వల్ల ఎముకలు బలహీనపడటం ప్రారంభిస్తాయి. ఎముకలు, కీళ్లలో నిరంతరం నొప్పి ఉంటే, అది అనేక సమస్యలకు సంకేతం కావచ్చు. కాల్షియం విటమిన్ డి లోపం ఎముకలను బలోపేతం చేయడానికి ముఖ్యమైన పోషకాలు కాల్షియం, విటమిన్ డి. మీ ఆహారంలో పాలు, పెరుగు, జున్ను, ఆకుపచ్చ కూరగాయలు, బాదం వంటి ఆహారాలు లేకపోతే, మీ ఎముకలు క్రమంగా బలహీనపడటం ప్రారంభిస్తాయి. సూర్యరశ్మి లేకపోవడం వల్ల విటమిన్ డి లోపం సంభవిస్తుంది. దీని కారణంగా శరీరం కాల్షియంను సరిగ్గా గ్రహించలేకపోతుంది. జంక్ ఫుడ్ కూల్ డ్రింక్స్ ఎక్కువగా తీసుకోవడం ఈ రోజుల్లో పిల్లలు, పెద్దలలో జంక్ ఫుడ్ పట్ల క్రేజ్ బాగా పెరిగింది. శీతల పానీయాలలో ఫాస్పోరిక్ ఆమ్లం ఉంటుంది. ఇది శరీరంలో కాల్షియం లోపానికి కారణమవుతుంది. దీనితో పాటు, అధిక ఉప్పు, ప్రాసెస్ చేసిన ఆహారం కూడా ఎముకలకు శత్రువులుగా మారుతాయి. శారీరక శ్రమ లేకపోవడం ఢిల్లీలోని ఆర్ఎంఎల్ హాస్పిటల్‌లోని మెడిసిన్ విభాగానికి చెందిన డాక్టర్ పులీన్ కుమార్ వివరిస్తూ.. రోజంతా కూర్చునే లేదా చాలా తక్కువగా కదిలే వ్యక్తుల ఎముకలు ప్రభావితమవుతాయి. వ్యాయామం చేయడం లేదా నడవడం ద్వారా ఎముకలు బలంగా మారుతాయి. ముఖ్యంగా వెయిట్ లిఫ్టింగ్ వ్యాయామాలు ఎముకలను బలోపేతం చేయడంలో సహాయపడతాయి. సోమరి జీవితాన్ని గడిపే వ్యక్తులకు ఆస్టియోపోరోసిస్ (ఎముకలు బలహీనపడటం) ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ధూమపానం మద్యపాన వ్యసనం ధూమపానం మద్యం సేవించడం ఊపిరితిత్తులు, కాలేయానికి మాత్రమే కాకుండా, ఎముకలకు కూడా ప్రమాదకరం. ధూమపానం ఎముక కణాలను బలహీనపరుస్తుంది. ఎముక సాంద్రతను తగ్గిస్తుంది. మరోవైపు,



మద్యం శరీరంలోని పోషకాల శోషణను ప్రభావితం చేస్తుంది. వయస్సు హార్మోన్లలో మార్పులు స్త్రీలలో రుతువిరతి తర్వాత ఎముక బలహీనత ఒక సాధారణ సమస్య. వయస్సు పెరిగే కొద్దీ శరీరంలో హార్మోన్ల మార్పులు సంభవిస్తాయి. దీని వలన ఎముకల సాంద్రత తగ్గుతుంది. పురుషులలో కూడా, వయస్సు పెరిగే కొద్దీ ఎముకలు బలహీనపడటం ప్రారంభమవుతుంది. ఎముకలు బలహీనపడటం లక్షణాలు ఏమిటి? ఎటువంటి కారణం లేకుండా కీళ్లలో నొప్పి, వీపు లేదా నడుములో నిరంతరం నొప్పి, ఎత్తు క్రమంగా తగ్గడం, చిన్న గాయాలలో కూడా ఎముకలు విరగడం, త్వరగా అలసిపోయినట్లు అనిపించడం, శరీరం వంగిపోయినట్లు అనిపించడం వంటివి ఉంటాయని డాక్టర్ ఆంచల్ ఉప్పల్ తెలిపారు.. ఎముకలను బలోపేతం చేయడానికి మార్గాలు ప్రతిరోజూ కనీసం 15-20 నిమిషాలు ఎండలో కూర్చోండి. కాల్షియం విటమిన్ డి అధికంగా ఉండే ఆహారాన్ని తినండి రోజులో కొద్దిసేపు నడవండి లేదా తేలికపాటి వ్యాయామం చేయండి. ధూమపానం మద్యం నుండి దూరంగా ఉండండి మీ వైద్యుడు సూచించిన విధంగా ఎముక సాంద్రత పరీక్షలను క్రమానుగతంగా చేయించుకోండి.

## నల్లగా ఉన్నాయని తీసిపారేయకండి..
## సర్వరోగ నివారిణి.. లాభాలు తెలిస్తే అస్సలు వదిలిపెట్టరు..



ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పిప్పళ్లను సూపర్ ఫుడ్‌గా పేర్కొంటారు.. ఆయుర్వేదంలో పిప్పళ్లను అనేక రోగాలకు దివ్యౌషధంగా ఉపయోగిస్తుంటారు. అస్తమా, బ్రోన్కైటిస్, శ్వాసకోశ సమస్యలతో బాధపడేవారిపై పిప్పలి అద్భుతమైన ప్రభావాన్ని చూపుతుంది. ఇది కఫం, శ్లేష్మాన్ని తొలగించడంలో సహాయపడుతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. వంటగదిలో మన ఆరోగ్యానికి సంబంధించిన అనేక ఔషధ సుగంధ ద్రవ్యాలు దాగి ఉన్నాయి.. అలాంటి ఒక ఔషధ నిధి పిప్పలి (పిప్పళు ్ల).. ఇది ఎన్నో ఆరోగ్య సమస్యలను నివారించడంలో ప్రయోజనకరంగా ఉండే అద్భుతమైన ఆయుర్వేద ఔషధం అని నిపుణులు చెబుతున్నారు. పిప్పలి.. దీన్ని మనం తెలుగులో పిప్పళ్లు అని కూడా పిలుస్తాం.. ఇంకా పిప్పళ్లని ఆంగ్లంలో లాంగ్ పెప్పర్ అంటారు.. ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పిప్పళ్లను సూపర్ ఫుడ్‌గా పేర్కొంటారు.. ఆయుర్వేదంలో పిప్పళ్లను అనేక రోగాలకు దివ్యౌషధంగా ఉపయోగిస్తుంటారు. అస్తమా, బ్రోన్కైటిస్, శ్వాసకోశ సమస్యలతో బాధపడేవారిపై పిప్పలి అద్భుతమైన ప్రభావాన్ని చూపుతుంది. ఇది కఫం, శ్లేష్మాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. దీనికి శోథ నిరోధక లక్షణాలు ఉన్నందున, ఇది నొప్పి నివారిణిగా పనిచేస్తుంది.. కీళ్ల నొప్పులు, వాపులను తగ్గించడంలో సహాయపడుతుంది. పిప్పళ్లను చరక సంహితలో ఒక ముఖ్యమైన ఔషధంగా వర్ణించారు.. దీనిని అనేక వ్యాధులలో ఉపయోగిస్తారు.

### పిప్పలి ప్రయోజనాలు

పిప్పళ్లు దగ్గు, శ్వాసకోశ వ్యాధులు, జీర్ణ సంబంధిత సమస్యలకు ముఖ్యంగా ప్రయోజనకరంగా ఉంటాయి.. సుశ్రుత సంహితలో, దీనిని దహన్ ఉపకర్ణ అని పిలుస్తారు.. అంటే చర్మ సంబంధిత సమస్యలను తగ్గించడంలో సహాయపడే ఔషధం. వాస్తవానికి, ఇది రక్తాన్ని శుభ్రపరుస్తుంది.. మొటిమలు, మొటిమలు, దురద వంటి సమస్యలను తొలగిస్తుంది.

### సుగంధ ద్రవ్యంగా ఉపయోగిస్తారు

ఆయుర్వేదం ప్రకారం.. పిప్పళ్లు.. పైపెరేసి కుటుంబానికి చెందిన పుష్పించే తీగ, దీని పండ్ల కోసం పెంచుతారు. దీనిని సాధారణంగా ఎండబెట్టి సుగంధ ద్రవ్యంగా ఉపయోగిస్తారు. పొడవాటి మిరియాలు దాని దగ్గరి బంధువు పైపర్ నిగ్రమ్ కంటే రుచిగా ఉంటాయి.. కానీ తియ్యగా.. తక్కువ ఘాటుగా ఉంటాయి.. ఇది మనకు నలుపు, ఆకుపచ్చ, తెలుపు మిరియాలను ఇస్తుంది. ఇది జీవక్రియను పెంచడానికి సహాయపడుతుంది.. దాని శోథ నిరోధక లక్షణాల కారణంగా మంటను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది.

### గర్భిణీ స్త్రీలు దీనిని నివారించాలి..

దీనిని రోగనిరోధక శక్తిని పెంచేది అని కూడా అంటారు. ఇది జీర్ణవ్యవస్థ, శ్వాసకోశ వ్యవస్థను నియంత్రణలో ఉంచుతుంది. దీని స్వభావం వేడిగా ఉంటుంది.. అందుకే గర్భిణీ స్త్రీలు దీనిని నివారించాలని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు.. ఆయుర్వేదం ప్రకారం, పిప్పలి ఉబ్బసం, బ్రోన్కైటిస్, శ్వాసకోశ సమస్యలతో బాధపడేవారిపై విపరీతమైన ప్రభావాన్ని చూపుతుంది. ఇది కఫం శ్లేష్మం తొలగించడంలో సహాయపడుతుంది.

### ఎలా తినాలి?

పిప్పలి జీవక్రియను వేగవంతం చేస్తుంది. ఇది మూత్రపిండాల ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకుంటుంది.. మూత్ర వ్యాధులను కూడా నయం చేస్తుంది. సాధారణంగా, దీనిని చాలా వంటకాల్లో ఉపయోగిస్తారు. 1/4 నుంచి 1/2 టీస్పూన్ తేనె లేదా వేడి నీటితో తీసుకోవడం ప్రయోజనకరంగా ఉంటుంది.. అయితే.. దగ్గు జలుబు సమయంలో మింగడంలో ఇబ్బంది ఉంటే, నీటిలో వేసి మరిగించి త్రాగడం కూడా ప్రయోజనకరంగా ఉంటుందని చెబుతారు. ఇది కూడా సాధ్యం కాకపోతే, వైద్యుడి సలహా మేరకు, మీరు దానిని క్యాప్సూల్ టాబ్లెట్ రూపంలో ఉపయోగించవచ్చు.

## మీరు సూపరండి బాబూ.. 40 ఏళ్ల డాక్టర్.. 20 ఏళ్ల కుర్రాడిలా మారిపోయారు.. ఎలానో తెలుసా..



40 ఏళ్ల డాక్టర్.. 20 ఏళ్ల కుర్రాడిలా మారిపోయారు. లండన్ చెందిన ఆ డాక్టర్ మూడు కీలక సప్లిమెంట్ల సీక్రెట్‌ను రివీల్ చేసి హాట్‌టాపిక్ అయ్యారు. ఇంతకీ.. ఎవరా డాక్టర్?... కుర్రాడిలా మారిపోయేలా చేసిన ఆ మూడు కీలక సప్లిమెంట్లు ఏంటి?... డాక్టర్ ఏం చెప్పారు.. ఈ వివరాలను ఈ కథనంలో తెలుసుకోండి.. సాధారణంగా 41 ఏళ్లు వచ్చేసరికి చాలామంది మధ్య వయస్సుతో అలసటకు గురవుతుంటారు. కానీ.. ఇదిగో ఈ ఫొటోలోని మహమ్మద్ ఇనాయత్ అనే లండన్‌కు చెందిన ఓ ప్రైమరీ కేర్ డాక్టర్ మాత్రం అలాంటి అంచనాలను తారుమారు చేశారు. ప్రత్యేకమైన ఆహారం తీసుకుంటూ తన వయస్సును 24 ఏళ్లుగా మార్చుకుని ఆశ్చర్యానికి గురిచేస్తున్నారు. అతని ఒరిజినల్ ఏజ్ 41 ఏళ్లు కాగా.. దానిని 17 ఏళ్లు తగ్గించుకుని యంగ్ డైనమిక్‌గా ప్రచారంలోకి వచ్చారు. అయితే.. ఈ మార్పులకు కారణం మాత్రం తాను తీసుకునే ఆహారమేనంటూ ఫుడ్ సీక్రెట్‌ను రివీల్ చేశారు డాక్టర్ ఇనాయత్. కేవలం ఫుడ్‌తోపాటు.. రోజువారీ ఆరోగ్య పర్యవేక్షణ, వ్యక్తిగత జీవనశైలిలోనే మార్పులు చేసుకున్నట్లు తెలిపారు. డాక్టర్ ఇనాయత్ తన శరీరాన్ని ఏడేళ్లుగా ఒక డేటా ల్యాబ్‌గా మార్చుకున్నారు. ప్రత్యేక ఆహారం తీసుకోవడంతోపాటు.. నిద్రపోవడం, మేల్కోవడం లాంటి రోజువారీ కార్యకలాపాల కోసం ప్రత్యేక ఎలక్ట్రానిక్ పరికరాలను ఉపయోగించారు. తరచూ వివిధ రకాల టెస్టులు చేయించుకుంటూ లైఫ్‌ను ట్రాక్ చేసుకుంటూ వచ్చారు. ప్రధానంగా.. ఫోలేట్‌తో కూడిన బీకాంప్లెక్స్, మెగ్నీషియం, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లను రోజువారీగా వాడినట్లు మహమ్మద్ ఇనాయత్ తెలిపారు. ఆయా సప్లిమెంట్లు ఎందుకు వాడాల్సి వచ్చిందో కూడా వివరించారు. తనకు మిథైలేషన్ జన్యులోపం కారణంగా ఫోలేట్‌తో కూడిన బీకాంప్లెక్స్ వాడినట్లు చెప్పారు. వీటి వినియోగంతో మానసిక స్థితి మెరుగుపడి.. మెదడు ఆరోగ్యం పనిచేస్తుందన్నారు డాక్టర్ ఇనాయత్. అలాగే.. కండరాల నొప్పి.. నిద్రలేమికి విరుగుడుగా మెగ్నీషియం తీసుకున్నట్లు తెలిపారు. ఇక.. గుండెను ఆరోగ్యంగా ఉంచుకునేందుకు గాను ఒమేగా-3ని వినియోగించినట్లు తెలిపారు. మొత్తంగా.. ప్రత్యేక సప్లిమెంట్ల ద్వారా 17ఏళ్ల ఏజ్‌ను తగ్గించుకున్న లండన్ డాక్టర్ ఇనాయత్ నేచర్ ఏజింగ్ అధ్యయనం ఆసక్తి రేపుతోంది. ఇనాయత్ లండన్‌లోని లాంగ్వేజ్ క్లినిక్ వ్యవస్థాపకుడుగా.. అలాగే.. ప్రాథమిక సంరక్షణ వైద్యుడిగా.. సేవలందిస్తున్నారు.

## చేప గుడ్లు తింటున్నారా..?
## అయితే, మీ శరీరంలో జరిగేది ఇదే..!



నాన్ వెజ్ ప్రియులు చికెన్, మటన్‌తో పాటు చేపలు కూడా ఎక్కువగా తింటూ ఉంటారు. అలాగే, చేపలతో పాటు వాటి గుడ్లను చాలా మంది ఇష్టంగా తింటుంటారు. కానీ, చేప గుడ్లను తరచూ తినటం వల్ల శరీరంలో కలిగే మార్పులు, ఆరోగ్య ప్రయోజనాలేంటో ఎప్పుడైనా ఆలోచించారా..? పోషకాహార నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఈ చేప గుడ్లలో ప్రధానంగా మెగ్నీషియం, ఫాస్ఫరస్, విటమిన్ డి, కాల్షియం ఉంటాయి. చేప గుడ్లు తినే అలవాటు కూడా చాలామందిలో ఉంటుంది. ఈ గుడ్లలో పోషకాలు ఉంటాయి. పొటాషియం కలిగి ఉంటుంది. ఇది రక్తపోటును తగ్గిస్తుంది. అయితే లోబీపీతో బాధపడేవారు తీసుకోకూడదని నిపుణులు చెబుతున్నారు. అలాగే, గుండె ఆరోగ్యానికి కూడా చేప గుడ్లు ఎంతో ప్రయోజనకరం అంటున్నారు నిపుణులు. తరచూ చేప గుడ్లు తినటం వల్ల గుండె ప్రమాదాలు దరి చేరకుండా తప్పిస్తాయి. ఇందులో ఉండే ఒమేగా 3 ఫ్యాటీ ఆసిడ్స్ మెదడు పనితీరును మెరుగు చేస్తుంది. అంతేకాదు చేప గుడ్ల వల్ల కంటి ఆరోగ్యం కూడా బాగుంటుంది. ఇవి కొన్ని రకాల క్యాన్సర్లకు వ్యతిరేకంగా పోరాడుతాయి. చేప గుడ్లలోశరీరానికి అవసరమైన న్యూట్రిషన్లు, బి 12, డి, ఎ తదితర విటమిన్లు, మినరల్స్, ఒమేగా ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. మతిమరపు సమస్య ఉన్నవారు, అల్జీమర్స్ పేషెంట్లు కూడా క్రమం తప్పకుండా చేప గుడ్లను తినటం వల్ల మంచి ఫలితం ఉంటుంది. చేప గుడ్లలో లభించే విటమిన్ ఏ కంటి చూపు మెరుగుపరచడంలో సాయపడుతుంది. చేపలు, వాటి గుడ్లు తినటం వల్ల రక్తంలో హిమోగ్లోబిన్ శాతం పెరిగి రక్తం శుద్ధి చేస్తుంది. రక్తహీనతతో బాధపడే వారికి చేపగుడ్లు బెస్ట్ ఆప్షన్ అంటున్నారు నిపుణులు. రెగ్యులర్‌గా చేప గుడ్లు తింటే బీపీ సమస్య తగ్గుతుంది. చేప గుడ్లలో ఉండే విటమిన్ డి తో ఎముకలు, దంతాలను దృఢంగా మారతాయి. చేప గుడ్లు చర్మ ఆరోగ్యాన్ని సంరక్షిస్తాయి. వీటితో చర్మానికి కావాల్సిన పోషకాలు అందుతాయి. వృద్ధాప్యాన్ని దూరం చేస్తుంది. శరీరానికి అవసరమైన పాళ్లలో అయోడిన్ ఉంటుంది. హార్మోన్ బ్యాలెన్స్‌కి, జీర్ణక్రియకు ఇది ఉపయోగపడుతుంది. కండరాల ఎదుగుదలకు చేపగుడ్లు ఉపయోగపడతాయి. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది ఈ కూరగాయ బెస్ట్ ఇమ్యూనిటీ బూస్టర్.. తరచూ తింటే ఇలాంటి సమస్యలన్నీ తరచూ కలలో పాములు కనిపిస్తున్నాయా..? ఏం జరుగుతుందో తెలిస్తే.. తమషా కాదు..! సర్వ రోగాలకు దివ్యౌషధం ఈ ఆకు.. ప్రయోజనాలు తెలిస్తే.. మరో హనీమూన్ జంట మిస్సింగ్..13 రోజులైనా దొరకని ఆచూకీ.ఏం జరిగిందంటే ఆరోగ్య నిపుణులు, ఇతర అధ్యాయనాల ద్వారా అందిన సమాచారం మేరకు ఈ వివరాలు అందిస్తున్నాం.. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఏదైనా సందేహాలు,సమస్యలు ఉన్నా వైద్యులను సంప్రదించడమే మంచిదని గమనించగలరు.

## ఈ వస్తువులు అప్పుగా అయినా సరే.. ఉచితంగా అయినా సరే అస్సలు తీసుకోకూడదు..! ఎందుకో తెలుసా..?



వాస్తు శాస్త్రం ప్రకారం.. కొన్ని వస్తువులను ఉచితంగా లేదా అప్పుగా తీసుకుంటే ఇంట్లో నెగెటివ్ శక్తి నిండిపోతుంది. ఇది మనకు తెలియకుండానే డబ్బు సమస్యలు, అనారోగ్యం, కుటుంబ కలహాలు వంటివి తెస్తుందని నమ్మకం. ఈ ఆచారాలు చాలా కాలం నుంచి ఉన్నా వాటి వెనుక ఉన్న అర్థం తెలుసుకోవడం చాలా ముఖ్యం. శాస్త్రం ప్రకారం ఉప్పు శని గ్రహానికి గుర్తు. దాన్ని ఇతరుల నుంచి ఉచితంగా తీసుకుంటే శని దోషం వస్తుందని నమ్ముతారు. ఇది ఆర్థిక సమస్యలు, ఆరోగ్య సమస్యలు తెచ్చే అవకాశం ఉంది. అందుకే ఉప్పును ఎప్పుడూ ఉచితంగా తీసుకోకుండా కొనుగోలు చేయాలి. ఇతరులకూ ఉచితంగా ఇవ్వకుండా జాగ్రత్త పడాలి. కొంతమంది బంధువులు, స్నేహితులు డబ్బుల పర్సును బహుమతిగా ఇస్తారు. కానీ వాస్తు నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఇతరులు ఇచ్చిన పర్సును వాడటం వల్ల డబ్బు విషయంలో ఇబ్బందులు రావచ్చు. ముఖ్యంగా కుటుంబ సభ్యులు కాకుండా ఇతరులు ఇచ్చిన పర్సులను వాడటం వల్ల ఆదాయంలో స్థిరత్వం ఉండకపోవచ్చు. ఇతరులు ఉపయోగించిన హ్యాండ్ కర్చీఫ్ లు తిరిగి తీసుకోవడం మంచిది కాదు. వాస్తు నియమాల ప్రకారం ఇవి మన ఇంటికి, మనశ్శాంతికి చెడు చేస్తాయి. ఇలా చేయడం వల్ల కుటుంబ సభ్యుల మధ్య గొడవలు, అపార్థాలు ఏర్పడే అవకాశం ఉంది. ఎవరైనా వాడిన గడియారాన్ని తీసుకుని వాడటం వల్ల వారి కాలచక్రం కూడా మనపై ప్రభావం చూపుతుందని నమ్మకం. ముఖ్యంగా ఆ గడియారం వాడినవారు గతంలో ఇబ్బందుల్లో ఉంటే.. వాటి చెడు ప్రభావం మనకూ వస్తుందని వాస్తు చెబుతోంది. అందుకే ఉపయోగించిన గడియారాలను తీసుకోవడం మానుకోవాలి. ఇంట్లో వాడే అగ్గిపెట్టెలు, లైటర్లు వంటి వాటిని ఇతరుల నుంచి ఉచితంగా తీసుకోవడం వల్ల కుటుంబంలోని శాంతి దెబ్బతినే అవకాశం ఉంది. వాస్తు ప్రకారం దీని వల్ల మన ఇంట్లో గొడవలు, వాదనలు, భావోద్వేగ సమస్యలు పెరుగుతాయని చెబుతారు. ఇది రాహు గ్రహ దోషాన్ని కూడా ప్రభావితం చేస్తుందని నమ్మకం ఉంది.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
శనివారం 14 - 06 - 2025

## ఐఐటీ విద్యార్థులకు కొత్త కష్టం.. జాయినింగ్ రోజునే ప్లేస్‌మెంట్ ఆఫర్ రిజెక్ట్..!



ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థులకు ప్లేస్‌మెంట్ ఆఫర్ అంటే ఎంతో గొప్ప విషయం. చదువు పూర్తికాక ముందే ఉద్యోగం పొందడం వారికి చాలా ఆనందాన్ని ఇస్తుంది. అయితే జాయినింగ్ తేదీనే ఆ ప్లేస్‌మెంట్ ఆఫర్ రివోక్ చేస్తున్నారని ముంబై ఐఐటీ విద్యార్థులు వాపోతున్నారు. ఉద్యోగం వచ్చిందనే ఆనందం లేకుండా పోతుందని బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్లేస్‌మెంట్స్ విషయంలో జరుగుతున్న అన్యాయం గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. కొత్త ఉద్యోగ ఆఫర్లను స్వీకరించడం అనేది ఇంజినీరింగ్ విద్యార్థులకు కలగా ఉంటుంది. ఆఫర్ రాగానే తమ లైఫ్ సెట్ అయిపోయినట్లే అని భావిస్తూ ఉంటారు. ఫ్యామిలీతో పాటు ఫ్రెండ్స్‌కు ఈ విషయాన్ని చెప్పి ఆనందపడుతూ ఉంటారు. అయితే జాయినింగ్ రోజునే సారీ మీ ఆఫర్ రిజెక్ట్ చేశామని మెసేజ్ వస్తే ఆ విద్యార్థి పరిస్థితి ఎలా ఉంటుంది? ఇప్పటికే విషయాన్ని అందరికీ చెప్పిన తాను నలుగురిలో తల ఎలా ఎత్తుకోవాలో? అనే అవమాన భారంతో చాలా మంది కుమిలి పోతున్నారు. ఈ విషయాన్ని పక్కనపెడితే ఇప్పటికే ఉద్యోగం చేస్తున్న వారు మంచి భవిష్యత్ కోసం వన్ మంత్ నోటీస్ ఇచ్చి కొత్త ఉద్యోగంలో చేరుదామనుకుంటే ఈ రివోక్ లెటర్ మానసికంగా కుంగదిస్తుంది. ఐఐటీ బాంబే విద్యార్థి ప్రసాద్ చౌరే అనే విద్యార్థికి ఇలాంటి కష్టమే వచ్చింది. గత సంవత్సరం డిసెంబర్‌లో, క్యాంపస్ ప్లేస్‌మెంట్ సమయంలో చౌరేకు బిజినెస్ అనలిస్ట్‌గా ఆఫర్ వచ్చింది. అతని ఆన్‌బోర్డింగ్ పత్రాలను సేకరించిన కంపెనీ నుంచి అధికారిక ఆఫర్ లెటర్‌ను పొందడమే కాకుండా డ్యూయల్ ఎంప్లాయిమెంట్‌ను నిషేధిస్తూ ఒక ప్రకటనపై సంతకం చేశాడు. జూన్ 2న చేరడానికి కొన్ని రోజుల ముందు చౌరే తన ఆన్‌బోర్డింగ్ వాయిదా గురించి సందేశం అందుకున్నాడు. చేంజ్ ఇన్ రిక్వైర్‌మెంట్స్ ఫర్ ఫ్యూచర్ బిజినెస్ అని మెన్షన్ చేస్తూ అతడికి మెయిల్ వచ్చింది. దీంతో కంగుతినడం అతని వంతు అయ్యింది. కలల ఉద్యోగం గురించి అందరికీ చెప్పానని చివరకు ఇలా అయ్యిందని వాపోయాడు. తోటి లింక్డ్‌ఇన్ వినియోగదారులు కామెంట్స్‌లో విభాగానికి వెళ్లి చౌరేకు మద్దతు తెలిపారు. మరికొందరు చివరి క్షణంలో ఇలాంటి రద్దులు ఎలా సాధారణ పద్ధతిగా మారాయో? అని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో కంపెనీ ఆఫర్లను రద్దు చేయడం అనేది ఒక సాధారణ ధోరణిగా మారుతోంది. అయితే చేసేదేమి లేదని భవిష్యత్‌పై ఆశావాద దృక్పథాన్ని కొనసాగిస్తూ, ఉద్యోగ అవకాశాలకు సంబంధించిన సూచనలను అందించమని అభ్యర్థిస్తూ ప్రసాద్ చౌరా తన పోస్ట్‌ను ముగించారు. ఐఐటీ విద్యార్థులకు కొత్త కష్టం..జాయినింగ్ రోజునే ప్లేస్‌మెంట్ ఆఫర్ రిజెక్ట్..! ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థులకు ప్లేస్‌మెంట్ ఆఫర్ అంటే ఎంతో గొప్ప విషయం. చదువు పూర్తికాక ముందే ఉద్యోగం పొందడం వారికి చాలా ఆనందాన్ని ఇస్తుంది. అయితే జాయినింగ్ తేదీనే ఆ ప్లేస్‌మెంట్ ఆఫర్ రివోక్ చేస్తున్నారని ముంబై ఐఐటీ విద్యార్థులు వాపోతున్నారు. ఉద్యోగం వచ్చిందనే ఆనందం లేకుండా పోతుందని బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్లేస్‌మెంట్స్ విషయంలో జరుగుతున్న అన్యాయం గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం.

## వినియోగదారులకు గూడ్‌న్యూస్.. కేంద్రం కీలక నిర్ణయం.. తగ్గనున్న వంట నూనె ధరలు




గత కొన్ని నెలలుగా వంట నూనెల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. 2024 సెప్టెంబర్‌లో ప్రభుత్వం దిగుమతి సుంకాన్ని పెంచింది. ఇది దేశీయ పరిశ్రమను ప్రోత్సహించే లక్ష్యంతో ఉంది. కానీ ఈ నిర్ణయం వ్యతిరేక ప్రభావాన్ని చూపింది. అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు కూడా పెరిగాయి.. విపరీతంగా పెరుగుతున్న వంట నూనె ధరలు సామాన్యుల వంటగది బడ్జెట్‌ను పెంచేస్తున్నాయి. సెప్టెంబర్ 2024లో ప్రభుత్వం దిగుమతి సుంకాన్ని పెంచింది. ఆ తర్వాత అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు కూడా పెరిగాయి. వంటగదిలో ఉపయోగించే నూనె మరింత ఖరీదైనదిగా మారింది. కానీ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఉపశమనం కలిగించే వార్తను అందించింది. ముడి వంట నూనెలపై ప్రాథమిక కస్టమ్స్ సుంకం ని ప్రభుత్వం 20% నుండి 10%కి తగ్గించింది. ఈ తగ్గింపు ముడి పొద్దుతిరుగుడు, సోయాబీన్, పామాయిల్‌పై వర్తిస్తుంది.

**ముడి చమురుపై సుంకాన్ని ఎందుకు తగ్గించారు?**

గత కొన్ని నెలలుగా వంట నూనెల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. 2024 సెప్టెంబర్‌లో ప్రభుత్వం దిగుమతి సుంకాన్ని పెంచింది. ఇది దేశీయ పరిశ్రమను ప్రోత్సహించే లక్ష్యంతో ఉంది. కానీ ఈ నిర్ణయం వ్యతిరేక ప్రభావాన్ని చూపింది. అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు కూడా పెరిగాయి. రెండింటి మిశ్రమ ప్రభావం భారతదేశంలో వంట నూనెల ధరలు మరింత పెరిగాయి. సామాన్యుడి వంటగదిలో గందరగోళం నెలకొంది. ప్రజలు నూనె బాటిల్ కొనడానికి ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించే పరిస్థితి ఉంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ముడి వంట నూనెలపై కస్టమ్స్ సుంకాన్ని 20% నుండి 10% కు తగ్గించాలని నిర్ణయించింది. ఈ తగ్గింపు ముఖ్యంగా ముడి పొద్దుతిరుగుడు, సోయాబీన్, పామాయిల్‌లకు వర్తిస్తుంది. ఈ నూనెలను భారతదేశంలో వంట కోసం విస్తృతంగా ఉపయోగిస్తారు. ఈ చర్య చమురు ధరలను తగ్గిస్తుందని, వినియోగదారులకు ఉపశమనం కలిగిస్తుందని ప్రభుత్వం విశ్వసిస్తోంది. ఇప్పుడు ముడి చమురు, శుద్ధి చేసిన చమురు మధ్య సుంకంలో తేడా 8.75% నుండి 19.25%కి పెరగడం అంటే ఏమిటో అర్థం చేసుకుందాం. సరళంగా చెప్పాలంటే, ముడి నూనె అంటే నేరుగా దిగుమతి చేసుకుని శుద్ధి చేయని ఆయిల్. మరోవైపు శుద్ధి చేసిన నూనె అంటే ఇప్పటికే ప్రాసెస్ చేసినది. అలాగే ప్రత్యక్ష వినియోగానికి సిద్ధంగా ఉండేది. గతంలో ముడి ఆయిల్, శుద్ధి చేసిన ఆయిల్ మధ్య సుంకంలో వ్యత్యాసం 8.75% మాత్రమే. అంటే, శుద్ధి చేసిన నూనెను దిగుమతి చేసుకోవడం అంత ఖరీదైనది కాదు. కానీ ఇప్పుడు ప్రభుత్వం ముడి చమురుపై సుంకాన్ని తగ్గించి ఈ వ్యత్యాసాన్ని 19.25%కి తగ్గించింది. దీని కారణంగా కంపెనీలు ఇప్పుడు ముడి ఆయిల్ దిగుమతి చేసుకుని భారతదేశంలోనే శుద్ధి చేయడానికి ఇష్టపడతాయి. ఇది దేశంలో శుద్ధి పరిశ్రమను పెంచుతుంది. ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. అలాగే శుద్ధి చేసిన నూనెల దిగుమతి తగ్గుతుంది. అలాగే, ముడి ఆయిల్ ధర తగ్గింపు కారణంగా శు ద్ధి చేసిన నూనె ధర కూడా తగ్గవచ్చు. వినియోగదారులకు గూడ్‌న్యూస్.. కేంద్రం కీలక నిర్ణయం.. తగ్గనున్న వంట నూనె ధరలు

## విజయ్ మాల్యాకు వివిధ దేశాలలో ఎలాంటి ఆస్తులు ఉన్నాయి? వాటి విలువ ఎంత?



28 సంవత్సరాల వయసులో మాల్యా యునైటెడ్ బ్రూవరీస్ గ్రూప్ చైర్మన్ అయ్యాడు. తన వ్యాపారాన్ని మద్యం, విమానయాన సంస్థలు, రియల్ ఎస్టేట్, క్రీడలలో పెట్టుబడి పెట్టాడు. దీని ద్వారా అతను తన బ్రాండ్ విలువను పెద్ద ఎత్తున పెంచుకున్నాడు. ఫార్ములా 1లో స్పాన్సర్‌షిప్.. భారతదేశంలో కేసులు ఎదుర్కొంటున్న సమయంలో దేశం విడిచి పారిపోయిన వ్యక్తులలో విజయ్ మాల్యా ఒకరు. ఆయన ఒక తెలివైన వ్యాపారవేత్త, క్రీడాభిమాని. రాజకీయ అనుభవజ్ఞుడు. కింగ్ ఫిషర్ ఎయిర్‌లైన్స్ మూసివేత తర్వాత మాల్యా దురదృష్టం ప్రారంభమైంది. ఆర్థిక అవకతవకలు, రుణాలు తిరిగి చెల్లించకపోవడం వంటి కొన్ని తీవ్రమైన ఆరోపణలను ఆయన ఎదుర్కొన్నారు. 2016లో దేశం విడిచి వెళ్లిన వ్యక్తి తిరిగి రాలేదు. విజయ్ మాల్యా చెప్పిన దాని ప్రకారం, బ్యాంకుల నుండి అతను పొందిన రుణాలు రూ.4,000 కోట్ల కంటే కొంచెం ఎక్కువగా ఉండవచ్చు. వడ్డీ అంతా కలిపితే రూ.6,203 కోట్లు అవుతుంది. అయితే ప్రభుత్వం అతని ఆస్తులను స్వాధీనం చేసుకుని రూ.14,131.60 కోట్లు రికవరీ చేసినట్లు తెలుస్తోంది. అయితే తాను తీసుకున్న దానికంటే ఎక్కువ రికవరీ చేసినట్లు మాల్యా ఆరోపణ. భారతదేశంలో విజయ్ మాల్యాకు చెందిన అనేక ఆస్తులను బ్యాంకులు జప్తు చేశాయి. అయితే, విజయ్ మాల్యాకు ఇప్పటికీ అపారమైన ఆస్తులు ఉన్నాయి. విజయ్ మాల్యాకు భారతదేశంలోనే కాకుండా విదేశాలలో కూడా వ్యాపారాలు ఉన్నాయి. ఫోర్బ్స్ ది ఇండిపెండెంట్ ప్రకారం.. కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు %ఖూ% జట్టు మాజీ యజమాని విజయ్ మాల్యా నికర విలువ 2013లో 750 మిలియన్ల నుండి జూలై 2022 నాటకి1.2 బిలియన్లకు పెరిగింది. అయితే, అతని ఎయిర్‌లైన్ సామ్రాజ్యం ఆర్థిక పతనం, చట్టపరమైన సవాళ్లు మాల్యాను తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టాయి. 28 సంవత్సరాల వయసులో మాల్యా యునైటెడ్ బ్రూవరీస్ గ్రూప్ చైర్మన్ అయ్యాడు. తన వ్యాపారాన్ని మద్యం, విమానయాన సంస్థలు, రియల్ ఎస్టేట్, క్రీడలలో పెట్టుబడి పెట్టాడు. దీని ద్వారా అతను తన బ్రాండ్ విలువను పెద్ద ఎత్తున పెంచుకున్నాడు. ఫార్ములా 1లో స్పాన్సర్‌షిప్ ఒప్పందాలతో అతను ఒక ప్రధాన వ్యాపారవేత్తగా ఎదిగాడు. అమెరికాలోని న్యూయార్క్‌లోని ట్రంప్ ప్లాజాలో విజయ్ మాల్యాకు ఒక పెంట్ హౌస్ ఉందని, దీనిని 2010లో 2.4 మిలియన్లకు కొనుగోలు చేశారని తెలుస్తోంది. దీనితో పాటు, అతను ఒకే భవనంలో మూడు లగ్జరీ కాండోలను కలిగి ఉన్నాడని మీడియా కథనాల ద్వారా తెలుస్తోంది. ఈ లగ్జరీ కాండోలలో రెండు తన కుమార్తెతో కలిసి కొనుగోలు చేశాడు. దీనికి తోడు, అతను ఫ్రాన్స్‌లోని లే గ్రాండే జార్డిన్ ఎస్టేట్‌ను కలిగి ఉన్నాడు, ఇది కేన్స్ సమీపంలోని సెయింట్-మార్గరైట్ ద్వీపంలో ఉంది.

**విజయ్ మాల్యా ప్రస్తుతం కలిగి ఉన్న కొన్ని ఆస్తులు:**

లండన్‌లోని 19వ శతాబ్దపు, చాలా ప్రతిష్టాత్మకమైన భవనం అయిన కార్న్‌వాల్ టెర్రస్‌లోని 18, 19 ఫ్లాట్లలో ఆస్తులు. బ్రిటన్‌లోని హెర్ట్‌ఫోర్డ్‌షైర్‌లో లేడీవాక్ మాన్షన్. ముంబైలోని నేపియన్ సీ రోడ్‌లోని ఒక బంగ్లా బెంగళూరులోని కింగ్‌ఫిషర్ టవర్‌లోని ఒక పెంట్ హౌస్ అమెరికాలోని కాలిఫోర్నియాలో ఒక భవనం అమెరికాలోని న్యూయార్క్‌లోని ట్రంప్ ప్లాజా పెంట్‌హౌస్ ఫ్రాన్స్‌లోని సెయింట్-మార్గరీట్ ద్వీపంలో లే గ్రాండ్ జార్డిన్ ఎస్టేట్

## గుడ్‌న్యూస్.. ఈ మారుతి కారుపై డిస్కౌంట్ ఆఫర్.. జూన్ 30 వరకే అవకాశం!
















మారుతి సుజుకి తన ఇతర ప్రీమియం కార్లలోని అనేక ఉత్తమ ఫీచర్స్‌ను 6లో అందించింది. ఇది దీనిని హైటెక్, ఫంక్షనల్ గా చేస్తుంది. దీనికి 360-డిగ్రీ కెమెరా ఉంది. ఇది ఇరుకైన ప్రదేశాలలో పార్కింగ్, డ్రైవింగ్‌ను సులభతరం చేస్తుంది.. మారుతి సుజుకి జూన్ నెలకు తన కస్టమర్ల కోసం ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించింది. ఈసారి కంపెనీ ప్రీమియం 6-సీటర్ పై ఆకర్షణీయమైన డిస్కౌంట్లను అందిస్తున్నారు. ఈ నెలలో నెక్సా పోర్ట్‌ఫోలియోలో చేర్చిన 6 కొనుగోలుపై వినియోగదారులు రూ.25,000 వరకు ప్రయోజనం పొందవచ్చు.మారుతి సుజుకి జూన్ నెలకు తన కస్టమర్ల కోసం ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించింది. ఈసారి కంపెనీ ప్రీమియం 6-సీటర్ 6 పై ఆకర్షణీయమైన డిస్కౌంట్లను అందిస్తున్నారు. ఈ నెలలో నెక్సా పోర్ట్‌ఫోలియోలో చేర్చిన6 కొనుగోలుపై వినియోగదారులు రూ.25,000 వరకు ప్రయోజనం పొందవచ్చు. ఈ డిస్కౌంట్ ఎక్స్ఛేంజ్ బోనస్ రూపంలో ఉంటుంది. ఇది అన్ని వేరియంట్లపై వర్తిస్తుంది. అయితే ప్రస్తుతం ఈ కారుపై క్యాష్ డిస్కౌంట్, కార్పొరేట్ స్కీమ్ లేదా కన్స్యూమర్ ఆఫర్ అందుబాటులో లేవు. దీని ధర గురించి మాట్లాడుకుంటే, 6 ప్రారంభ ఎక్స్-షోరూమ్ ధర రూ. 11.84 లక్షలు.

ఈ డిస్కౌంట్ ఎక్స్ఛేంజ్ బోనస్ రూపంలో ఉంటుంది. ఇది అన్ని వేరియంట్లపై వర్తిస్తుంది. అయితే ప్రస్తుతం ఈ కారుపై క్యాష్ డిస్కౌంట్, కార్పొరేట్ స్కీమ్ లేదా కన్స్యూమర్ ఆఫర్ అందుబాటులో లేవు. దీని ధర గురించి మాట్లాడుకుంటే, 6 ప్రారంభ ఎక్స్-షోరూమ్ ధర రూ. 11.84 లక్షలు. మారుతి 6 శక్తివంతమైన పనితీరు కోసం తాజా 1.5-లీటర్ డ్యూయల్ జెట్ పెట్రోల్ ఇంజిన్‌తో అమర్చబడి ఉంది. ఇది మెరుగైన మైలేజ్, సున్నితమైన డ్రైవింగ్ అనుభవాన్ని అందిస్తుంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 114 శక్తిని, 137 టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది.మారుతి 6 శక్తివంతమైన పనితీరు కోసం తాజా 1.5-లీటర్ డ్యూయల్ జెట్ పెట్రోల్ ఇంజిన్‌తో అమర్చబడి ఉంది. ఇది మెరుగైన మైలేజ్, సున్నితమైన డ్రైవింగ్ అనుభవాన్ని అందిస్తుంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 114 శక్తిని, 137 టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది 5-స్పీడ్ మాన్యువల్ గేర్‌బాక్స్‌తో పాటు ప్యాడిల్ షిఫ్టర్‌లతో కూడిన 6-స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌ను పొందుతుంది. ఈ ప్రీమియం జీటా, ఆల్ఫా, ఆల్ఫా ం వంటి ట్రిమ్‌లలో లభిస్తుంది. ఇది 5-స్పీడ్ మాన్యువల్ గేర్‌బాక్స్‌తో పాటు ప్యాడిల్ షిఫ్టర్‌లతో కూడిన 6-స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌ను పొందుతుంది. ఈ ప్రీమియం జీటా, ఆల్ఫా, ఆల్ఫా ం వంటి ట్రిమ్‌లలో లభిస్తుంది. మారుతి సుజుకి తన ఇతర ప్రీమియం కార్లలోని అనేక ఉత్తమ ఫీచర్స్‌ను 6లో అందించింది. ఇది దీనిని హైటెక్, ఫంక్షనల్ గా చేస్తుంది. దీనికి 360-డిగ్రీ కెమెరా ఉంది. ఇది ఇరుకైన ప్రదేశాలలో పార్కింగ్, డ్రైవింగ్‌ను సులభతరం చేస్తుంది. దీనితో పాటు, కారులో 7-అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ ఉంది. ఇది కి మద్దతు ఇస్తుంది. మారుతి సుజుకి తన ఇతర ప్రీమియం కార్లలోని అనేక ఉత్తమ ఫీచర్స్‌ను 6లో అందించింది. ఇది దీనిని హైటెక్, ఫంక్షనల్ గా చేస్తుంది. దీనికి 360-డిగ్రీ కెమెరా ఉంది. ఇది ఇరుకైన ప్రదేశాలలో పార్కింగ్, డ్రైవింగ్‌ను సులభతరం చేస్తుంది. దీనితో పాటు, కారులో 7-అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ ఉంది. ఇది కి మద్దతు

## ఓలా ఈవీ బైక్‌పై మతిపోయే ఆఫర్.. అదేంటో తెలుసుకోవాల్సిందే..!



భారతదేశంలో ఎలక్ట్రిక్ వెహికల్స్ డిమాండ్ రోజురోజుకూ పెరుగుతుంది. ముఖ్యంగా ఈవీ స్కూటర్లను ప్రజలు ఎక్కువగా ఆదరిస్తున్నారు. అయితే క్రమేపి బైక్ లవర్స్ కూడా ఈవీ వైపు ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రముఖ కంపెనీ ఓలా రోడ్ స్టర్ పేరుతో ఈవీ బైక్‌ను లాంచ్ చేసింది. తాజాగా ఆ బైక్‌పై నమ్మశక్యం కానీ ఆఫర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రముఖ ఈవీ కంపెనీ ఓలా ఎలక్ట్రిక్ తన రోడ్‌స్టర్ ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ రూ.10,000 విలువైన ప్రయోజనాలను అందిస్తున్నట్లు ప్రకటించింది . ఈ ఆఫర్‌లో కంపెనీ బ్యాటరీ ప్యాక్ కోసం ఉచిత ఎక్స్‌టెండెడ్ వారెంటీ, ఫ్రీ మూవ్ ఓఎస్ ప్లస్‌తో పాటు అవసరమైన ఫ్రీ మెయిన్‌టెనెన్స్ సేవలను అందిస్తోంది. ఈ ఆఫర్ మొదటి 5,000 మంది కస్టమర్లకు మాత్రమే వర్తిస్తుందని షరతు పెట్టింది. ఓలా రోడ్‌స్టర్ ఎక్స్ కోసం 'ఎసెన్షియల్ కేర్' ప్యాకేజీలో మోటార్ సైకిల్ భద్రత, గరిష్ట పనితీరును నిర్ధారించడానికి కీలకమైన భాగాలను కవర్ చేసే 18 పాయింట్ల తనిఖీ ఉంటుంది. ఈ సర్వీసింగ్ ద్వారా బ్రేక్లు, టైర్లు, యాక్సిల్ మరిన్ని వంటి కీలక భాగాలను చెక్ చేస్తారు. అదనంగా రియల్ ప్రొడెక్ట్ వినియోగానికి హామీ ఇస్తుంది. అలాగే సర్టిఫైడ్ నిపుణుల నైపుణ్యం ద్వారా మద్దతు ఇస్తుంది. ఓలా రోడ్‌స్టర్ ఎక్స్ అన్ని వేరియంట్లలో 4.3 అంగుళాల ఎల్‌సీడీ ఇన్స్ట్రుమెంట్ డిస్ ప్లేతో ఆకట్టుకుంటుంది. బ్లూటూత్ కనెక్టివిటీ, టర్న్-బై-టర్న్ నావిగేషన్, రివర్స్ మోడ్, క్రూయిజ్ కంట్రోల్ వంటి కీలకమైన ఫీచర్లను ఈ స్క్రీన్ ద్వారా పొందవచ్చు. అందువల్ల రోజువారీ రైడింగ్ అనుభవాన్ని మెరుగుపరుస్తుంది. భద్రత, సాంకేతికత పరంగా, ఓలా ప్రతి మోడల్ బ్రేక్-బై-వైర్ టెక్నాలజీ మరియు టైర్ ప్రెజర్ మానిటరింగ్ సిస్టమ్ కూడా అందుబాటులో ఉంటుంది. రోడ్ల స్టర్ ఎక్స్ సమతుల్య ప్రయాణం కోసం టెలిస్కోపిక్ ఫ్రంట్ ఫోర్క్, డ్యూయల్ రియర్ షాక్ అబ్జార్బర్లతో ఆకట్టుకుంటుంది. ఓలా రోడ్లస్టర్ ఎక్స్‌ను మూడు బ్యాటరీ శక్తితో నడిచే వేరియంట్లలో అందుబాటులో ఉన్నాయి. అన్నీ ఒకే 7 కేడబ్ల్యూ మిడ్-మౌంటెడ్ మోటారుతో మద్దతు ఇస్తుంది. బేస్ వేరియంట్ (2.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ) రూ.74,999 ధరతో వస్తుంది. అలాగే ఈ బైక్‌ను ఓ సారి ఫుల్‌గా చార్జ్ చేస్తే 140 కి.మీ మైలేజ్ ఇస్తుంది. మిడ్-వేరియంట్ 3.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీతో అందుబాటులో ఉంటుంది. ఈ బైక్ ధర రూ. 84,999గా ఉంటే 196 కి.మీ.ల మైలేజ్ ఇస్తుంది. టాప్ వేరియంట్ 4.5 కడబ్ల్యూహెచ్ బ్యాటరీతో అందుబాటులో ఉంటుంది. ఈ ప్రీమియం మోడల్ ధర రూ.94,999గా ఉంది.

## ఔషధానికి ఏఐ దన్ను




లైఫ్‌సైన్సెస్ రంగంలోనూ కృత్రిమ మేధస్సు (ఏఐ) శరవేగంగా విస్తరిస్తోంది. మారుతున్న జీవనశైలికి అనుగుణంగా పొంచి ఉన్న ప్రాణాంతక వ్యాధులను జన్యు శాస్త్రం సాయంతో నిర్మూలించే అధ్యయనంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ కీలకంగా మారుతున్నదిప్పుడు. జెనోమిక్స్ ఆధారంగా పర్సనలైజ్డ్ మెడిసిన్ ఆవిష్కరణలో దూసుకుపోతున్న హైదరాబాదీ ఏఐ-ఆధారిత జీనీపవరెక్స్.. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది, సింగపూర్ కేంద్రంగా పనిచేస్తున్న ఎంజీఐ టెక్ కంపెనీ లిమిటెడ్‌కు కీలక భాగస్వామిగా మారింది. ఈ రెండు సంస్థల మధ్య కుదిరిన ఒప్పందంతో జన్యుశాస్త్ర అధ్యయనంలో ఎన్నో అంతు చిక్కని, సుదీర్ఘకాలంగా వేధించే మొండి వ్యాధులకు కూడా సులభమైన రీతిలో కచ్చితత్వంతో పనిచేసే మందులను తయారు చేసే వీలుంటుంది. అత్యాధునిక సీక్వెన్సింగ్, ఏఐ ఆధారిత విశ్లేషణ, ప్రెడిక్టివ్ హెల్త్‌కేర్, ప్రెసిషన్ మెడిసిన్, దీర్ఘకాలిక వ్యాధులపై అధ్యయనంలో ఈ సంస్థల భాగస్వామ్యం కీలక మలుపు కానుంది. అత్యంత ప్రభావవంతంగా పనిచేసే పర్సనలైజ్డ్ మెడిసిన్ తయారీ, క్లినికల్ గ్రేడ్ జన్యు సేవలు, జన్యు శాస్త్రం, బయో ఇన్ఫర్మేటిక్స్ వంటి అంశాల్లో ఈ కంపెనీలు ప్రపంచవ్యాప్తంగా సేవలు అందించనున్నాయి. ఏఐ ఆధారిత డేటా, సీక్వెన్ ప్లాట్‌ఫారంలను కలిగిన ఎంజీఐతో కలిసి పనిచేయడంలో జన్యుశాస్త్రంతో కూడిన వ్యక్తిగత వైద్య సేవల్లో గేమ్ ఛేంజర్‌గా మారుతుందని జీనీపవరెక్స్ వ్యవస్థాపకులు డా. కళ్యాణ్ రామ్ ఉప్పులూరి తెలిపారు. ఎంజీఐ వద్ద ఉన్న అత్యంత బలమైన సీక్వెన్సింగ్ ప్లాట్‌ఫారంలను తమవద్ద ఉన్న ఏఐ ఆధారిత టెక్నాలజీతో సమ్మిళతం చేయనున్నట్టు చెప్పారు. దీంతో మరింత కచ్చితత్వంతో, లోతైన వివరణాత్మక ఫలితాలను పొందడానికి వీలుంటుందని, దీంతో సకాలంలో ఆరోగ్య సంరక్షణకు నివారణ పరిష్కారాలను పొందవచ్చని జీనీపవరెక్స్ ఎండీ డా. హిమ జ్యోతి చల్లా పేర్కొన్నారు. అనంతరం ఎంజీఐ టెక్ కంపెనీ ఆసియా-పసిఫిక్ జీఎం రాయ్ టాన్ మాట్లాడుతూ.. 'పర్సనలైజ్డ్ మెడిసిన్‌లో వైద్య సేవలు అందించడంలో ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం కీలకపాత్రను పోషించనుంది. జీనీపవరెక్స్ వద్ద ఉన్న వినూత్న ఏఐ ఆధారిత విశ్లేషణలతో అధునాతన జన్యు సాంకేతికతలను అనుసంధానం చేయడం వలన ఊహించని స్థాయిలో సత్ఫలితాలు పొందే వీలుంటుంది' అన్నారు. అంతర్జాతీయ స్థాయికి.. హైదరాబాద్‌కు చెందిన జీనీపవరెక్స్ దేశవ్యాప్తంగా ఏఐ ఆధారిత జెనోమిక్ హెల్త్‌కేర్ సేవలను అందిస్తోంది. నాన్-కమ్యూనికెబుల్ వ్యాధుల నివారణకు అవసరమైన వైద్య సేవలను అందించడంలో జీనీపవరెక్స్ ప్రసిద్ధి చెందింది. గుండె సంబంధిత వ్యాధులు, దయాబెటిస్, వంశపారంపర్యంగా వచ్చే క్యాన్సర్లు, ఫార్మాకో జెనోమిక్స్, దీర్ఘకాలిక, జీవనశైలి సంబంధిత వ్యాధుల స్థితిగతులను అత్యంత కచ్చితత్వంతో అంచనా వేస్తూ అధునాతన వైద్యానికి అవసరమైన టెక్నాలజీని అందిస్తోంది. అదేవిధంగా సింగపూర్ కేంద్రంగా 6 ఖండాల్లో విస్తరించిన ఎంజీఐ టెక్ కంపెనీ లిమిటెడ్ సంస్థ.. లైఫ్‌సైన్స్ ఆర్అండ్‌డీ అంశాల్లో అగ్రగామిగా ఎదిగింది. అత్యంత సమర్థవంతమైన క్లినికల్ గ్రేడ్ జీన్ సీక్వెన్సర్లను స్వతంత్రంగా అభివృద్ధి చేసి, భారీగా ఉత్పత్తి చేయగల కొన్ని సంస్థలలో ఎంజీఐ ఒకటి. కాగా, జన్యుశాస్త్ర పరిశోధనలో ఈ రెండు సంస్థల కలయికతో హైదరాబాద్‌కు చెందిన జీనీపవరెక్స్ అంతర్జాతీయ స్థాయిలో జన్యు సంబంధిత సేవలను అందించే సంస్థగా నిలవనుంది.

## వాహనదారులకు షాక్.. కొత్త ట్రాఫిక్ రూల్స్.. ఈ తప్పు చేస్తే రూ.25 వేల జరిమానా..?



ఇప్పుడు ప్రభుత్వం నిబంధనలను మరింత కఠినతరం చేసింది. 2025 నుండి దేశవ్యాప్తంగా కొత్త ట్రాఫిక్ చలాన్ నియమాలు అమల్లోకి వచ్చాయి. వీటిలో చాలా పాత నియమాలు మరింత కఠినతరం అయ్యాయి. ఇప్పుడు రోడ్డుపై డ్రైవింగ్ చేస్తున్నప్పుడు అలాంటి.. భారతదేశంలో ప్రతి సంవత్సరం వేలాది మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ ప్రమాదాలకు అతిపెద్ద కారణం ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించడమే. ప్రజలు అతివేగంతో నడపడం, వాహనం నడుపుతున్నప్పుడు మొబైల్ వాడటం, హెల్మెట్ ధరించకపోవడం లేదా మద్యం సేవించి వాహనం నడపడం వంటి తప్పులు చేస్తారు. వీటిపై ప్రభుత్వం భారీ జరిమానాలు విధిస్తుంది. ఇప్పుడు ప్రభుత్వం నిబంధనలను మరింత కఠినతరం చేసింది. 2025 నుండి దేశవ్యాప్తంగా కొత్త ట్రాఫిక్ చలాన్ నియమాలు అమల్లోకి వచ్చాయి. వీటిలో చాలా పాత నియమాలు మరింత కఠినతరం అయ్యాయి. ఇప్పుడు రోడ్డుపై డ్రైవింగ్ చేస్తున్నప్పుడు అలాంటి తప్పు చేయడం వల్ల మీకు భారీగా నష్టం వాటిల్లుతుంది.

**తాగి వాహనం నడపడం ఖరీదైనది:**

కొత్త నిబంధనల ప్రకారం.. మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడితే, మొదటిసారి రూ.10,000 జరిమానా లేదా 6 నెలల జైలు శిక్ష విధించవచ్చు. అదే వ్యక్తి మళ్ళీ అదే తప్పు చేస్తే జరిమానా రూ.15,000 వరకు ఉండవచ్చు. జైలు శిక్ష 2 సంవత్సరాల వరకు పెరగవచ్చు.

**ఇప్పుడు రెడ్ లైట్ దాటితే రూ. 5000 జరిమానా:**

మీరు సిగ్నల్‌ను క్రాస్ చేసినట్లయితే ఇబ్బందులు పడాల్సి ఉంటుంది. అందుకు మీరు రూ. 5,000 చలాన్ చెల్లించాల్సి ఉంటుంది. గతంలో ఈ జరిమానా రూ. 500 మాత్రమే.గూడ్‌న్యూస్.. కేంద్రం కీలక నిర్ణయం.. తగ్గనున్న వంట నూనె ధరలు మళ్లీ పెరుగుతున్న బంగారం ధరలు.. తులం ధర ఎంతో తెలుసా..? భూమికి 400 అడుగుల ఎత్తులో విజయ్ మాల్యా ఇల్లు.. హౌస్ ఖరీదు ఎంతంటే డెలివరీ బాక్స్‌పై ఈ చిన్న గుర్తు ఏంటో తెలిస్తే షాకవుతారు అతి వేగంగా నడిపితే..

**అదనపు లగేజీని తీసుకెళ్తే భారీ జరిమానాలు:**

నిర్దేశించిన వేగం కంటే వేగంగా వాహనం నడిపితే రూ.5,000 వరకు జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. అదే సమయంలో ట్రక్కు లేదా వాణిజ్య వాహనం నిర్దేశించిన పరిమితి కంటే ఎక్కువ వస్తువులను తీసుకువెళితే రూ.20,000 కంటే ఎక్కువ జరిమానా విధించబడుతుంది. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే.. ఇప్పుడు మీరు చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడుపుతూ పట్టుబడితే మీరు రూ. 5,000 జరిమానా చెల్లించాలి. అయితే మీకు డిజిలాకర్ లేదా ఎంపరివాహన్ యాప్‌లో చెల్లుబాటు అయ్యే డీఎల్ ఉన్న సరిపోతుంది. పొల్యూషన్ సర్టిఫికేట్ లేకుంటే జరిమానా: వాహనం నుంచి వచ్చే పొగను నియంత్రించడానికి పియుసి సర్టిఫికేట్ తప్పనిసరి. మీ దగ్గర అది లేకపోతే, మీకు రూ. 10,000 జరిమానా, 6 నెలల జైలు శిక్ష విధించవచ్చు. దీనితో పాటు సమాజ సేవను కూడా ఆదేశించవచ్చు.

**సీట్ బెల్ట్ పెట్టుకోనందుకు చలాన్:**

ఇప్పుడు డ్రైవర్ మాత్రమే కాదు, కారులోని ప్రయాణికులందరూ సీట్ బెల్ట్ ధరించడం తప్పనిసరి. ముందు కూర్చున్నా, వెనుక కూర్చున్నా, సీట్ బెల్ట్ ధరించకపోతే రూ.1,000 జరిమానా విధించబడుతుంది. బైక్‌పై ముగ్గురు ప్రయాణించినా జరిమానా: ద్విచక్ర వాహనంపై ముగ్గురు వ్యక్తులు కూర్చుని ఉన్నట్లు తేలితే, వెయ్యి రూపాయల జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. హెల్మెట్ లేకుండా బైక్ నడిపినా.. గతంలో హెల్మెట్ ధరించకపోతే రూ.100 జరిమానా ఉండేది. ఇప్పుడు దానిని రూ.1,000కి పెంచారు. అలాగే, డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్‌ను కూడా 3 నెలల పాటు సస్పెండ్ చేయవచ్చు.

**మైనర్ వాహనం నడిపితే కఠిన శిక్ష:**

మైనర్ వాహనం నడుపుతూ పట్టుబడితే, అతని తల్లిదండ్రులు లేదా సంరక్షకులకు రూ.25,000 జరిమానా, 3 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తారు. దీనితో పాటు ఆ వాహనం రిజిస్ట్రేషన్ 1 సంవత్సరం పాటు రద్దు చేస్తారు. ఆ మైనర్‌కు 25 సంవత్సరాల వయస్సు వచ్చేలోపు డ్రైవింగ్ లైసెన్స్ లభించదు.మొబైల్ వాడకంపై కఠినతరం:

డ్రైవింగ్ చేస్తున్నప్పుడు మొబైల్ ఫోన్ ఉపయోగించడం ఇప్పుడు మరింత తీవ్రమైన నేరంగా పరిగణిస్తారు. దీని వలన రోడ్డు

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
శనివారం 14 - 06 - 2025



# తొలిసారి బేబి బంప్‌తో లావణ్య త్రిపాఠి

**క్యూట్ అంటూ కామెంట్స్**

మెగా బ్రదర్ ముద్దుల తనయుడు వరుణ్ తేజ్‌ని వివాహం చేసుకొని మెగా కోడలిగా మారింది లావణ్య త్రిపాఠి. ఈ జంట కొన్నాళ్లు సీక్రెట్‌గా ప్రేమాయణం నడిపి ఆ తర్వాత పెద్దల సమక్షంలో నిశ్చితార్థం చేసుకొని అనంతరం పెళ్లి పీటలెక్కారు. తాజాగా వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి మాల్దీవులలో ఎంజాయ్ చేస్తున్నారు. ఇలా మాల్దీవులలో ఈ ఇద్దరు తమ వ్యక్తిగత జీవితాన్ని గడుపుతున్నారు. అయితే వారు ఇలా టూర్ కు వెళ్ళినట్లు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. మాల్దీవుల విహారయాత్ర నుండి ఒక పిక్‌ని లావణ్య త్రిపాఠి షేర్ చేసింది. మాల్దీవ్స్‌కి వెళ్లిన లావణ్య తన ఇన్‌స్టాలో భర్తతో కలిసి దిగిన పిక్ షేర్ చేయగా, ఇందులో లావణ్య బేబి బంప్‌తో కనిపిస్తుంది. ఇది చూసి నెటిజన్స్ క్యూట్ కామెంట్స్ చేస్తున్నారు. వెయిటింగ్ అంటూ ఆ పోస్ట్‌కి కామెంట్స్ పెడుతున్నారు. కాగా, 2023 నవంబర్‌లో ఇటలీలో జరిగిన ఒక విలాసవంతమైన డెస్టినేషన్ వివాహంలో వివాహం చేసుకున్నారు. ఈ జంట తరచుగా విహార యాత్రలకి వెళుతూ అందమైన క్షణాలను పంచుకుంటారు మరియు ఇప్పుడు లావణ్య పంచుకున్న పోస్ట్ మాత్ర వైరల్ అయింది. లావణ్య బేబి బంప్ పిక్ సోషల్ మీడియాని షేక్ చేస్తుంది. లావణ్య కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడే మెగా హీరో వరుణ్ తేజ్‌ను ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వివాహం తర్వాత సినిమా రంగానికి దూరమైన లావణ్య, ఇటీవల ఒక సినిమాతో రీఎంట్రీ ఇవ్వనున్నట్లు ప్రకటించారు. అయితే, ఆ తర్వాత తాను గర్భవతి కావడంతో ఆ షూటింగ్ కూడా మధ్యలోనే ఆపేసి, ప్రస్తుతం ఇంట్లోనే ఉంటూ విశ్రాంతి తీసుకుంటున్నారు. అయితే ఇటీవల లావణ్య తన పెంపుడు కుక్క మరణించడంతో తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఎంతో అల్లారు ముద్దుగా పెంచుకుంటున్న తన పెంపుడు కుక్క మృతి చెందిన విషయాన్ని లావణ్య తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పంచుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. తన పెంపుడు కుక్క మరణం లావణ్యని తీవ్ర భావోద్వేగానికి గురి చేసింది.

# రెండేళ్ల కూతురికి 250 కోట్ల ఆస్తి రాసిచ్చిన స్టార్ హీరో.. బాలీవుడ్‌లో హాట్ టాపిక్





తల్లిదండ్రులు తమ పిల్లల కోసం ఆస్తులు కూడబెట్టడం, వారిని భవిష్యత్తులో స్థిరంగా నిలబెట్టాలని ప్రయత్నించడం మనం చూస్తూనే ఉన్నాం. అయితే కొందరు పిల్లలు పెద్దయ్యాక వారికి ఆస్తులు రాసిచ్చినా, కొన్ని కుటుంబాల్లో మాత్రం ముందుగానే వారసత్వంగా రిజిస్టర్ చేస్తారు. తాజాగా బాలీవుడ్ స్టార్ దంపతులు రణ్‌బీర్ కపూర్, అలియా భట్ తమ కుమార్తె రాహా కపూర్ విషయంలో చేసిన పని అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. 2022 నవంబర్‌లో జన్మించిన రాహా కపూర్ వయసు ఇంకా రెండు సంవత్సరాలే. అయితే ఇప్పటికే ఆమె పేరు మీద భారీ ఆస్తి రిజిస్టర్ చేయబడిందన్న వార్త బాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ముంబై నగరంలోని ఖరీదైన ప్రాంతమైన బాంద్రాలో వీరికి ఒక ఇల్లు ఉంది. ఆ ఇంటి విలువ ఏకంగా 250 కోట్లు ఉంటుందట.. ఈ ఆస్తి మొదటగా రాజ్ కపూర్ నుంచి రిషి కపూర్, తర్వాత రణబీర్ కపూర్ కి వారసత్వంగా వచ్చింది. గత సంవత్సరంలో ఈ బిల్డింగ్‌ను రణబీర్ పూర్తిగా రీ మోడలింగ్ చేయించినట్టు సమాచారం. ఇది ఆరు అంతస్థుల లగ్జరీ బిల్డింగ్ అని తెలుస్తుండగా, ఇందులో అత్యాధునిక సదుపాయాలతో ని పాటు అన్ని వసతులు ఉండేలా రూపొందించబడింది. రూ. 250 కోట్ల విలువైన లగ్జరీ బిల్డింగ్‌ను రణ్‌బీర్ %-% అలియా జంట తమ కుమార్తె రాహా పేరుతో రిజిస్టర్ చేయించారట. దీనికి సంబంధించిన లీగల్ ప్రక్రియలు కూడా పూర్తయ్యాయని సమాచారం. ఇక త్వరలోనే రణ్‌బీర్ ఫ్యామిలీ ఈ ఇంటిలోకి షిఫ్ట్ అవ్వాలని భావిస్తున్నారు. అయితే రెండేళ్ల వయసులోనే 250 కోట్ల ఆస్తికి యజమానిగా మారిన రాహా, బాలీవుడ్ చరిత్రలోనే రికార్డ్ నెలకొల్పిందని అంటున్నారు. ఈ విషయం ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. నెటిజన్లు "ఇదే భవిష్యత్‌కి ముందస్తు ప్లానింగ్" అంటూ కామెంట్లు చేస్తున్నారు. రాహా కపూర్ చిన్నతనంలోనే స్టార్ వారసురాలిగా గుర్తింపు పొందడం సినిమాప్రియులను ఆశ్చర్యానికి గురి చేస్తోంది.

# సౌత్ ఇండస్ట్రీలో స్టార్ స్టేటస్



సౌత్ ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్లలో ఆమె ఒకరు. కానీ సినీ ప్రయాణం స్టార్ట్ చేయకముందు యోగా టీచర్. ఎంతో మంది విద్యార్థులకు యోగా నేర్పిస్తూ ప్రశాంతమైన జీవితం గడిపింది. ఆ తర్వాత సినీరంగంలోకి అడుగుపెట్టి స్టార్ హీరోయిన్ గా మారింది. ఆమె నటించిన సినిమాలు ప్రపంచవ్యాప్తంగా రూ.2400 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ఫిట్‌నెస్ నుండి కీర్తికి ఆమె ప్రయాణం సినిమాటిక్ లాగా అనిపిస్తుంది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా..? అనుష్క శెట్టి. వెండితెరపైకి రాకముందు ఆమె భరత్ ఠాకూర్ దగ్గర శిక్షణ పొందిన సర్టిఫైడ్ యోగా టీచర్. దర్శకుడు మెహర్ రమేష్ యోగా సెషన్‌లో ఆమెను చూసి సినిమా ఛాన్స్ ఇచ్చారట.

అనుష్కను ముందుగా డైరెక్టర్ మెహర్ రమేష్ పూరి జగన్నాథ్‌కు పరిచయం చేశారు. 2005లో నాగార్జున నటించిన సూపర్ సినిమాతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత మహానంది, అరుంధతి, విక్రమార్కుడు, ఢమరుకం, మిర్చి, బిల్లా వంటి చిత్రాల్లో నటించి మెప్పించింది. కానీ ప్రభాస్ సరసన నటించిన బాహుబలి సినిమా ఆమె కెరీర్ మార్చేసింది. ఈ మూవీతో పాన్ ఇండియా లెవల్లో విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది. వీరిద్దరి కాంబోలో వచ్చిన బాహుబలి 1, 2 సినిమాలు వరల్డ్ వైడ్ రూ.2400 కోట్లకు పైగా వసూలు చేశాయి. బాక్సాఫీస్ వద్ద ఈ చిత్రాలు సంచలనం సృష్టించాయి. భిన్నంగా ఉండే పాత్రలను ఎంచుకోవడంలో అనుష్క ముందుంటుంది. బాహుబలి సినిమా తర్వాత సైలెంట్ అయిన అనుష్క.. ఇప్పుడు ఎప్పుడో ఒక సినిమా చేస్తుంది. ప్రస్తుతం ఘాటి చిత్రంలో నటిస్తుంది. ప్రస్తుతం అనుష్క ఆస్తులు రూ.140 కోట్లు.

# కామెడీ ఎంటర్‌టైనర్‌గా 'మిత్ర మండలి' టీజర్




ప్రియదర్శి నిహారిక ఎన్ఎమ్ జోడీగా నటిస్తున్న కొత్త చిత్రం 'మిత్ర మండలి'. తాజాగా ఈ మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేశారు. ఈ మూవీని విజయేందర్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో 'మ్యాడ్' ఫేమ్ విష్ణు ఓయ్, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని బన్నీ వాసు సమర్పిస్తుండగా కల్యాణ్ మంతిన, భాను ప్రతాప్, విజేందర్ రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అందర్నీ నవ్వించేలా టీజర్ ఉంది. సోషల్ మీడియా ద్వారా వివిధ భాషల ప్రేక్షకులకు చేరువైన నిహారిక ఎన్ఎమ్ .. ఇటీవల 'మిషన్ ఇంపాజిబుల్ – ది ఫైనల్ రెకనింగ్' కోసం టామ్ క్రూజ్‌తో కలిసి పనిచేసి వార్తల్లో నిలిచింది. ఇప్పుడు మిత్రమండలి చిత్రంతో టాలీవుడ్‌లోకి అరంగేట్రం చేస్తోంది. విజయేందర్ ఎస్ నూతన దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. బన్నీ వాసు తాను నూతనంగా ప్రారంభించిన బి.వి. వర్క్స్ పతాకంపై 'మిత్ర మండలి' చిత్రాన్ని సమర్పిస్తున్నారు.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332